

విజయనగరంలోని తితిదే కల్యాణ మండపంలో ఆదిభట్ల శ్రీకళాపీఠం ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఆదిభట్ల వర్ధంతిని నిర్వహించారు. పడాల కల్యాణి హరికథా గానం అలరించింది. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కోటి దంపతులను సత్కరించారు. ఆదిభట్లను స్మరిస్తూ శాస్త్రీయ నృత్యం చేస్తున్న విద్యార్థులను పై చిత్రంలో చూడొచ్చు..

- వివరాలు 15 లో..

ఈనాడు
విజయనగరం

ఆదివారం 7 జనవరి 2018

16 పేజీలు

లేవు.. లేవు.. లేవు..



విజయనగరం ర.భ.శాఖ అతిథిగృహం సమీపంలో నగదు లేక మూసివేసిన ఎస్‌బీఐ ఏటీఎం

- ఏటీఎంల నుంచి రాని డబ్బులు
- 80 శాతం కేంద్రాల్లో నిండుకున్న నగదు నిల్వలు
- బ్యాంకుల్లోనూ అరకొర చెల్లింపులే..
- డబ్బుకోసం ఖాతాదారుల ప్రదక్షిణలు
- ఎక్కడ విన్నా ఇదే వేదన

మీ దగ్గర ఏటీఎం కార్డు ఉందా...? ఎప్పుడైనా.. ఎక్కడైనా నగదు తీసుకోవచ్చులే అనుకుంటున్నారా..? అలా అనుకుని బయటకొచ్చారంటే ఇక అంతే... ఉత్తిచేతులతో తిరుగుముఖం పట్టాల్సిందే... పోనీ బ్యాంకుకు వెళ్లి నగదు తీసుకుందామన్నా ఆ ఆలోచనా మానుకోవాల్సిందే... అక్కడ కూడా నగదు నిల్వలు అడుగంటిపోయాయి మరి.. జిల్లాలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి... ఏ నలుగురు మాట్లాడుకున్నా ఇదే మాట... ఏటీఎంల చుట్టూ నగదు కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు... ఓ పక్క పండగ వచ్చేస్తోంది.. చేతిలో చిల్లి గవ్వలేదు.. దీంతో ఖాతాదారులు నగదు యాతన పడుతున్నారు...

న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్, బృందం

...జిల్లాలో బ్యాంకుల్లో ఉన్న డబ్బులు తీసుకునేందుకు పడుతున్న ఖాతాదారుడి అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఏటీఎంల సేవలు దూరం కావడంతో కొన్ని రోజులుగా సందుగొందుల్లో ఉన్న ఏటీఎం మొత్తం తిరిగి తిరిగి అలసిపోతున్నాడు... నగదు నిల్వలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నాడు. కొన్ని ఏటీఎంల వద్ద 'పనిచేయడం లేదన్న' (నాట్ వర్కింగ్) బోర్డులే దర్శనమిస్తున్నాయి. సాంకేతిక సమస్యలతో కొన్ని, ఏటీఎంల మార్పు అంటూ మరికొన్ని పనిచేయని పరిస్థితి. జిల్లాలో ఈ నెలలోనే ఎనిమిది (మిగతా 15వ పేజీలో)



- ఈ వృద్ధుని పేరు **కోట అప్పలస్వామి.** ఊరు పార్వతీపురం మండలం కోటవానివలస. మూడు రోజులుగా కార్డు పట్టుకొని ఏటీఎంల చుట్టూ తిరుగుతున్నాడు. తమలాంటి సామాన్యులకే ఈ నగదు కష్టాలు. డబ్బున్నవాళ్లు దర్జాగా బ్యాంకులకు వెళ్లి తెచ్చుకుంటున్నారు అంటూ నిరాశగా వెళ్లిపోయాడు.



- మాది బొబ్బిలి. నాపేరు **రామకృష్ణ.** మూడు రోజులుగా ఖాతాలో ఉన్న రూ.5వేలు తీసుకునేందుకు ఏటీఎం కార్డు పట్టుకుని కేంద్రాల చుట్టూ తిరుగుతున్నాను. ఎక్కడా పనిచేయక నగదు తీసుకోలేకపోతున్నా. పిల్లలకు బట్టలు కొనాలని అనుకున్నా. నగదు లేక తీయలేకపోతున్నాను. కారణం ఏంటో తెలియడం లేదు. అధికారులు కూడా పట్టించుకోలేదు.



ఏటీఎంలో డబ్బు ఉండడం గగనమే.. ఇలా రద్దీ మామూలే
పార్వతీపురంలో ఇదీ పరిస్థితి...

బ్యాంకుల్లో డిపాజిట్లు వెనక్కి.. ఏటీఎంలలో నగదు లేకపోవడంతో ఖాతాదారులు బ్యాంకులకు పరుగులు పెడుతున్నారు. దీంతో బ్యాంకుల్లోనూ రద్దీ పెరిగింది. బ్యాంకులు నగదు చెల్లించే పరిస్థితి లేదు. రిజర్వుబ్యాంకు నగదుపై ఆంక్షలతో లావాదేవీలపైనే ఆధారపడాల్సి వస్తోంది. ప్రస్తుతం ఖాతాదారులకు డిమాండ్ మొత్తంలో 50శాతం మాత్రమే చెల్లిస్తున్న పరిస్థితి. అదీ దఫదఫాలుగా. పండగ వేళ, నెల ప్రారంభంలో జీతాలు, పింఛన్లకు అందరూ బ్యాంకులవైపే బారులు తీస్తున్నారు.

కారణాలివే...

- ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లు ప్రకటన నేపథ్యంలో బ్యాంకుల్లో ప్రజలు డిపాజిట్లు తీసుకుంటున్నట్లు బ్యాంకు వర్గాలు పేర్కొంటున్నాయి. ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్నా వారు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.
- బయటకు వెళ్తున్న స్థాయిలో నగదు బ్యాంకులకు వెనక్కి రావడం లేదు. దీంతో ప్రత్యామ్నాయం కరవవుతోంది. బ్యాంకు శాఖల్లో అందుబాటులో ఉన్న మేరకు సర్దుబాటు చేసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు.
- రిజర్వుబ్యాంకు నుంచి రావాల్సిన నగదులో కోతపడుతోంది. నోట్ల రద్దు సమయం నుంచి ఈ కోతలు మొదలయ్యాయి.

జిల్లాలో బ్యాంకు శాఖలు	మొత్తం ఏటీఎంలు	గ్రామాల్లో	పట్టణాల్లో
289	267	74	193



ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వర్క్‌షాప్ ... వివరాల 2 లో

జన్మభూమి ముగింపు పండగలా

- 11న భారీ ఎత్తున యూనిట్ల పంపిణీ
- సేవలందించిన వారికి పురస్కారాలు : జేసీ



సంయుక్త కలెక్టర్ లక్కర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమి కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈ నెల 11న జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో పండగ వాతావరణంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సంయుక్త కలెక్టర్ శ్రీకేష్ లక్కర్ తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లా అధికారులతో ఆయన శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. పలు ప్రభుత్వ శాఖలు, సంస్థల ద్వారా లబ్ధిదారులకు యూనిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జన్మభూమిలో సేవలందించిన పలువురికి అవార్డులు అందిస్తామని తెలిపారు. జిల్లా, మండల కేంద్రాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. బీసీ, ఎస్సీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ కార్పొరేషన్‌లతోపాటు డీఆర్‌డీఏ సంస్థలు తమ పరిధిలోని పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు (మిగతా 15వ పేజీలో)

18న బొబ్బిలి, సీతానగరం ఎంపీపీ ఎన్నికలు 16 లో

రండి.. శిక్షణ పొందండి

- ఎగుమతి-దిగుమతి వ్యాపారావకాశాలపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు వర్క్‌షాప్
- ఈనాడు-ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

హైదరాబాద్: అంకుర సంస్థలు ఏర్పాటు చేసి, ఎగుమతి, దిగుమతి వ్యాపారం చేయాలనుకునే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు 'ఈనాడు-ఈతరం క్లబ్' ఆధ్వర్యంలో బిజినెస్ వర్క్‌షాప్ (వ్యాపార కార్యశాల) నిర్వహించనున్నారు. జనవరి 26 నుంచి 28వ తేదీ వరకు ఈ వర్క్‌షాప్ విశాఖపట్నం డాబా గార్డెన్స్‌లోని డాల్ఫిన్ హోటల్‌లో జరగనుంది. మూడు రోజుల పాటు, రోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారు. అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలతో పాటు అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులు ఏ వ్యాపారాలకు అనుకూలంగా ఉన్నాయో తెలుపుతారు. కొత్త సంస్థ ఏర్పాటుకు అనుసరించాల్సిన విధానాలు, లైసెన్సులు పొందడం ఎలానో విశదీకరిస్తారు. ఏ ఉత్పత్తికి సంబంధించి వ్యాపారం చేస్తామో, దాని విశ్వసనీయ ఖాతాదారులు, సమాచారం పొందడం ఎలానో నేర్పుతారు. ఎగుమతులు/ దిగుమతుల ధరలు, కాంట్రాక్టులు ఎలా చేసుకోవాలి, అంతర్జాతీయ చెల్లింపులు- లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌సీ), రుణం పొందడం ఎలా, సురక్షితంగా చెల్లింపులు ఏ విధంగా పొందొచ్చు, కస్టమ్ అనుమతులు పొందడం, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను తమ వ్యాపారాలకు ఎలా వేదికగా చేసుకోవచ్చో వివరిస్తారు. ఈ శిక్షణకు రుసుము రూ. 9500. మరిన్ని వివరాలకు 8008551049, 9100024089 నెంబర్లలో సంప్రదించవచ్చు.

గమనిక: ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 56263579 కు SMS చేయండి.
ఉదా: VSP2 EXIM B.SRINIVAS

Online payments: http://crm.eenadu.net/vk

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ప్రపంచ మేధావిగా కీర్తి గడించిన స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి జి.గోవిందరావు పేర్కొన్నారు. శనివారం విజయనగరంలో స్వామి వివేకానంద 155వ జయంత్యుత్సవాలు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్తు నిర్వహించింది. ఇందులో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి గురజాడ అప్పారావు గ్రంథాలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏబీవీపీ పట్టణ కార్యదర్శి రోహిత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనవరి 12 వరకు ఈ ఉత్సవాలు జరుపుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ రాంబాబు, నాయకులు సాయికుమార్, గోపాలపాత్రుడు, రమణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభిస్తున్న డీవీఈవో గోవిందరావు


శాస్త్రీయ నృత్య ప్రదర్శన చేస్తున్న తణుకు పట్టణానికి చెందిన అంబికా బృందం

మా ఊరిలో.. కళారూపాల సందడి

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే

జిల్లాలో గతం కంటే భిన్నంగా ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు సాగుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న చర్యలు చేపట్టింది. అడుగంటిపోతున్న జానపద కళారూపాలకు జీవం పోస్తూ.. శాస్త్రీయ కళలకు పరిపుష్టిని కలిగిస్తూ ఆంధ్రప్రదేశ్ భాషా, సాంస్కృతిక శాఖ సారథ్యంలో జిల్లాలోని జన్మభూమిలో జరుగుతున్న సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి నెలకొంటోంది. ప్రభుత్వ పథకాలు అన్ని వర్గాలకూ సులభంగా అర్థమయ్యేరీతిలో చేపడుతున్న కళాబృందాల ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా వీధినాటకం, బుర్రకథ, జముకుల కథ వంటి కళారూపాలు గ్రామీణ ప్రాంత ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

- జన్మభూమి గ్రామసభల్లో ఆకట్టుకుంటున్న కళా ప్రదర్శనలు
- జానపద, శాస్త్రీయ కళల అనుసంధానంతో ప్రభుత్వ పథకాల ప్రచారం

నియోజకవర్గానికి ఒక బృందం..

సాంస్కృతిక కార్యక్రమాల కోసం నియోజకవర్గానికి ఒక బృందం చొప్పున నియమించారు. విజయనగరం నియోజకవర్గానికి గద్దె వరప్రసాద్ బృందంతో ఆధునిక వీధి నాటకం, శృంగవరపుకోట- కాళ్ల అప్పారావు బృందం బుర్రకథ, నెల్లిమర్ల-పి.కృష్ణమూర్తి బృందం (బుర్రకథ), గజపతినగరం-కురిమెళ్ల శంకరరావు(ఆధునిక వీధినాటకం), చీపురుపల్లి-డి.అశోక్‌కుమార్(వీధి నాటకం), బొబ్బిలి-కె.శ్రీరాములు (బుర్రకథ బృందం), సాలూరు-బి.జ్యోతి (జముకల కథ), పార్వతీపురం-పి.మురళి(జముకుల కథ), కురుపాం నియోజకవర్గానికి బి.చిరంజీవి(జముకుల కథ) బృందాలను జన్మభూమి సభల్లో జనచైతన్యం కోసం ఏర్పాటు చేశారు. ఈ కళారూపాలను సాంస్కృతిక శాఖ కల్చరల్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. ఒక్కొక్క కళాబృందం.. ఒక్కో మండలంలో రోజుకు రెండు నుంచి మూడు ప్రదర్శనలు చేస్తున్నాయి. అలాగే జిల్లా కేంద్రంలోని మహారాజా కోట ఎదుట ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి వేదికపై ప్రతిరోజూ సాయంత్రం ఐదు గంటలకు రెండు కళారూపాలు ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.

జిల్లాతో పాటు రాష్ట్ర, రాష్ట్రేతర బృందాలు

ఇందులో శాస్త్రీయనృత్యం, ఇంద్రజాలం, ధ్వని అనుకరణ, వివిధ జానపద కళారూపాలు, సామూహిక బృందగానాలు, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం తదితర సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించారు. ఒక్కో ప్రదర్శన గంటన్నర నుంచి రెండు గంటలపాటు కొనసాగిస్తున్నారు. జిల్లాకు చెందిన కళాబృందాలతో పాటు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలకు చెందిన సాంస్కృతిక సమాజాలను రప్పిస్తున్నారు. ప్రదర్శనల తీరుతెన్నులను సంగీత కళాశాల అధ్యక్షురాలు బురిడి అనురాధ పరశురాం పర్యవేక్షిస్తున్నారు. ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక అధ్యాపకుడిని పర్యవేక్షకులుగా నియమించారు.

ముఖ్యమంత్రి సభకు ప్రత్యేకంగా..

బొబ్బిలిలో జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు ముందే జానపద, శాస్త్రీయ కళారూపాలను ఎంపిక చేసి ప్రదర్శించారు. వీరికి సంగీత కళాశాలలో తర్ఫీదు ఇచ్చారు. జన్మభూమి గ్రామసభల్లో ఒక్కో రోజు ఒక్కో అంశంపై భాషా, సాంస్కృతిక శాఖ రూపొందించిన ప్రత్యేక గీతాలాపనలు, నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకర్షిస్తున్నాయి. జన్మభూమి గ్రామసభ ప్రారంభానికి ముందుగా జన సమీకరణకు, కళాబృందాలు విశేషంగా దోహదపడుతున్నాయి. ఒక్కో కళాబృందానికి రోజుకు రూ.5 వేల ప్రోత్సాహక పారితోషకాన్ని సాంస్కృతిక శాఖ అందిస్తోంది. ఒక్కో బృందంలో ఐదుగురు కళాకారులు ఉండేలా చూసుకుంటున్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సమన్వయంతో కళాబృందాలు ఆయా శాసనసభ్యుల నిర్ణయంతో నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నాయి. జిల్లా యంత్రాంగం నుంచి కళాబృందాల ప్రదర్శనల తీరుతెన్నులను అదనపు సంయుక్త కలెక్టర్ నాగేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలకు అర్థమయ్యేరీతిలో వివరించేందుకు వీటికి రూపకల్పన చేసినట్లు అధికారులు చెబుతున్నారు.


బుర్రకథను ప్రదర్శిస్తున్న కళాకారులు

ఘనంగా నవనీత సేవ

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా వివేకానందకాలనీలో ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత వెంకన్న స్వామికి నవనీత సేవా కనుల పండువగా సాగింది. దాతలు వీరరాజు, రమాదేవి దంపతులు అందించిన 30 కిలోల వెన్నను ఆలయ ప్రధాన అర్చకులు పురాణం శ్రీరామ రంగాచార్యులు ఆధ్వర్యంలో సూర్యనారాయణ, నర్శింహచార్యులు సహాయంతో మూలవిరాట్‌లకు అలంకరించారు. ఎర్ర కలువలు, గులాబీలతో అభిషేకం చేశారు.



విలు విద్య శిక్షణ ప్రారంభం

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం కోరుకొండ రోడ్డులోని రామనారాయణంలో ఉచిత ధనుర్విద్యను శనివారం కోరుకొండ సైనిక్‌స్కూల్ ప్రిన్సిపల్ కల్నల్‌రుద్రాక్ష అత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ధనుర్విద్యలో రాణిస్తున్న వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని చెప్పారు. ఎన్‌సీఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని చెప్పారు. ఆలయ ధర్మకర్త నారాయణం శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీరాముడు రామబాణానికి తిరుగులేదని, అంతటి విశిష్టత కలిగిన ధనుర్విద్యను నేటి తరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు.


ధనుర్విద్యను ప్రారంభిస్తున్న కల్నల్ రుద్రాక్షఅత్రి, శ్రీనివాస్

ఉద్యోగ మేళా వాయిదా

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: డీఆర్‌డీఏ- సీడ్‌అప్ ఆధ్వర్యంలో శనివారం జరగాల్సిన ఉద్యోగ మేళాను ఈ నెల 10కి వాయిదా వేసినట్లు పీడీ కె.సుబ్బారావు తెలిపారు. వి.టి. అగ్రహారం జిల్లా టీటీడీసీ మహిళా ప్రాంగణంలో రిటైల్ సంస్థ బిగ్ బజార్‌లో సెల్స్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.


ఐటీఐ అభ్యర్థులకు పాలిటెక్నిక్‌లో ప్రవేశాలు

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే: ఐటీఐ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు ద్వారా పాలిటెక్నిక్‌లో రెండో ఏడాది ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కన్వీనర్ ఉమాశంకర్ శనివారం తెలిపారు. ఐటీఐ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అప్రెంటటీస్, ఉద్యోగ అవకాశాలతో పాటు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆసక్తి గల విద్యార్థులు సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలను సంప్రదించాలని సూచించారు. ఈ నెల 8వ తేదీ లోగా దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ఘనంగా ఆదిభట్ల సప్తాహం

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదిభట్ల శ్రీకాళీపఠం నిర్వహణలో శనివారం ఆదిభట్ల నారాయణదాసు 73వ వర్ధంతి పురస్కరించుకొని ఆదిభట్ల వరేణ్యుల సంస్మరణ పూర్వక హరికథా సప్తాహం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మొదటి రోజు శనివారం ఆదిభట్ల శ్రీకళాపీఠం వ్యవస్థాపకురాలు, సినీ, టీవీ నటి పడాల కల్యాణి, పట్టణ ప్రముఖులు, సంగీతాభిమానులు ఆదిభట్ల ఇంటి నుంచి వెన్‌లాక్ పార్కు మీదుగా సంగీత కళాశాల వరకు నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం స్థానిక తితిదే కల్యాణ మండపం ప్రాంగణంలో దాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మారుతీ చిటికెలు, ఆంజనేయ విజయం, భక్త అంబరీష, భక్తప్రహ్లాద హరికథా గానాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కాపుగంటి ప్రకాష్, సంగీత కళాశాల ప్రిన్సిపల్ అనురాధా పరుశరామ్, బి.ఎ.నారాయణ, కాళ్ల నిర్మల, నిర్మల తదితరులు పాల్గొన్నారు.


ఆదిభట్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న కల్యాణి తదితరులు



ప్రవర్తనలో మార్పు అవసరం

సమాజంలో గురువుల పట్ల విశ్వాసం పోతుందని, సమయపాలన పాటించకపోవడం, విధులకు గైర్హాజరు విషయంలో వారిపై ఆరోపణలున్నాయి. సాక్షాత్తూ విద్యా కమిషనరు సంధ్యారాణి సైతం ఇటీవల జిల్లా పర్యటనలో ఎత్తిచూపారు. జిల్లా న్యాయమూర్తి తనిఖీల్లో వారి విధి నిర్వహణలో డొల్లతనం వెలుగుచూసింది. విధుల కన్నా ఇతరత్రా కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో వృత్తి న్యాయం చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. లైంగిక వేధింపులు ప్రైవేటు పాఠశాలలకూ అతీతం కాదనే చెప్పాలి. ఆయా పాఠశాలల్లోనూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా రాజీమార్గాలతో వెలుగుచూడడం లేదు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో ఉపాధ్యాయుల ప్రవర్తన విషయంలో మార్పు అవసరమన్నది విద్యా నిపుణులు సూచిస్తున్నారు.

● విద్యార్థినులపై లైంగిక వేధింపులు

● ఆందోళన కలిగిస్తున్న ఘటనలు

ఇదేం పని గురూ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే

గురువే దైవం.. తల్లిదండ్రుల తరువాత గురువుకే అంతటి స్థానం. కొంతమంది మాత్రం ఉపాధ్యాయ వృత్తికే కళంకం తీసుకొస్తున్నారు. ఇటీవల కాలంలో పాఠశాల విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా పాలవలస ఘటన నేపథ్యంలో గురువులపై సరైన చర్యలు లేకపోవడం వల్లే ఘటనలు పునరావృతమవుతున్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.

గుర్ల మండలం పాలవలసలో ఓ ఉపాధ్యాయుడు విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు వచ్చిన గ్రామస్థుల ఫిర్యాదు మేరకు అధికారులు సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగాయి. ఉపాధ్యాయుడు అంటే సమాజానికి ఆదర్శంగా ఉండాలి. అలాంటిది కొంతమంది గురువులు అభం శుభం తెలియని చిన్నారులను లైంగిక వేధింపులకు గురిచేయడం దురదృష్టకరమని పలువురు అంటున్నారు.



శిక్షణలో ప్రవర్తన అంశాన్ని చేర్చాలి

పూర్వకాలంలో కళాశాల స్థాయిలో ఇలాంటి ఘటనలు అరుదుగా ఉండేవి. సమాజంపై చెడు ప్రభావం ఉండేది కాదు. ఇప్పుడు సమాజంపైనా చెడు పడుతుంది. చిన్నవయసులో గర్భం దాల్చడం, ఆడపిల్లలకు చెప్పుకోలేని పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులకు ఇటువంటి వారి వల్ల చెడ్డపేరు వస్తుంది. వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావాలి. ప్రధానంగా శిక్షణలో ప్రవర్తన అంశాన్ని ఒక భాగంగా చేర్చాలి. కఠిన శిక్షలు ఉండాలి. **- డా.బి.రామకృష్ణారావు, విశ్రాంత ఆచార్యులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం**



ఇటువంటి సంస్కృతి ఉండకూడదు

జన్మభూమి గ్రామసభలో ఫిర్యాదు మేరకు పాలవలస ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకున్నాం. ఉపాధ్యాయులకు ఇటువంటి సంస్కృతి మంచికాదని తెలుసుకోవాలి. దీనివలన సమాజంపైనా ప్రభావం పడుతుంది. ఇక మీదట ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన శిక్షలు తప్పవు.

- జి.నాగమణి, జిల్లా విద్యాశాఖాధికారిణి

జిల్లాలో కొన్ని ఘటనలు..

● గజపతినగరం నియోజకవర్గంలో ఓ ఉపాధ్యాయుడు తోటి ఉపాధ్యాయిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో ఆమె అధికారులకు ఫిర్యాదు వచ్చింది. కుటుంబసభ్యులు దేహశుద్ధి చేయడంతో తప్పును ఒప్పుకోవడంతో అక్కడితో వివాదం సద్దుమణిగింది.

● గుమ్మలక్ష్మీపురం మండలంలో ఓ ఉపాధ్యాయుడు గ్రామంలో ఓ మహిళతో అనుచితంగా వ్యవహరించడంతో స్థానికులు దేహశుద్ధి చేశారు.

● విజయనగరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై లైంగిక వేధింపుల నేపథ్యంలో పోలీసు కేసు నమోదైంది. సస్పెన్షన్ అనంతరం ప్రస్తుతం ఆయనను వేరే పాఠశాల బదిలీ చేశారు.

● బొబ్బిలిలోని ఓ ప్రైవేటు ఉపాధ్యాయుడు బాలికను మోసగించిన కేసులో పోలీసు కేసు నమోదైంది.

● విజయనగరంలో ఓ బాలికల వసతిగృహం విద్యార్థిని గర్భం దాల్చడం, చీపురుపల్లిలో బాలికల వసతిగృహాల్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడిన ఘటనలు విద్యార్థినిలకు చదువు వద్ద భద్రతా చర్యలను ప్రస్ఫుటం చేస్తున్నాయి.

కళాశాల బస్సుల అడ్డగింతతో ఉత్కంఠ

● విద్యార్థుల మధ్య వివాదం.. ● పోలీసుల రంగ ప్రవేశం



ముక్కాం కూడలిలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎస్‌ఐలు తారకేశ్వరరావు, మహేష్

భోగాపురం, న్యూస్‌టుడే: మండలంలోని ముక్కాం సమీపంలో ఉన్న మిరాకిల్ ఇంజనీరింగ్ కళాశాలలో గత పదిరోజులుగా విద్యార్థుల మధ్య కొనసాగుతున్న వివాదం శనివారం బస్సుల అడ్డగింత వరకు వచ్చింది. శుక్రవారం కొందరు జూనియర్ విద్యార్థులు తమపై సీనియర్లు దాడిచేశారంటూ భోగాపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. విశాఖనగరానికి చెందిన పలువురు విద్యార్థులు తోటి విద్యార్థులపై దాడికి దిగి గాయపర్చడంపై కళాశాల యాజమాన్యం కూడా పట్టనట్లుగా వ్యవహరించడంపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ వివాదం తల్లిదండ్రుల వరకు వెళ్లడంతో ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. శనివారం ఉదయం విద్యార్థులతో ఉన్న మిరాకిల్ బస్సులను ముక్కాం కూడలి వద్ద అడ్డగించారు. భోగాపురంతో పాటు పలు ప్రాంతాల నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అక్కడికి చేరుకున్నారు. బస్సులను ముందుకు కదలనివ్వలేదు. ఈ విషయం తెలుసుకున్న ఎస్‌ఐలు తారకేశ్వరరావు, మహేష్ సిబ్బందితో అక్కడికి వచ్చి బస్సుల ముందు ఉన్న జనాన్ని చెదరగొట్టి వాటిని పంపించారు. కళాశాల యాజమాన్యంతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకుంటానని పోలీసులు వారికి హామీ ఇచ్చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అర్జునరావు, స్థానిక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామపెద్దలతో పోలీసు స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇకపై ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా చూడాలని ఎస్‌ఐలు సూచించారు. విద్యార్థులు కళాశాల నుంచి ఇంటికి వెళ్లిన వరకు వారి నడవడికపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు, యాజమాన్యంపై ఉందన్నారు. అనంతరం రాతపూర్వకంగా హామీ తీసుకున్నారు. ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా సామరస్యంగా ఉండేందుకు ఇరువర్గాల నుంచి లేఖలు రాయించుకున్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: విజయనగరం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్‌ఫారంపై శుక్రవారం అర్ధరాత్రి సుమారు 35 ఏళ్ల వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు వివరాలను రైల్వే ఎస్‌ఐ చెల్లూరు శ్రీనివాసరావు శనివారం వెల్లడించారు. ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలు తెలియడం లేదని, మృతునికి సంబంధించిన వివరాలు కూడా లేదని, నీలి రంగు, గడుల చొక్కా ధరించి ఉన్నాడని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేంద్ర ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వాళ్లు 9490617089 సెల్ నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయిలో మూడో స్థానం

టెన్నిస్‌బాల్ క్రికెట్‌లో రాణించిన ఎస్.కోట విద్యార్థులు




ప్రధానోపాధ్యాయుడు, పీఈటీలు, ఉపాధ్యాయులతో రాష్ట్రస్థాయిలో మూడోస్థానం సాధించిన విద్యార్థినులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలో మూడోస్థానం సాధించారు. పాఠశాలకు చెందిన పీడీ ఎన్‌వీ శాంతి వివరాలు వెల్లడించారు. డిసెంబరు 31నుంచి ఈనెల 2వ తేదీ వరకు నెల్లూరు పోలీసు బేరక్సు క్రీడా మైదానంలో టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలో విజయనగరం జిల్లా తరపున పాల్గొన్న క్రీడాకారిణుల బృందం మూడోస్థానంలో నిలిచిందన్నారు. ఎస్.కోట జడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు బాలికలు, గుర్ల కెజీబీవీకి చెందిన అయిదుగురు బాలికలు విజయనగరం జిల్లా తరపున పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఈ పోటీలో విజయనగరం జిల్లా జట్టుకు తృతీయస్థానం లభించిందన్నారు. ఎస్.కోట బాలికోన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు ఎ.లహరి, సిహెచ్.మృదుల, జె.పవిత్ర, సిహెచ్.లిఖిత, వి.కోటమ్మ, బి.నవ్య జట్టులో ఉన్నారన్నారు. ఈ జట్టుకు కోచ్‌గా ఎస్.కోట రామన్ విద్యావిహార్ పాఠశాలకు చెందిన వి.రాజేష్ వ్యవహరించారన్నారు. పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడం పట్ల విద్యార్థినులను, పీడీ ఎన్‌వీ శాంతిని అభినందించారు.

డంపింగ్‌యార్డులో మంటలు

న్యాయమూర్తి ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

బెలగాం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణానికి డంపింగ్‌యార్డు సమస్య కొన్నేళ్లుగా వెంటాడుతోంది. ఇక్కడ తరచూ మంటలు రేగడంతో సమీపంలోని జట్టు ఆశ్రమవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. శనివారం రాత్రి ఆకస్మికంగా ఇక్కడ మంటలు వ్యాపించడం ప్రారంభం కావడంతో ఆశ్రమ నిర్వాహకులు పద్మజ న్యాయమూర్తిని ఆశ్రయించారు. ఆమె నుంచి సమస్యను తెలుసుకున్న రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి హెచ్.చంద్రశేఖర్ పురపాలక, పోలీసు శాఖలను చర్యలు తీసుకోమని ఆదేశించారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు అధికారుల పర్యవేక్షణలో అగ్నిమాపక దళం మంటలను అదుపు చేస్తోంది. డంపింగ్ యార్డు సమస్యపై సమగ్ర నివేదిక తయారు చేయమని న్యాయమూర్తి ఆదేశించినట్లు న్యాయ విభాగం సిబ్బంది తెలిపారు.



రాయగడరోడ్డు శివారులోని డంపింగ్ యార్డు వద్ద ఎగసిపడుతున్న మంటలు

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్డ్: 150; స్కిన్‌లెస్: 160, **వెన్‌కాబ్:** లైవ్: 109; డ్రెస్డ్: 158; స్కిన్‌లెస్:180, **సుగుణ:** లైవ్ 108; డ్రెస్డ్: 157; స్కిన్‌లెస్: 184.

శృంగవరపుకోట

విద్యుత్తు బిల్లుల సమాచారం

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహ వినియోగానికి సంబంధించిన బిల్లులు ఎస్.కోట విద్యుత్తు కార్యాలయం వద్ద వసూలు చేస్తారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యాపార, పరిశ్రమలకు సంబంధించిన విద్యుత్తు బిల్లులు స్వీకరిస్తారని జూనియర్ సహాయకులు సీహెచ్.రామునాయుడు తెలిపారు.

యువకుడికి తీవ్ర గాయాలు

కొత్తవలస, న్యూస్‌టుడే: కంటకాపల్లి శారద మెటల్స్ అండ్ అల్లాయిస్ పరిశ్రమలో పర్యవేక్షకునిగా ఉద్యోగం చేస్తున్న బిహార్‌కు చెందిన యువకుడు ఆర్.పి.సింగ్ శుక్రవారం కొత్తవలస వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి జారుకున్నారు. విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడని హెడ్‌కానిస్టేబుల్ రహమాన్ శనివారం విలేకరులకు చెప్పారు. కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

నేలతల్లి మెరిసే...ముగ్గులతో మురిసే....

● ఆకట్టుకున్న చిత్రవర్ణమాల ● మెచ్చుకోలుగా ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు చక్కని చిత్రాలు వేసి అందరినీ ఆకట్టుకుంటున్నారు. ముగ్గులు, రంగులు, ఉప్పు, నూకలు వినియోగించి చక్కని బొమ్మలు వేసి అందరినీ ఆలోచింపజేస్తున్నారు. విద్యార్థులకు మానసికంగా ఎదుగుదలకు ఉపయోగపడడానికి... ఆలోచింపజేయడానికి వీలుగా వేసిన చక్కని బొమ్మలు ఆకట్టుకుంటున్నాయి. జన్మభూమిలో ఇచ్చిన అంశాలకు అనుగుణంగా ఆ రోజు బొమ్మలు, ముగ్గులు వేసి అలరిస్తున్నారు. చక్కని ఈ బొమ్మలు చూడండి ఎంత చక్కగా అందంగా కంటికి ఇంపుగా ఉన్నాయో.. ప్రిన్సిపల్ ఎస్.అంజలీదేవి మాట్లాడుతూ విద్యార్థుల మనోవికాసానికి జన్మభూమిలో ఉన్న ప్రతి అంశాన్ని జోడించి వేసినట్లు చెప్పారు. **- న్యూస్‌టుడే, శృంగవరపుకోట**



బాలిక సంరక్షణను తెలియజేస్తూ..



ఆరోగ్యం ఆనందం గురించి..


మొక్కలను పరిరక్షించాలని..


పల్లె సిరులు గురించి తెలియజేస్తూ..


స్వచ్ఛాంధ్రప్రదేశ్ గురించి..



విద్యావికాసం వివరిస్తూ....

శ్రీరాగి విధానం అమలు

కొత్తవలస, న్యూస్‌టుడే: ప్రస్తుత రబీసీజన్‌లో మండలంలోని చీడివలస, చీపురువలస, గొల్లలపాలెం, గనిశెట్టిపాలెం, దెందేరు, తుమ్మికాపల్లి గ్రామాల్లో ప్రయోగాత్మకంగా సుమారు 50 ఎకరాల్లో శ్రీరాగి విధానంలో చోడిసాగు చేపడుతున్నట్లు 'సబల' స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి కె.సరస్వతి శనివారం విలేకరులకు తెలిపారు. ఆత్మ సహకారంతో సమగ్ర చిరుధాన్యాల పునరుజ్జీవనం కార్యక్రమంలో భాగంగా సబల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేయిస్తున్నట్లు చెప్పారు. చిరుధాన్యాల సాగులో కూలీలను తగ్గించడం, దిగుబడి పెంచడం, రైతుకు అధిక రాబడికోసం శ్రీరాగి పద్ధతిని ప్రవేశపెట్టినట్లు వివరించారు. మార్కర్ వాడకతో కూలీల ఖర్చు తగ్గుతుందని చెప్పారు. ఒక ఎకరా విస్తీర్ణంలో ముగ్గురు కూలీల సాయంతో రెండు గంటల వ్యవధిలో మార్కింగ్ చేయవచ్చని తెలిపారు. సాధారణంగా అయిదుగురు కూలీలు ఒకపూట రాగినాట్లు వేస్తారన్నారు. శ్రీరాగి పద్ధతిలో రెట్టింపు దిగుబడి తథ్యమని చెప్పారు. చీడివలస, చీపురువలస, గొల్లలపాలెంలో నాట్లు వేసినట్లు తెలిపారు.


మార్కర్‌తో శ్రీరాగి వేస్తున్న రైతులు

గ్రామీణులు సంఘటితంగా మెలగాలి

పోతంపేట, (శృంగవరపుకోట), న్యూస్‌టుడే: గ్రామీణులు సంఘటితంగా మెలగడం వల్ల ప్రగతి వికసిస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. శనివారం పోతంపేట గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పంచాయతీ శివారు కుద్దువలసలో రూ.25లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. రూ.2.5లక్షలతో నిర్మించతలపెట్టిన పనులకు శంకుస్థాపన చేశారు. రూ.13లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ జన్మభూమి మాఊరు కార్యక్రమ ముఖ్యఉద్దేశాన్ని వివరించారు. ప్రత్యేక అధికారి బి.సత్యనారాయణ, ఎంపీపీ కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, తహసీల్దారు జె.రాములమ్మ, సర్పంచి, ఎంపీటీసీలు ముత్యాలునాయుడు, సతీష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కంటకాపల్లికి శారద యాజమాన్యం వితరణ


ఇచ్చిన శుద్ధజల ప్లాంట్

కంటకాపల్లి(కొత్తవలస), న్యూస్‌టుడే: కంటకాపల్లి ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించడానికి వీలుగా ఇక్కడున్న శారద మెటల్స్ అండ్ అల్లాయిస్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం సుమారు రూ.3లక్షలు వ్యయంతో శుద్ధజలప్లాంట్‌ను నిర్మించింది. గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఆనుకుని షెడ్ నిర్మించి దాంట్లో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దీన్ని త్వరలో ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు పట్ల కంటకాపల్లి సర్పంచి ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు మిడతాన కాశీవిశ్వనాథరావు, గ్రామపెద్ద సారిక వెంకటరమణ హర్షం వ్యక్తం చేశారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి అడ్డుతగులుతున్నారు

● రెవెన్యూ అధికారులు స్పందించి పట్టాలివ్వాలి ● చెరువు కబ్జాపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: గిరిజన కుటుంబాలు ఏళ్ల పాటు చెరువు గట్టుపై నివాసం ఉంటున్నారు.... ఇంటి పన్నులు కడుతున్నారు. తాజాగా ఇళ్ల వద్ద మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి గోతులు తీస్తే రియల్ వ్యాపారులు వచ్చి మా స్థలం అంటున్నారని, ఇన్నాళ్లూ చెరువు గట్టుగా ఉన్న స్థలం ఇప్పుడు జిరాయితీగా ఎలా మారిందని సీపీఎం నాయకులు ప్రశ్నించారు. శృంగవరపుకోట పట్టణంలో గాయత్రీ ఆలయం వెనుక ఉన్న బాబు చెరువు, పక్కన గట్టుపై పూరి గుడిసెలు కట్టుకొని నివాసం ఉంటున్న ఇళ్లను శనివారం ఉదయం సీపీఎం నాయకులు సందర్శించారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి డేగల అప్పలరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు, సీపీఎం మండల బాధ్యుడు మద్దిల రమణలు ఈ బృందంలో ఉన్నారు. వీరు విలేకరులతో మాట్లాడుతూ బాబు చెరువు రెవెన్యూ రికార్డుల్లో చెరువుగా ఉందని, పక్కన ఉన్న పోరంబోకు స్థలంలో గత 40 ఏళ్లుగా 12 గిరిజన కుటుంబాలు నివాసం ఏర్పాటు చేసుకొని ఉంటున్నారన్నారు. అప్పటి నుంచి ఈ ఇళ్లకు ఇంటి పన్నులు, విద్యుత్తు మీటర్లు ఉన్నాయని, వీధి దీపాలు కూడా పంచాయతీ వేసిందన్నారు. ఈ పూరిళ్ల వద్ద పేదలకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణానికి గోతులు తవ్వితే స్థానికంగా ఉన్న రియల్ వ్యాపారులు ఈభూమి జిరాయతీ అని, దీన్ని తాము కొనుగోలు చేశామని, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టవద్దని ఆపేశారన్నారు. ఇళ్లను ఖాళీ చేయాలని బెదిరింపులకు కూడా పాల్పడుతున్నారన్నారు. ఎస్.కోట పట్టణంలో సాగునీటి చెరువులను, పోరంబోకు, బంజరు స్థలాలను గుర్తించి వాటి వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. లేకపోతే భవిష్యత్తులో ఆందోళనకు దిగుతామన్నారు.


గిరిజనులతో సీపీఎం నాయకులు

9న ఎస్.కోటలో ధర్నా

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : శృంగవరపుకోట పట్టణంలో ఈనెల 9న నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పింఛను సాధన సమితి పిలుపునిచ్చింది. శనివారం రాత్రి స్థానిక ఎన్‌జీఓ హోమ్‌లో సమావేశమైన పింఛను సాధన సమితి సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ పింఛను అనేది ఉద్యోగుల హక్కు అని, ఇది భిక్ష కాదన్నారు. ప్రభుత్వం తక్షణం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండు చేసింది. ఈ సమావేశంలో ఏపీ ఎన్‌జీఓ, ఏపీటీఎఫ్, యూటీఎఫ్, పీఆర్‌టీయూ, సీపీఎస్ఈఏ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన నైపుణ్య శిక్షణ

నరపాం(కొత్తవలస), న్యూస్‌టుడే: నరపాంలోని కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్‌ల్ 2, 3 సంవత్సరాలు చదువుతున్న మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో నాలుగు రోజులు నిర్వహించిన నైపుణ్య శిక్షణ శనివారం ముగిసింది. 'కాడ్ అండ్ కాటియా(సీఏడీ అండ్ సీఏటీఐఏ)అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్య శిక్షణ సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ), కళాశాల యాజమాన్యం సంయుక్తంగా ఈ శిక్షణ నిర్వహించాయి. సాంకేతిక రంగంలో రాణించడానికి ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి.ఆర్.కె.నరసింహారాజు పేర్కొన్నారు. ఏపీఎస్ఎస్‌డీసీ తరపున కృష్ణ, తపన్‌కుమార్, ప్రియదర్శి, సత్యపవన్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని తెలిపారు. కళాశాల మెకానికల్ విభాగానికి చెందిన ఎం.మౌళికుమార్, జి.నాయుడు సహకారం అందించారని వెల్లడించారు.

కొత్తవలస సినిమాలు:
శ్రీజయా (ఏసీ డీటీఎస్): ఒక్క క్షణం, **శ్రీలక్ష్మీనరసింహా** (ఏసీ డీటీఎస్): హలో, **రాజా సినీ మాక్స్** (ఏసీ డీటీఎస్): ఎంసీఏ

విద్యుత్తు బిల్లులు వసూలు:
కొత్తవలస విద్యుత్తు ఉప కేంద్రం, కంటకాపల్లి, గొల్లపేటల్లో బిల్లులు తీసుకుంటారని ఈపీడీసీఎల్ కొత్తవలస సహాయ ఇంజినీరు బి.రవి చెప్పారు.

కూరగాయల ధరలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే : శృంగవరపుకోట రైతు బజారులో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. కిలో. రూ.ల్లో టమోటా(దేశవాళీ) 11, టమోటా(హైబ్రీడ్)-, వంకాయలు(తెలుపు)20, వంకాయలు(నలుపు) 16, దవిడ కాయలు 27, బెండకాయలు 35, బీరకాయలు 38, కాకర కాయలు 24, దొండకాయలు 25, క్యాబేజీ బుట్ట 18, పొడవు చిక్కుడు 24, బరబాటి 30, ఫ్రెంచ్‌బీన్సు 28, క్యారెట్ 28-35, బీట్రూట్ 26, ఉల్లిపాయలు 42, బంగాళ దుంపలు 8, పచ్చిమిర్చి 30-38, అల్లం 35, వెల్లుల్లి 36, క్యాప్సికమ్ 40, కీరదోస 22, కాలీఫ్లవర్ 20, బీన్సు పిక్కలు 60, ఆగాకర 65, పందిరి చిక్కుడు 17.
-న్యూస్‌టుడే, శృంగవరపుకోట

పశువులపాక దగ్ధం

సంతగైరమ్మపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: సంతగైరమ్మపేట గ్రామంలో శనివారం మధ్యాహ్నం అగ్నిప్రమాదంలో ఒక పశువుల పాక దగ్ధమైంది. జాన అప్పలస్వామికి చెందిన సుమారు రూ.80వేలు విలువ చేసే రెండు మూడి ఆవులు మృతి చెందాయి. ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. మండలాధ్యక్షులు రెడ్డి వెంకన్న, తెదేపా మండల అధ్యక్షులు జీఎస్‌నాయుడు, మాజీ అధ్యక్షులు రాయవరపు చంద్రశేఖరు, సర్పంచి గోగాడ సత్యవతి తదితరులు బాధితుడుని పరామర్శించారు. పోతనాపల్లి సర్పంచి కె.ఉమామహేశ్వరి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

శృంగవరపుకోట

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



వీఆర్‌పేట, కొట్టాం, కొత్తూరు(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమం విజయవంతం కావడానికి చాలా వరకు విద్యార్థుల పాత్ర ఉందనే అభిప్రాయం మండలాధ్యక్షులు రెడ్డి వెంకన్న వ్యక్తం చేశారు. వెంకటరమణపేట, కొట్టాం, కొత్తూరు పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలలో విద్యార్థులు పోషకాహారాలు ప్రదర్శించారు. వీఆర్‌పేట, కొత్తూరులలో సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలను ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు సుకురు రామలక్ష్మితో కలిసి పరిశీలించారు. పర్యవేక్షకురాలు భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గోదాదేవికి అలంకరణ



అన్నమరాజుపేట(జామి), న్యూస్‌టుడే: అన్నమరాజుపేట పంచాయతీ పుష్పగిరి వేణుగోపాలస్వామి ఆలయంలో గోదాదేవిని ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పెళ్లికూతురులా ముస్తాబు చేసి గ్రామ పురవీధుల గుండా మహిళలు ఊరేగించారు శనివారం వివిధ ప్రాంతాలు నుంచి వచ్చిన భక్తులు ఈ సుందర రూపాన్ని కనులారా చూసి పరవశించారు.

సదుపాయాల కల్పనే జన్మభూమి లక్ష్యం

కొత్తవలస, న్యూస్‌టుడే: సర్వశిక్ష అభియాన్(ఎస్ఎస్ఏ)నిధులతో ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ ఉప సంచాలకులు, రాష్ట్ర పరీక్షల ఎగ్జామినర్ వి.ఎస్.భార్గవ్ చెప్పారు. జన్మభూమి-మాఊరు శృంగవరపుకోట నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులుగా వచ్చిన ఆయన దెందేరులో శనివారం విలేకరులతో మాట్లాడారు. బాలికల పాఠశాలలకు మొదట ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో విద్యాశాఖ కార్యక్రమాల అమలుతీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో డీఈవో జి.నాగమణి, కొత్తవలస తహసీల్దారు కె.శ్రీనివాసరావు, ఎంఈవో జి.శ్రీదేవి పాల్గొన్నారు.

కొత్తూరు(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రతీ ఇంటికీ మరుగుదొడ్డి విధిగా ఉండాలని కలెక్టరు వివేక్‌యాదవ్ అన్నారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఆయన, ఎమ్మెల్యే లలితకుమారి, సర్పంచి సుధాలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ప్రంచాయతీ ప్రత్యేకాధికారి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పి.భాగ్యలక్ష్మి 120కి గాను ఇప్పటి వరకు 106 నిర్మితమైనట్లు పేర్కొన్నారు. మిగిలిన 14 మందికి స్థలాలు లేవని కలెక్టరు దృష్టికి తెచ్చారు. ఎంపీపీ ఆర్.వెంకన్న, ప్రధానోపాధ్యాయులు ఎస్.వేణుగోపాలరావు, కార్యదర్శి అరుణ, తెదేపా మండల అధ్యక్షులు జీఎస్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రంగాపురం(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: గ్రామంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. శనివారం రంగాపురంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.సత్యన్నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు గురించి జమ్మాదేవిపేట ఉపసర్పంచి కొట్యాడ ఈశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీవీ రమణమ్మ వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



రంగాపురం గ్రామంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



రైతుకు పశుదాణా అందిస్తున్న తాత్కాలిక ఎంపీపీ రాజన్న

పశుసంవర్ధక కార్యక్రమాలు వినియోగించుకోవాలి

మంగళపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక కార్యక్రమాలను రైతులు వినియోగించుకుని ప్రయోజనం పొందాలని కొత్తవలస తాత్కాలిక ఎంపీపీ పి.రాజన్న సూచించారు. మంగళపాలెంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా దెందేరు పశువైద్యాధికారిణి డాక్టరు కోరాడ గాయత్రి శనివారం నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని ఆయన సందర్శించి పశువులకు అవసరమైన దాణా, మందులు పోషకులకు అందజేశారు. ఈ శిబిరంలో ఒక పశువుకు గర్భధారణ ఇంజెక్షన్, 62 పెయ్యలకు నట్టల నివారణ మందులు, 14 పశువులకు చూడి తనిఖీలు, 12 పశువులకు గర్భకోశ వ్యాధులకు వైద్యం చేసినట్లు వైద్యాధికారి తెలిపారు.



మాధవీలతను సన్మానిస్తున్న రాష్ట్ర సహాయ సంచాలకులు భార్గవ్

ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

తిమిడి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మూడేళ్లుగా పదోతరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను ముఖ్యమంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకున్న తిమిడి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్.మాధవీలతను విద్యాశాఖ సహాయ సంచాలకులు, నియోజకవర్గ ప్రత్యేక నోడల్ అధికారి వీఎస్ భార్గవ్ సన్మానించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగం ఆమెను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఈఏడాది నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. మండలాధ్యక్షులు రెడ్డి వెంకన్న, సర్పంచి రాయవరపు రవిశంకర్, ఎమ్పీటీసీ సభ్యులు కన్నబాబు, మండల విద్యాశాఖ అధికారి బి.అప్పారావు, తెదేపా మండలాధ్యక్షులు జీఎస్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు శనివారం పుణ్యగిరి గ్రామంలో గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, వాటి వినియోగంపై విద్యార్థులు గ్రామస్థులకు అవగాహన కల్పించారు. మంచినీటి కుళాయిలు వద్ద పరిశుభ్రత, వాటి వినియోగం గురించి వివరించారు. ప్రిన్సిపల్ టి.రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు, జన్మభూమి సమన్వయకర్త సిహెచ్.కృష్ణకుమార్, వైఆర్సీ సమన్వయకర్త బి.సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

గ్రామసభల తీరు పరిశీలన

కొత్తవలస, న్యూస్‌టుడే: చింతాడ, పావాడ గ్రామాల్లో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలను ఎస్.కోట నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎ.ఎస్.భార్గవ్ శనివారం పరిశీలించారు. తొలుత ఎంపీడీఓ జి.శ్రీనువాసరావు బృందం నిర్వహిస్తున్న చింతాడ గ్రామసభను పరిశీలించారు. గ్రామసభలో అధికారులు మీముందుకు వస్తున్నారని, వారికి సమస్యలు తెలిపి పరిష్కరించుకోవాలని కోరారు. అనంతరం గ్రామసభలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని పరిశీలించి వైద్యాధికారిణి భాగ్యరేఖను శిబిర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీపి పి.అప్పయ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు బండారు పెదబాబు, చింతాడ గ్రామ సర్పంచి కె.పద్మావతి, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి పైడిబాబు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. పావాడ గ్రామంలో తహసీల్దార్ కె.ఆనందరావు అధికార బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభను పరిశీలించి ప్రతిజ్ఞ చేయించారు. మండల ప్రత్యేకాధికారి ఎస్.వి.రమణారావు పావాడ గ్రామ సర్పంచి బోని జ్యోతి, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి పెడిబాబు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు., అలమండ పీహెచ్‌సీ వైద్యాధికారి తూర్పాటి వెంకటరావు అధ్వర్యంలో వైద్య శిబిరం జామి పశువైద్యధికారి నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. పావాడలో పశువైద్యాధికారిణి గీతారాణి ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం నిర్వహించారు.



పావాడలో కోలాటం ఆడుతున్న విద్యార్థులు, విద్యార్థినులు

గొబ్బెమ్మల సందడి



నృత్యాలు చేస్తున్న ఉపాధ్యాయినులు, విద్యార్థినులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: శృంగవరపుకోట పట్టణంలో జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో జన్మభూమి-మావూరు కార్యక్రమాల్లో భాగంగా శనివారం మధ్యాహ్నం విద్యార్థినులు పల్లెసీమలు, సంస్కృతీసాంప్రదాయాలపై పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలు పెట్టి గొబ్బెమ్మల ఆటలు, పాటలు పాడారు.

నేడే 5కె పరుగుపందెం

జామి, న్యూస్‌టుడే: మండలంలో ఆదివారం సాయంత్రం జామి నుంచి భీమసింగి వరకు భీమసింగి నుంచి జామి వరకు జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో 5కె పరుగు పందెం కార్యక్రమం నిర్వహించుతున్నట్లు మండల విద్యాశాఖాధికారిణి జయశ్రీ తెలిపారు. మండలస్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30 గంటలకు 5 కి.మీ., రన్ నిర్వహిస్తున్నట్టు పీడీ పి.శ్రీరాములు తెలిపారు. పట్టణంలోని దేవీగుడి కూడలి నుంచి కాపుసోంపురం కూడలి వరకు ఈ రన్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. ఉదయం 9 గంటలకు మండలస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో ఉన్న యువత, విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చున్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జన్మభూమి కార్యక్రమ సమన్వయకర్త కోరాడ రమణ ఆధ్వర్యంలో పల్లెసిరులు కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు తెలుగు సాంప్రదాయ ఆటలు, పాటలు నేర్పించారు. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, ఆటలపోటీలు నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యులు కె.మల్లేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యాయామ సంచాలకులు మల్ల రామకృష్ణ, చరిత్ర అధ్యాపకులు డి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు ఏకరవు

మంగళపాలెం, దెందేరు(కొత్తవలస), న్యూస్‌టుడే: మంగళపాలెంలో ప్రజలు చిరకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పలువురు ఏకరువు పెట్టారు. సర్పంచి కోరుబిల్లి భూలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీవో పి.నారాయణరావు గ్రామసభను నిర్వహించారు. పంచాయతీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, గ్రామం రెండు పంచాయతీల పరిధిలో ఉన్నందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అందువల్ల ఒకే పంచాయతీ చేయాలని, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచాలని, రెవెన్యూ గ్రామం ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లను తెలియజేశారు. పలు సమస్యలపై రాష్ట్ర పరిశీలకులు వి.ఎస్.భార్గవ్, మండల ప్రత్యేక అధికారి/డీఈవో జి.నాగమణికి వినతి పత్రం అందజేశారు. దెందేరులో సర్పంచి విరోతు శివాజీ అధ్యక్షతన తహసీల్దారు కె.శ్రీనివాసరావు గ్రామసభను నిర్వహించారు. కొత్తవలస తాత్కాలిక ఎంపీపీ పి.రాజన్న, జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, తెదేపా మండలశాఖ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ గ్రామసభల్లో పాల్గొని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు.



దెందేరు గ్రామసభలో విద్యార్థుల ప్రదర్శన

మా సమస్యలు తీర్చండి....సారూ....!

బల్లంకి(వేపాడ), న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి ఆటంకాలుగా మారిన సమస్యలను తీర్చాలంటూ బల్లంకి గ్రామ సర్పంచి డి.ఎం.నాయుడు జడ్పీ సీఈఓకు వినతి పత్రం శనివారం అందజేశారు. మండలంలోని బల్లంకి, బానాది, నీలకంఠరాజపురం, చినగుడిపాల గ్రామాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. బల్లంకి గ్రామసభకు జడ్పీ సీఈఓ టి.వేంకటేశ్వరరావు హాజరయ్యారు. పలు సమస్యలు పరిష్కరించాలని వినతులు అందించారు. బానాదిలో మండలాధ్యక్షురాలు దాసరి లక్ష్మి మాట్లాడుతూ గ్రామస్థులంతా సమష్టి కృషితో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎమ్పీడీఓ కె.వి.ఆర్.పట్నాయక్, తహసీల్దారు డి.పెంటయ్య, తెదేపా మహిళా అధ్యక్షురాలు గుమ్మిడి భారతి, ఆయా గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EENADU THE WAY CLASSIFIEDS



BUSINESS OFFER




గొప్ప బిజినెస్ ఆఫర్: చాయ్ బాబు చాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్ర॥ ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.






SSC, SI, Constables, Banks & RRB Free Demos for new Batch: 08/01/18, 10 AM to 1, & 2 to 5 PM. Surya Academy, Kota Jn. VZM. C: 9949003295.

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.




PEST CONTROL

Raghu Pest Control Works. మీ ఇళ్లకు, ఆఫీసులకు, గోదాములకు, అపార్ట్‌మెంట్‌లకు, ఎక్కడైనా తక్షణం చెదల నివారణ చేయుదము. C: 9490662209.



FUNCTION HALLS

Sri Lakshmi Ganapathi Kalyana Mandapam A/c, Gantyada Road, Vizianagaram
Each 3750ft A/C Twin Halls, Dining & Mandapam + 6A/c Rooms, Kitchen, Spl. Prog. Ramp, Lotus Pond, 4 WR for Invitees, Garden, Parking
Unbelievable Lowest Rent
9431113702
8897642511



FLAT FOR SALE



1400 Sft 3 BHK E/N fasing Luxry Flat for sale Vuda approved ring road nr 80 Ft road, Varun Motors, Opp: VZM Town. Cell No: 9440862399.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

PLOT FOR SALE

Orange City (Vuda) NH43, Gotlam Highway, Near JNTU 18 Months Instalment & Spot Registration sunday customer mela at discount Price 9440842425, 9246667271.

NH45కి అతిదగ్గరలో ఉడా లేఅవుట్ బిట్లు, MVGR కాలేజ్ మెయిన్ రోడ్డుకి ఆనుకొని 200, 420 చ॥గ॥లు, VZM రింగ్ రోడ్డు దగ్గరలో 534, 200 చ॥గ॥ అమ్మకమునకు కలవు. సంప్ర॥ 9440345046.

విజయనగరం మరియు రామనారాయణం గుడికి అతిచేరువలో ఉడా గేటెడ్ కమ్యూనిటీ L.P. No. 90/2017 & 111/2017 Flats అమ్మకమునకు కలవు. Bank Loan 80% (200 Feet రోడ్‌కి అతి దగ్గర్లో) సంప్రదించండి. 7036510896.

ఉడా అప్రూవల్‌తో తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన స్థలం అన్ని అధునాతన సౌకర్యాలతో రింగ్‌రోడ్ రైతు బజార్ దగ్గర్లో మరియు భోగాపురంలో కలవు. Ph: 9866339227.


VZM R&B జం॥ నుండి 2 KM దూరంలో అష్టలక్ష్మి గుడి దగ్గర, ఇళ్ళ స్థలంలు & పెదతాడివాడ మొ॥కి 1/2 KM దూరంలో ఇళ్ళ స్థలములు అన్నిరకాల సదుపాయాలతో అమ్మకంనకు కలవు. 8142580993.

రాజధాని అమరావతి పరిధిలో
CRDA PLOTS
అమ్మబడును
మార్కెటింగ్ చేయుటకు
మార్కెటింగ్ ఏజెంట్లకు ఆహ్వానం
99636 43786

VUDA PLOTS FOR SALE
Bhogapuram
Anandapuram
Kothavalasa
9355558899
9355777799

WANTED

విజయనగరం, రింగ్ రోడ్ సమీపంలో 1000 గ॥లోపు Site కావలెను మరియు Commercial Site కావలెను. 7995588192.



Wanted experience Accountant Indira Dall Mill, Gajularega Main Road, Beside Saibaba Temple, Vizianagaram. 9440194146.

Wanted Lady Receptionist and Civil Engineer Subha Realtore Beside: JNTU College Dwarapudi- Vizianagaram. Cell No: 9440194146.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకట నదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిము లతో ఈ వార్తాపత్రికకు ఏవిధ మైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అత నిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమా న్యానికి కలదు.

మాల్దీవులలో పనిచేయుటకు పాస్‌పోర్ట్ కలిగిన టాపి, టైల్స్, కన్‌స్ట్రక్షన్ లేబర్స్, హెల్పర్స్ (హౌస్ కీపింగ్ (స్త్రీ) 30 సం॥ లోపు) అర్జెంటుగా కావలెను. ✆ 91215 35968.


డి.టి.పి. ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సంప్రదించండి. 9494328184, 7793978829.



దేశీజాతిఆవులు, గిర్, కాంక్రెజ్, సాహివాల్, ఒంగోల్, దార్‌పార్కర్, రైవాన్ బొప్పాయి, G-9 అరటిమొక్కలు ఆర్డరుపై సప్లయి చేయబడును. ✆ 9494462757/ 9885435649.

NURSERY

ఇకోఫ్రెండ్స్ నర్సరీ: మలబారువేప, ఆపిల్‌బెర్, డ్రాగన్ ఫ్రూట్స్, మామిడి, కొబ్బరి, అన్ని రకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్ ✆ 98483 11236, 92466 51236.



మీ కారు అమ్మాలనుకుంటున్నారా? అయితే దానికి సరియైన ధర ఇవ్వగలము మరియు ఎక్చేంజ్ కూడా చేస్తాము మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా. సం॥ 9866319454

VEHICLES FOR SALE

2004 Blk Scorpio, 1.25L Km Driven, Single Owner, Well Maintained Fully Refurbished Rs.3 Lks. ✆ 8500266772

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-, 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@sugunafoods.co.in Ph: 7680901127, 040-30923000



WANTED DEALERS/AGENTS

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

BUSINESS OFFER

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

Free Distribution & Dealership Opportunity to Setup Showroom for High Speed Electric 2 & 3Wheeler Vehicles with Caiman Auto Ltd. Avail. 50% Credit on Stock Limited Offer, ✆ 7799992221, 9515171816

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం. తయారు అయినవి మేమే కొంటాం. వంశీ, Rjy. ✆ 93933 32227. (నో ఛార్జెస్)

తక్కువ పెట్టుబడితో ఇంటివద్ద ఉండి పేపర్ ప్లేట్స్ టీ కప్స్ కర్పూరం తయారుచేయుటకు మెషిన్లు కలవు. బ్యాంక్ అగ్రిమెంట్ కలదు. శ్రీవిజయసాయి కుటీర పరిశ్రమ (లోన్ ఫెసిలిటీ) సం॥ 7993759171.

శ్రీ అన్వయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అచ్చు, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.


MNC కంపెనీకి ఏరియాల వారిగా డీలర్స్ కావలెను. 1 లక్ష ఇన్వెస్ట్‌మెంట్ గుడ్ ప్రాఫిట్. సంప్ర॥: 7032156878/ 8297866015

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వాసు ఎంటర్‌ప్రైజెస్. ✆ 8587844784, 9899108864.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

కార్తికేయ ఏజెన్సీస్, ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్ మౌల్డింగ్ & హైడ్రాలిక్ మిషన్లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. RJY., ✆ 94918 55236, 94914 57236.

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇనిస్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంఛైజీ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 9666696796 / 9666696085.



BOREWELLS

స్వాతి బోర్‌వెల్స్: 4 1/2, 6 1/2 బోర్లు వేయబడును. వివరాలకు సంప్రదించండి. ఎత్తు బ్రిడ్జి డౌన్, ఇందిరానగర్, వైజాగ్ రోడ్, విజయనగరం. సెల్: 9949326510, 7382023617.



NIOS ద్వారా డైరెక్ట్ 10th, ఒకే సం॥లో ఇంటర్, ఒకే సం॥లో డిగ్రీ సింగిల్ సిట్టింగ్ ఎంట్రన్స్ ద్వారా లేటరల్ ఎంట్రీ ద్వారా ఆంధ్ర, గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్సిటీల ద్వారా B.A., B.Com, B.Sc, M.A. M.Com, M.Sc, MBA, B.Lisc, VJR కాలేజీ, అసిల్‌మెట్ట జంక్షన్, విశాఖపట్నం. Ph: 94941 12711

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.


DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.




FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortunecreditservices.com













MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.



ASTROLOGY

శ్రీగాయత్రిదేవి జ్యోతిష్యాలయం S.V.శాస్త్రి గారు బొటనవేలిముద్ర, హస్తరేఖములు, ఫొటో, జాతకం చూసి జ్యోతిష్యం చెప్పబడును. ఉద్యోగం, వివాహం, ఆరోగ్యం, సంతానం ఎటువంటి సమస్యలున్నా సంప్రదించండి. విజయనగరం. సెల్: 9701778711.



TAILORING

శ్రీభవాని కలెక్షన్స్– బ్యూటీషియన్స్, టైలరింగ్, సారి పెయింటింగ్ 45 రోజుల్లో కోర్సు ట్రైనింగ్ ఇవ్వబడును. అనుభవజ్ఞులైన లేడీ స్పెషలిస్ట్ (M/F) టైలర్స్ కావలెను. సంప్ర॥ 9492363289.



విజయనగరం, విశాఖపట్నం పరిసరప్రాంతాలలో ఇల్లు, ఇండ్ల స్థలములు, పొలాలు మరియు అపార్టుమెంట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రదించండి. రాజుచౌదరి, 9963777456, 7989885789.

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

FLAT FOR SALE

Booking Open 2 B/R Flat 25 Lakhs 100% Vastu Loan Arranged Dharmapuri Road Padmavathi Nagar 6 Lane. VZM. ✆ 92466 24248.

VZMలో 2&3 BHK Flats for sale near Bangaramma Temple, Vuda Colony brick work in progress. 100% vastu, loan available. Cont: 9550102212, 8639055523.

Ready to Occupy 1700 Sft fully Furnished near IT Hub Midhilapuri Vuda Colony, Madhurawada, VSP. Cont No: 9440946666.

2 BHK Luxury new Flats ready to occupy allready 75 Familyes living in Apartment at Pradeepnagar, VZM Town. 9493707594.

కలెక్టరేట్ Jn. దరి 1400 Sft N/F & 700 S/F అమ్మకం. Note: కాంట్రాక్ట్ పద్ధతిపై ఇళ్ళు నిర్మించి ఇవ్వబడును. నాణ్యతకు నమ్మకమైన సివిల్ ఇంజినీరింగ్ సంస్థ వెంకటేశ్వర డెవలపర్స్. 9908177769.

రూ॥ 50 వేలు డౌన్‌పేమెంట్‌తో 2 లక్షల డిస్కౌంట్ 18.5 లక్షల Flat 16.5 లక్షలకే పొందండి. 2 B/R, 1000 Sft, Car Parking & Lift VZM, పెదతాడివాడ ఆంధ్రాబ్యాంక్ దగ్గర Con: 89777-77899.

VZM శివాలయం వీధి 2nd ఫ్లోర్ 1150 Sft & దాసన్నపేట రామాలయం కోవెల ప్రక్కన 1300 గజాల సైట్ అమ్మకము కలదు. Ct. 9908304888, 9182667757.

HOUSE FOR SALE

విజయనగరం మున్సిపల్ లిమిట్స్‌లో 167, 200 చ॥గ॥లలో మీకు నచ్చినట్లు ఇల్లు కట్టి ఇవ్వబడును 25 Laks Onwards Bank loan available 7288933277, 9160743813.

LAND FOR SALE

1514 Sq.Yds. Commercial Site బొండపల్లి (మం॥) దేవపల్లి గ్రామంలో కాంపౌండ్‌వాల్ & బోర్‌తో అమ్మకమునకు కలదు. ✆ 7799623576.

విశాఖ to శ్రీకాకుళం NH-16 రోడ్డు, విశాఖకు 50 కి॥మీ॥, NH-16కు 13 కి॥మీ॥ 10 ఎకర్లు వ్యవసాయభూమి, 3 బోర్లు, డ్రిప్‌తో అమ్మకానికి కలదు. C: 9963784831.

VZM RTC Complexకు 2.5 KM దూరంలో VZM to తాటిపూడి రోడ్డుకు 100 మీ దూరంలో ఎ. 2.27 సెం॥ Land అమ్మకంనకు కలదు. డైరెక్టు పార్టీలు సంప్రదించగలరు. Cell No: 9985411511.

PLOT FOR SALE

NH-5 facing 1600 Sq.Yds commercial site suitable for Hotels, Hospital, Schools. Nr. GUM City, Bhogapuram. ✆ 9490521127.

NH-16 Facing VUDA approved Gated Community Plots @ Tagarapuvalasa with 75% Loan available on Market Value. Ph: 7799322211.

Vizianagaram Sri Vasavi Nagar Opp: Maharaja Engg. College, VUDA Approved 267 Yds N/F Plot For Sale ✆ 9391234373

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 9848589182/ 9392303122

**** వైజాగ్,** విజయనగరం, భోగాపురం, డెంకాడలలో ఉడాప్లాట్లు గేటెడ్ కమ్యూనిటీ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, లైఫ్‌టైం మేయిన్‌టెనెన్స్‌తో కలవు. 9246638799 / 8885506899.

గుర్ల MRO ఆఫీసు ప్రక్కన వినాయకనగర్ లే-అవుట్‌లో 200 చ॥గ॥ 3 Plots, సాయినగర్ లేఅవుట్‌లో 213 చ॥గ॥ 1 Plot అతి తక్కువ ధరకే అమ్మకమునకు కలదు. C: 9490623472, 9703858519.

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

267 Sq.Yd వుడా ప్లాట్ పరదేశిపాలెం కనకదుర్గ లేఅవుట్‌నందు అమ్మకంనకు కలదు. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ✆ 98660 27045/ 99594 93922.

VZM R&B Jnకు 2 K.M దూరంలో అష్టలక్ష్మి గుడివద్ద 700 గ॥ N/W/S/F, 300 S/F, 240 N/F వెంకటేశ్వర డెవలపర్స్. 9908177769.

విజయనగరం, కంటోన్మెంట్, ఉడాకాలనీ ఫేజ్-III ఆనుకొని ఉడా అప్రూడ్ లే-అవుట్ నందు ఇంటి స్థలములు అమ్మకానికి కలవు. C: 9553260124, 9866962023

VZM to VSP హైవే ఆనుకొని బెటాలియన్ దగ్గర ఉడా అప్రూవల్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని సదుపాయాలతో ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, లోన్ సౌకర్యం. 7702969356, 9603103764.

(మిగతా 13వ పేజీలో)

అనూహ్యంగా తెరపైకి..

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షునిగా నర్సింగరావు



విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ అధ్యక్ష పదవి ఎట్టకేలకు బొద్దుల శివ సూర్య వెంకట నర్సింగరావును వరించింది. తెదేపాలోని ఎంతో మంది సీనియర్లు ఈ పదవిని ఆశించినా అనూహ్యంగా ఇతని పేరును అధిష్ఠానం ప్రకటించింది. ద్వారపూడి గ్రామానికి చెందిన ఇతను విజయనగర మండల పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్‌తో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన అందులో సుదీర్ఘకాలం కొనసాగారు. పార్టీలో మండల స్థాయిలో కీలక పదవులు నిర్వర్తించారు. రాష్ట్ర విభజన అనంతరం తెదేపా తీర్థం పుచ్చుకున్నారు.

రెండు నెలలు నుంచే..

రెండు నెలల కిందటి నుంచే బొద్దుల పేరు తెరపైకి వచ్చింది. గ్రంథాలయ వారోత్సవాల సమయానికే అతని పదవి ఖరారవుతుందని భావించారు. చివరకు సంయుక్త కలెక్టర్‌కు ప్రత్యేకాధికారి ఇన్‌ఛార్జి బాధ్యతలు ఆరు నెలల పాటు పొడిగించడంతో ఈ వ్యవహారం మరుగున పడిపోతుందని అనుకున్నారు. ఇలాంటి సమయంలో బొద్దుల పేరునే ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువడడంతో సీనియర్ నేతల్లో కొంత అసంతృప్తి వెళ్లగక్కుతున్న పరిస్థితి నెలకుంది.

తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రంథాలయ ఛైర్మన్ పదవి భర్తీ కాలేదు. ప్రత్యేకాధికారిగా సంయుక్త కలెక్టర్ లక్కర్ కొనసాగుతున్నారు. పదేళ్ల తరువాత పార్టీ అధికారంలోకి రావడం.. జిల్లా స్థాయి పదవి కావడంతో నేతల నుంచి పోటీ పెరిగింది. 13 మంది పదవిని ఆశిస్తూ ప్రతిపాదనలు చేసుకున్నారు. రావి శ్రీధర్, కరణం శివరామకృష్ణ, కడగల ఆనందకుమార్, ఎస్ఎస్ఎం రాజు, పార్వతీపురానికి చెందిన మధుసూదన రావు, గొట్టాపు వెంకటనాయుడు తదితర సీనియర్ నేతల పేర్లు బలంగా వినిపించాయి. అప్పట్లో వీరితో జిల్లా సమన్వయ కమిటీ వేర్వేరుగా చర్చించింది.

అశోక్ ఆశీస్సులతోనే...

జిల్లా పార్టీలో ఏది జరిగిన అది కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు కనుసన్నల్లోనే జరుగుతుంది. పార్టీ అధ్యక్షుల విషయంలో తొలుత ఆయన సూచించిన వారికి పదవి రాకపోయినా, చివరికి ఆయన చెప్పిన దక్కింది. ఈ విషయంలోనూ ఇదే జరిగింది. తొలుత గ్రంథాయల ఛైర్మన్ పదవిని ఆయన జిల్లా నేతలకే వదిలేశారు. మంత్రి, ఎమ్మెల్యేలు చర్చించుకుని నిర్ణయం తీసుకోవాలని సూచించారు. మూడేళ్లు గడిచిపోయినా జాప్యంపై విమర్శలు రావడంతో చివరికి అశోక్ రంగంలోకి దిగారు. గతంలో నేతల నుంచి వచ్చిన ప్రతిపాదలనకు భిన్నంగా బొద్దల నర్సింగరావు పేరును తెరపైకి తీసుకొచ్చారు. ఈ విషయం ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కొందరు ఆయనను పరోక్షంగా వ్యతిరేకించారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి పదవుల్వివడం, పెద్దగా విద్యావంతుడు కాకపోవడం వంటి అంశాలను ఎత్తి చూపారు. చివరకు అశోక్ గజపతిరాజు పేరును సూచించడంతో ఆయనకు ఎవరూ ఎదురు తిరగలేకపోయారు. ఆయన ఆశీస్సులే బొద్దులకు పదవిని తెచ్చిపెట్టేలా చేసింది. రాజకీయం గానూ అశోక్‌కు పార్లమెంట్ నియోజకవర్గంలో బొద్దుల స్వగ్రామమైన ద్వారపూడిలో ఎక్కువ ఓట్లు రావడం, బొద్దుల కుటుంబంతో స్థానికులంతా ఐక్యంగా కలసి రావడం, గ్రామాన్ని దత్తత తీసుకోవడం, జాతీయస్థాయిలో గ్రామానికి గుర్తింపు దక్కడంతో వారి కుటుంబానికి ఒక గౌరవం ఇవ్వాలన్న ఆకాంక్షే పదవి వరించేట్లు చేసిందన్నది పార్టీ వర్గాలు ధ్రువీకరిస్తున్నాయి.

జీవితంలో మరిచిపోలేను..

నేను పదవిని ఆశించలేదు. నాకన్నా పార్టీలో సీనియర్లు ఉన్నారు. నాకు, కుటుంబానికి గౌరవం ఇవ్వాలన్న ఆయన ఆలోచనే నన్ను ఛైర్మన్‌గా చేసింది. జీవితంలో మరిచిపోలేను. అశోక్‌గజపతిరాజు నమ్మకాని నిలబెడతాను. పెద్దల సహకారంతో గ్రంథాలయ సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తాను.

– బొద్దుల నర్సింగరావు

నమూనా రైతుబజారుగా ఎస్.కోట

☛ రూ.14.91 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ☛ అదనంగా 22 షెడ్ల నిర్మాణం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ప్రారంభమైన అనతి కాలంలోనే ఉత్తమ పనితీరు కనపర్చి జిల్లాలో నమూనాగా ఎస్.కోట రైతుబజారు ఎంపికైంది. దీన్ని మోడల్ రైతుబజారుగా ఎంపిక చేసి అభివృద్ధి కార్యక్రమాలకు రూ.14.91 లక్షలు కేటాయిస్తూ రైతుబజారు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్.కోటలో గతేడాది జులై 27న దీన్ని ప్రారంభించారు. ప్రారంభమైన అయిదు నెలల్లోనే వినియోగదారుల మన్ననలు పొందడంలోనూ, అత్యధికంగా కూరగాయాల విక్రయంలోనూ రికార్డులు సాధించింది. జిల్లాలో ప్రస్తుతం ఆరు రైతుబజార్లు ఉన్నాయి. విజయనగరంలో మూడు, పార్వతీపురం, చీపురుపల్లి, ఎస్.కోటలల్లో ఉన్నాయి. గంట్యాడ మండలం కొటారుబిల్లిలో ఇంకా ప్రారంభించాల్సి ఉంది. 1999లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇవి ప్రారంభమయ్యాయి. విజయనగరంలో మూడూ ఒకేసారి ప్రారంభం అవ్వగా 2000లో పార్వతీపురం, 2016లో చీపురుపల్లి, 2017లో ఎస్.కోట రైతుబజారులు ప్రారంభం అయ్యాయి. అన్నింటికన్నా చివరన ప్రారంభమైన ఇది మిగిలిన వాటిని వెనక్కినెట్టి ముందుస్థానంలో నిలిచింది. చివరకు జిల్లాలో మోడల్ రైతుబజారుగా ఎంపికైంది.

☛ నిధుల మంజూరుతో మరింత అభివృద్ధి : శృంగవరపుకోట రైతుబజారు జిల్లాకు మోడల్ రైతుబజారుగా ఎంపిక కావడమే కాకుండా విస్తరణకు రూ.14.91 లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. దీనిలో దుకాణాలు ఏర్పాటుకు, ఇతర సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని శనివారం సాయంత్రం ఆమె 'న్యూస్‌టుడే'కు తెలిపారు. ఈ రైతుబజారులో కొత్తగా 22 దుకాణాలు సెమీ సర్కిల్ పద్ధతిలో నిర్మించడానికి రూ.10లక్షలు, ధరలు తెలిపేలా ఎల్ఈడీ తెరకు రూ.2 లక్షలు, కంప్యూటరుకు రూ.50వేలు, సీసీ కెమేరాలకు రూ.లక్ష, పబ్లిక్ అడ్రసింగు సిస్టమ్‌కు రూ.16వేలు, శుద్ధజలం యూనిట్‌కు రూ.1.25 లక్షలు మంజూరయ్యాయన్నారు. ప్రస్తుతం ఉన్న దుకాణాల మధ్యలో కొత్తగా 22 షెడ్లు నిర్మిస్తారన్నారు. ఇవి పూర్తయితే పెండింగులో ఉన్న రైతులు దరఖాస్తులకు మోక్షం కలుగుతుందన్నారు. రైతుబజారును ఆదరిస్తున్న ఎస్.కోట ప్రాంత వినియోగదారులకు, రైతులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మార్కెటింగ్ శాఖ ఏడీ శ్రీనివాసరావు మాట్లాడారు.



నేడు 5 కి.మీ. పరుగు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, జిల్లా కేంద్రంలోనూ ఐదు కిలోమీటర్ల పరుగును (5కే రన్) నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. జన్మభూమిలో ప్రజలందరూ భాగస్వాములయ్యేందుకు వీలుగా జిల్లాలోని అన్ని మండలాలు, జిల్లా కేంద్రంలో ఉదయం 6.30 గంటలకు ఈ పరుగు ప్రారంభమవుతుందని శనివారం చెప్పారు. అన్ని వర్గాల ప్రజలూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా మంత్రి ఆర్.వి.సుజయ్‌కృష్ణరంగారావు పాల్గొంటారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని అయోధ్య మైదానం నుంచి 5 కి.మీ. పరుగు ప్రారంభమవుతుందన్నారు. కోట, మూడులాంతర్ల కూడలి, గంటస్తంభం, కన్యకాపరమేశ్వరి ఆలయం, ఎన్‌సీఎస్, రైల్వేస్టేషన్, మయూరి, బాలాజీ కూడళ్ల మీదుగా తిరిగి అయోధ్య మైదానానికి ఉదయం 7.30 గంలకు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం అదే చోట స్నేహపూర్వక కబడ్డీ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామని కలెక్టర్ చెప్పారు. యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరుగులో విద్యార్థులు, యువత, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రెస్‌క్లబ్‌ని స్వాధీనం చేసుకోండి

☛ యూనియన్లకు అతీతంగా పాత్రికేయులందరికీ సభ్యత్వం కల్పించండి
☛ డీపీఆర్వోకి కలెక్టర్ ఆదేశాలు
☛ నేడు అన్ని యూనియన్లతో, విలేకరులతో సమావేశం

ఈనాడు–విజయనగరం: విజయనగరం పట్టణంలో ఉన్న ప్రెస్‌క్లబ్‌ని స్వాధీనం చేసుకోవాలని జిల్లా పౌరసంబంధాల అధికారి రమేష్‌కు కలెక్టరు వివేక్‌యాదవ్ ఆదేశాలిచ్చారు. అంతేకాకుండా యూనియన్లతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ ప్రెస్‌క్లబ్‌లో సభ్యత్వం కల్పించాలంటూ సూచించారు. ఈ మేరకు డిసెంబరు 26వ తేదీనే ఉత్తర్వులిచ్చినట్లుగా తెలుస్తుంది. వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసుకున్న ప్రెస్‌క్లబ్‌ని కేవలం ఒక యూనియన్‌కు చెందిన జర్నలిస్టుల అధీనంలోనే ఉంచుకున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రెస్‌క్లబ్ ఛైర్మన్‌గా కలెక్టరు స్పందించినట్లుగా తెలుస్తుంది. గత నెలలో ఇదే విషయంపై కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర గనుల శాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావులను వివిధ యూనియన్ల ప్రతినిధులు విడివిడిగా కలిసి వినతి పత్రాలు సమర్పించారు. తాజాగా కలెక్టరు వివేక్‌యాదవ్ ఉత్తర్వుల నేపథ్యంలో డీపీఆర్వో రమేష్ సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు ముందస్తుగా జిల్లాలోని జర్నలిస్టు యూనియన్లు, జిల్లా పాత్రికేయులందరితో ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేశారు. సమావేశంలో యూనియన్లతో చర్చలు సాగించిన తరువాత పరిస్థితిని బట్టి తదుపరి నిర్ణయం తీసుకుంటామని డీపీఆర్వో రమేష్ 'ఈనాడు'కు తెలిపారు.

కంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేయాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పింఛను పథకాన్ని రద్దు చేయాలని పింఛను సాధన సమితి జిల్లా కన్వీనర్, జిల్లా ఎన్జీఓ అధ్యక్షుడు బీహెచ్ఎస్ఆర్ ప్రభూజీ డిమాండ్ చేశారు. లక్షలాది మంది ఉద్యోగుల కోరిక మేరకు పాత పింఛను విధానాన్ని అమలుచేయాలని కోరారు. శనివారం ఉదయం విజయనగరం ఎన్జీఓ భవనంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ ఈ నెల 9న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. ప్రభుత్వం స్పందించకపోతే 10న జిల్లా కేంద్రంలో ధర్నా, కలెక్టరు కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఏపీఎన్జీఓ ప్రతినిధులు జే.మురళి, కె.సురేష్‌కుమార్, కె.రామరాజు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, కె.శేషగిరి, రమణమూర్తి, యుగంధర్, లక్ష్మణరావు, చక్రధర్, అప్పారావు పాల్గొన్నారు.

'జిల్లా సమస్యలు ప్రస్తావించకపోవడం విడ్డూరం'



మాట్లాడుతున్న మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనతో జిల్లాకు ఒరిగిందేమీ లేదని వైకాపా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం విజయనగరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు, జూట్‌మిల్లు మూతపడి వీధిన పడిన కార్మికుల గురించి మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. నాలుగేళ్ల పాలనలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను ప్రస్తావించకుండా బొబ్బిలి నియోజకవర్గానికి వరాలు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. జంఝావతి, తారకరామతీర్థ ప్రాజెక్టులపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ అంబళ్ల శ్రీరాములునాయుడు, పార్టీనాయకులు అవనాపు విజయ్, గాడు అప్పారావు, పిలకా దేవి, పిళ్లా పద్మావతి, గంటా చినతల్లి, రాజు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డెంకాడ మండలంలో మోపాడలో జరిగిన జన్మభూమి గ్రామసభ సందర్భంగా జరిగిన గొడవలో గాయపడి కేంద్రాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైకాపా నాయకులు పరామర్శించారు.



ఛాంపియన్స్ బుక్ ఆఫ్ రికార్డును అందుకుంటున్న భరత్‌చంద్ర

చెప్పేస్తాడు ఠక్కున

అద్భుత జ్ఞాపకశక్తి ఈ తొమ్మిదేళ్ల బాలుడి సొంతం

వయస్సు తొమ్మిదేళ్లే.. మేధస్సులో ప్రపంచాన్నే చదివేశాడు. ప్రపంచ వింతలు, దేశాధినేతల పేర్లు, పురాణాలు.. ఇలా ఏ విషయాన్ని అడిగినా తడుముకోకుండా ఠక్కున సమాధానం చెప్పేస్తాడు. మూడేళ్ల ప్రాయంలోనే తన మేధస్సును పరిచయం చేశాడు. ఇప్పటి వరకు 18కి పైగా పుస్తకాల్లో (బుక్ ఆఫ్ రికార్డ్స్) స్థానం సాధించాడు ఆ బాలమేధావే కోరాడ భరత్ చంద్ర. జిల్లా కేంద్రంలోని గాజులరేగ బసవతారక రామ కాలనీలో నివాసం ఉంటున్న కోరాడ రమణ, హేమలత దంపతుల కుమారుడు. ప్రస్తుతం ఓ పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్నాడు.

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే

భరత్‌చంద్ర ప్రస్తుత వయస్సు తొమ్మిదేళ్లు. మూడేళ్ల వయస్సులోనే అద్భుతమైన జ్ఞాపకశక్తి పిల్లాడిలో ఉందని తల్లిదండ్రులు గుర్తించారు. ఆ మెదడుకు మరింత పదును పెట్టారు. అనేక విషయాలపై శిక్షణ ఇచ్చారు. వందమంది కౌరవుల పేర్లు, 118 కెమికల్ ఎలిమెంట్స్. వాటి గుర్తులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గెలుపొందిన 175 మంది శాసనసభ్యుల పేర్లు.. వారి నియోజకవర్గాలు, 25 మంది ఎంపీల పేర్లు, వారి నియోజకవర్గాలు, మంత్రుల శాఖలు, ఇప్పటి వరకు పనిచేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ల పేర్లు, భారతదేశ ప్రధానులు, రాష్ట్రపతుల పేర్లు, ప్రముఖుల వివరాలు, రచయితలు, భారత దేశ ప్రాథమిక సమాచారం, ప్రపంచ ప్రాథమిక సమాచారం, ప్రపంచదేశాలు.. వాటి రాజధానులు, దేశాల చిహ్నాలు, నిర్వచనాలు, ప్రపంచదేశాల వింతలు, గ్రహాల పేర్లు, సముద్రాల పేర్లు, ఖండాలు, నదులు, భారతరత్న అవార్డు గ్రహీతలు, దాదాసాహెబ్‌ఫాల్కే అవార్డు గ్రహీతలు, 29 రాష్ట్రాల ప్రస్తుత ముఖ్యమంత్రులు, గవర్నర్లు, శక్తి పీఠాలు, ప్రముఖ వ్యక్తుల ఆటోబయోగ్రఫీ, ప్రముఖ వ్యక్తుల నినాదాలు, రామాయణం, భారతం, భాగవతం మొదలైన 80 వివిధ రకాల అంశాలను భరత్‌చంద్ర అనర్గళంగా చెప్పగలడు. తాజాగా గత ఏడాది నవంబరు 2017న ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు ఆన్‌లైన్‌లో భరత్‌చంద్ర ప్రతిభను పరీక్షించారు. వాటికి బాలమేధావి చెప్పిన సమాధానాలకు ఎంతగానో మెచ్చుకుని ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం కల్పించారు.



అవార్డు స్వీకరిస్తున్న భరత్‌చంద్ర

సాధించినవి ఇవీ...!

భరత్‌చంద్ర ఇప్పటి వరకు ఎన్నో అవార్డులు సాధించాడు. వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, సూపర్‌కిడ్ రికార్డ్స్, మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్, లిటిల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్టేట్ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్టార్ వరల్డ్ రికార్డ్స్, ఇండియాస్ వరల్డ్ రికార్డ్స్, గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్, మార్వెలెస్ వరల్డ్ రికార్డ్స్, భారత్ వరల్డ్ రికార్డ్స్, వజ్ర వరల్డ్ రికార్డ్స్, కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఛాంపియన్స్ బుక్ ఆఫ్ రికార్డుల్లో స్థానం సంపాదించుకున్నాడు. బాలవిజ్ఞానరత్న, ఆంధ్ర బాలరత్న, జాతీయ బాల ప్రతిభరత్న అవార్డులను కైవసం చేసుకున్నాడు. ఇటీవల విశాఖలో జరిగిన కార్యక్రమంలో ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును అందుకున్నాడు.

వేణుగోపాలునికి వేలవేల పూలు

బొబ్బిలిలోని వేణుగోపాలస్వామి ఆలయం శనివారం పూల సొబగులతో మెరిసిపోయింది. బెంగళూరు, పుణె, కడియం, ఊటీలతో పాటు పలు ప్రాంతాల నుంచి అరుదైన పూలను తీసుకువచ్చి ఆలయాన్ని అలంకరించారు. వేణుగోపాలుడి ఆలయ మండపంలో ఉన్న పలురకాల ప్రతిమలను కూడా పూలతోనే అలంకరించారు. ప్రతి ఏటా చేపట్టే పూలంగి సేవకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామిని దర్శించుకుంటారు. ఈఏడాది కూడా అంతకంటే రెట్టింపు సంఖ్యలో పూలను తీసుకువచ్చి ఆలయాన్ని అలంకరించారు. స్వాగత ద్వారాలను కూడా ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. ఎంతో చారిత్రక ప్రసిద్ధి చెందిన వేణుగోపాలుడి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

- బొబ్బిలి, న్యూస్‌టుడే



కుమారస్వామికి పూలతో అలంకరణ



స్వామి పల్లకీని మోస్తున్న ఆలయ అనువంశిక ధర్మకర్త, మంత్రి సుజయ్, సోదరుడు బేబినాయన



పలురకాల పూలతో ఏర్పాటుచేసిన స్వాగత ద్వారం



ఆకట్టుకున్న వేణుగోపాలుడి అలంకరణ

క్షణాల్లో తెలుసుకోవచ్చు ..చరవాణి ఉంటే....

విజయనగరం మయూరికూడలి న్యూస్‌టుడే

ఏటీఎం కార్డు పాస్‌వర్డ్ తెలుసుకుని ఖాతా నుంచి సొమ్ము కాజేస్తున్నట్లే మన ఆధార్‌ను వేరొకరు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందన్న విషయం అందిరిలోనూ ఆందోళన కలిగిస్తోంది. ఈ భయం తొలగించేందుకు.. ఆధార్ కార్డు వినియోగంపై యూఐడీ ఏఐ ఆధికారిక వైబ్‌సైట్‌లో సమాచారం పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఈ వివరాలు పరిశీలించి మన కార్డు దుర్వినియోగమైందీ లేనిది తెలుసుకోవచ్చు. బ్యాంకు ఖాతాలకు ఆధార్ నెంబరు అనుసంధానం తప్పనిసరి చేసిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తన కార్డు భద్రతపై జాగ్రత్తగా ఉండవచ్చు.

ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు, బ్యాంకు, చరవాణి సిమ్ కార్డు, వ్యాపార వాణిజ్యం, కేబుల్ సెటప్ బాక్సు, ఇలా ప్రతి దానికి ఆధార్ నెంబరు అడవికి రాజు సింహంలా మారింది. ప్రతి వాటికి ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి అవుతోంది. బ్యాంకులు కూడా ఈ ఏడాది మార్చి 31లోపు బ్యాంకు ఖాతాలకు ఆధార్ కార్డు జత చేయకపోతే లావాదేవీలను వేస్తామని హెచ్చరిస్తున్నాయి.



ఆధార్ ద్వారా మోసాలను పట్టేయవచ్చు

జిల్లాలో జరిగిన సంఘటనలు

● అక్టోబరులో మయూరికూడలి వద్ద ఓ ఉపాధ్యాయుడు పర్స్ పోయింది అందులో డబ్బులు, డ్రైవింగ్ లైసెన్సు, సీ బుక్, ఆధార్ కార్డు పోవడంతో వెంటనే విజయనగరం వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో మీ ఆధార్ కార్డు ఏ బ్యాంకు ఖాతాకు ఇచ్చారో అక్కడకు వెళ్లి సమాచారం తెలియజేయాలని సూచించారు. ● విజయనగరం మండలం జొన్నవలస గ్రామానికి చెందిన ఓ యువకుడి చరవాణికి గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోను వచ్చింది. మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నెంబరు జత చేయాలని తాము బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని తెలపడంతో యువకుడు వెంటనే తన ఆధార్ కార్డు నెంబర్ల వివరాలను చెప్పిన కొన్ని నిమిషాలకు ఆయనబ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.4500లు డెబిట్ అయ్యింది. ● డిసెంబరులో నెలిమర్ల మండలంలో ఓ విశ్రాంత ఉద్యోగికి ఉద్యోగ భవిష్య నిధి నుంచి ఫోన్ చేస్తున్నాం మీ పింఛన్ ఖాతాకు ఈ నెలలో లైఫ్ (జీవన్ ధ్రువీకరణ పత్రం)తో, పాటు మీ ఆధార్ కార్డును కార్యాలయానికి ఇవ్వాలని, ప్రస్తుతం మీ ఆధార్ కార్డు నెంబరు చెప్పి తర్వాత మీ ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాలని చెప్పారు. వెంటనే ఆ వృద్ధుడు ఆధార్ నెంబరు చెప్పాడు. రెండు రోజులు తర్వాత ఏటీఎంకు వెళ్లి డబ్బులు తీస్తే రాకపోవడంతో ఖాతా నిల్వలో డబ్బుల్లేవని తెలియడంతో ఒక్కసారిగా కుంగిపోయాడు. వెంటనే బ్యాంకు అధికారులకు సమాచారం అందించినా ఫలితం లేకుండా పోయింది.

మీకు స్మార్ట్ ఉంటే చాలు: ప్రస్తుతం అధిక శాతం ప్రజలు స్మార్ట్ చరవాణులు వాడుతున్నారు. కంప్యూటర్ లేదా చరవాణిలో యూఐడీఏఐ అధికారిక వైబ్‌సైట్‌కు వెళ్లి వివరాలు తెలుసుకోవచ్చు. హోమ్ పేజీలో ఆధార్ అథంటికేషన్ బటన్‌పై క్లిక్ చేస్తే మరో విండ్ తెరచుకుంటుంది. అక్కడ మన ఆధార్ నంబరు ఆ పక్కనే ఉన్న బాక్సులో సెక్యూరిటీ కోడ్ నమోదు చేయాలి. వెంటనే మనం రిజిస్ట్రేషన్ చేసుకున్న మొబైల్ నెంబరకు ఓటీపీ నంబరు వస్తుంది. ఆ వివరాలను నమోదు చేస్తే మన ఆధార్ కార్డు ఎక్కడెక్కడ, ఎన్ని సార్లు వినియోగించడమైందన్న వివరాలు తెలుస్తాయి. మన కార్డును వేరొకరు దుర్వినియోగం చేసినా తెలిసిపోతుంది. దీంతో మనం అప్రమత్తం కావచ్చు.

హ్యాకింగ్‌కు గురి కాకుండా...

బ్యాంకు ఖాతాలు, ఏటీఎం పిన్ నెంబర్లను హ్యాకింగ్ చేసి నగదు మాయం చేస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఆధార్ నెంబరు కూడా బ్యాంకు ఖాతాలకు అనుసంధానమైనందన ఆధార్ నెంబరు సైతం హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదం లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. యూఐడీఏఐ అధికారిక వైబ్‌సైట్ యూఐడీఏఐ.జీఓవీ.ఇన్ లోకి వెళ్లి ఆధార్ నెంబరు నమోదు చేయడం ద్వారా మన సొమ్ము భద్రమా...? లేదా అన్నది...? తెలుసుకోవచ్చు. ఈసైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంది. ఇది ప్రతి ఒక్కరికీ ఎంతో ఉపయుక్తం కూడా ఉంటుంది.

సాంకేతికత పై అవగాహన

ప్రస్తుత రోజులలో ప్రజలకు సాంకేతికతపై అవగాహన అవసరం. గతంతో పోల్చుకుంటే సాంకేతికతపై చాలా వరకు పట్టు సాధించారు. మనకు కావాల్సిన వివరాలు స్మార్ట్ చరవాణి ఉంటే చాలు ఇట్టే తెలుసుకోవచ్చు. తెలియని వ్యక్తులు వచ్చి వివరాలు అడిగిన, ఫోన్లు చేసి వివరాలు అడిగినా సమాచారం చెప్పకూడదు. **-వి.శ్రీధర్, కొత్తవలస, విజయనగరం.**



బౌలింగ్‌లో సాధన చేస్తున్న దివ్య

నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆ అమ్మాయి క్రీడారత్నమై రాష్ట్ర, జాతీయస్థాయి క్రికెట్‌లో రాణిస్తోంది.అండర్-19 ఆంధ్రా క్రికెట్ మహిళా జట్టులో కీలకపాత్ర పోషిస్తూ అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. చిన్నతనం నుంచి తాను కన్న కలలను సాకారం చేసుకుంటుందామె. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆమె నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

క్రికెట్‌లో గ్రామీణ యువ క్రీడాకారిణి మెరుపులు

'దివ్య'మైన విజయం

డెంకాడ, న్యూస్‌టుడే

డెంకాడ మండలం జొన్నాడ గ్రామానికి చెందిన చిరు వ్యాపారి సారిక సత్యన్నారాయణ, లక్ష్మి దంపతులకు ముగ్గురు సంతానం.వారిలో ఆఖరి అమ్మాయి దివ్యకు చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. మిగతా పిల్లలతో కలిసి సరదాగా క్రికెట్ ఆడేది. టీవీల్లో ప్రసారమయ్యే మ్యాచ్‌లను క్రమం తప్పకుండా చూసేది.ఆమెలో ఉన్న ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు బాగా ప్రోత్సహించారు. జొన్నాడ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సమయంలో అక్కడ పనిచేసిన అప్పటి వ్యాయామ ఉపాధ్యాయుడు గౌరీశంకర్ ప్రోత్సాహంతో జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో దివ్య పాల్గొని ప్రతిభ కనబరిచింది. ఆతర్వాత అండర-16 జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో బౌలింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆమె రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ప్రస్తుతం ఆంధ్రా జట్టు తరపున మ్యాచ్‌లు ఆడుతోంది. పదోతరగతిలోనే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దివ్య ఆ తర్వాత ఇంటర్ తగరపువలసలోని ఓ ప్రయివేట్ కళాశాలలో చదువుతూ పలు మ్యాచ్‌లు ఆడింది.ప్రస్తుతం విజయనగరంలోని మహారాజా మహిళా కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. జాతీయ విశ్వవిద్యాలయాల క్రీడాపోటీల్లో సౌత్‌జోన్ తరపున గత రెండేళ్ల నుంచి ఆడుతోంది. గతేడాది నవంబరులో బెంగళూరులో నిర్వహించిన విశ్వవిద్యాలయం స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపింది. ప్రస్తుతం గుంటూరులో జరిగిన అండర్-19 టీ-20 మ్యాచ్‌లో కీలకంగా వ్యవహరించింది.

ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులు: దివ్యను కుటుంబ సభ్యులు బాగా ప్రోత్సహిస్తున్నారు. తల్లిదండ్రులు జొన్నాడ కూడలిలో మిఠాయి దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. .రెక్కాడితే్‌గానీ పూటగడవని పరిస్థితి వారిది. అయినప్పటికీ కుమార్తె ఇష్టాన్ని కాదనలేక కష్టాల్లో కూడా మరింత ప్రోత్సాహం అందిస్తున్నారు. ఆమె సోదరుడు ప్రసాద్ సైతం చదువు మానేసి మిఠాయి దుకాణంలోనే పనిచేస్తున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దివ్యకు నెలకు రూ.4వేలు ప్రోత్సాహకం ఇవ్వడంతో దీన్ని సక్రమంగా వినియోగించుకుంటూ ముందుకు సాగుతోందామె.

భారత్ తరఫున ఆడాలన్నదే ధ్యేయం: భవిష్యత్తులో భారత్ తరపున ఆడాలనే కోరిక ఉంది. అందుకు ఇప్పటి నుంచే కష్టపడుతున్నాను. తల్లిదండ్రులు ప్రోత్సాహంతోనే ఈస్థాయికి రాగలిగాను. పాఠశాల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుడు గౌరీశంకర్ బాగా ప్రోత్సహించారు. అండర్-16, అండర్-19 రాష్ట్రస్థాయి జట్టు తరపున చాలా మ్యాచ్‌లు ఆడాను.క్రికెట్ సంఘం అధికారులు ఎంతగానో ప్రోత్సహిస్తున్నారు. **-సారిక దివ్య, క్రికెట్ క్రీడాకారిణి, జొన్నాడ**



అండర్ -19 జట్టు సభ్యులతో దివ్య (వృత్తంలో)

శభాష్ అనేలా..

నృత్యకళలలో ప్రత్యేకత చాటుకుంటూ...

కళల పరంగా, కళాకారులకు ప్రోత్సాహంలో భాగంగా సాలూరుకు ప్రత్యేకత ఉంది. సంగీతం విషయంలోను ముఖ్య స్థానం దక్కించుకుంది. అదే ఒరవడిలో నాట్యకళలో గుర్తింపు సాధించేలా సాలూరు నృత్యకళాకారులు కృషిచేస్తున్నారు. ఇప్పటికే జాతీయస్థాయిలో ఖ్యాతిని ఇనుమడింపజేశారు. నృత్య ప్రదర్శనలో తమదైన ప్రత్యేక ముద్రవేసుకుంటు ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నారు. సాలూరు పట్టణం ఆర్యవైశ్య ధర్మశాలలో ప్రతి వారం రెండురోజులు పాటు నృత్యశిక్షణ తరగతులు నిర్వహిస్తు నృత్య కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. గిన్నిస్‌బుక్ రికార్డులో స్థానం దక్కించుకున్న సిలికాన్ ఆంధ్ర సామూహిక నృత్య ప్రదర్శనలో జిల్లాకు చెందిన పలువురు కళాకారులను ఇక్కడి వారిని భాగస్వాములను చేశారు.




నృత్య ప్రదర్శనలో సాలూరు నాట్యకళాకారిణులు

సాలూరు, న్యూస్‌టుడే

జిల్లాకు చెందిన నృత్యకళాకారులలో మణిదీపంగా రవికుమార్ నిలిచారు. ఆయన వ్యవసాయకుటుంబానికి చెందిన రాంబాబు, పైడితల్లిల కుమారుడు. మద్రాసుకు చెందిన భరత నాట్య గురువులు రామూర్తి వద్ద నృత్యశిక్షణ పొందారు. సంగీత ధర్మకులు కె.ఎస్.చంద్రశేఖర్ వద్ద సంగీతంలో శిక్షణ పొందారు. నృత్యం, సంగీం, సాహిత్యం, చిత్రలేఖనం, ఆహార్యం వంటి కళల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నాదానీరాజనం, స్పిరిట్ ఆఫ్ యూనిటీ కన్సర్ట్స్, సిలికానాంధ్ర అంతర్జాతీయ నృత్తోత్సవాలు వంటి కార్యక్రమాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. దేశ, విదేశాలలో పలు ప్రదర్శనలిచ్చారు. అబుదాబిలో డాక్టర్ ఎస్.కె.సేటీ చేతులమీదుగా గౌరవ పురస్కారం పొందారు. నాట్యశ్రీ, కళాతపస్వీ, నృత్యరత్న వంటి బిరుదులతో పురస్కారాలెన్నో అందుకున్నారు. రవికుమార్ వారి బృందం పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వంటి నృత్యప్రదర్శనలు ప్రత్యేక గుర్తింపు పొందాయి. తనవలే పలువుర్ని నృత్యకళలో తయారుచేయాలని ఆయన సంకల్పించి, నృత్యకళను అభివృద్ధి చేయాలని సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, పెందుర్తిలలో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తు నృత్యకళను అభివృద్ధిపథంలో నడిచేలా చేస్తున్నారు.

● ఖ్యాతికెక్కిన నాట్యమయూరీలు: ● తట్టికోటవీధికి చెందిన మండవిల్లి మురళీ, అరుణల కుమార్తె మండవిల్లి మౌనిక రవికుమార్ వద్ద శిక్షణ పొందారు. దేశంలో పలు రాష్ట్రాలలోను, రాష్ట్రంలోని పలు ప్రదేశాలలోనూ 7 వందలకు పైగానే నృత్య ప్రదర్శనలు ఇచ్చి నాట్యకళలో ప్రత్యేక స్థానం దక్కించుకున్నారు. సిలికాన్ ఆంధ్ర సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శనలో మూడు దఫాలు పాల్గొని గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డుసాధనలో భాగస్వామ్యురాలిగా నిలిచారు. నృత్యకళాకారిణిగా అనేక పురస్కారాలు, అవార్డులు సాధించారు. ● స్థానిక మెయిన్‌రోడ్డుకు చెంది కోలగట్లగోపి కుమార్తె కోలగట్ల లక్ష్మీ పవిత్ర ఇప్పటివరకు 3 వందలకు పైగానే నృత్యప్రదర్శనలు ఇచ్చి సాలూరు ఖ్యాతిని ఇనుమడింపజేసింది. అంతర్జాతీయ సామూహిక కూచిపూడి నృత్యప్రదర్శనలో రెండు దఫాలు పాల్గొని గిన్నిస్ రికార్డులో భాగస్వామి అయ్యారు. లక్ష్మీపవిత్ర కూడా పలు అవార్డులు, బహుమతులు సాధించారు.● సాలూరుకు చెందిన కోట దేవిశ్రీ, డింపుల్, బుడ్డెపు పవిత్ర తదితర మరో 20 మంది వరకు నృత్య కళలో ప్రావీణ్యం సాధించి ముందుకు సాగుతున్నారు. వీరుకూడా దేశంలోని పలు రాష్ట్రాలలోను, రాష్ట్రంలోని పలు పట్టణాలలోనూ నృత్య ప్రదర్శనలు ప్రదర్శిస్తు ముందుకు సాగుతున్నారు. రవికుమార్ వద్ద నృత్యకళలో శిక్షణ కొనసాగిస్తున్నారు.

నృత్యకళాప్రగతికి కృషి: విజయనగరం జిల్లా వివిధ కళలకు ప్రాతినిథ్యం వహించినదిగా పేరుపొందింది. నృత్యకళలో కూడా ప్రగతి సాధించేలా కృషిచేస్తున్నాను. నృత్యకళపై ఆసక్తిగల వారికి నృత్యశిక్షణ ఇస్తున్నాం. నృత్యం ఒకరకంగా వ్యాయమం వంటిదే, దీనివల్ల ఆరోగ్యం సమకూరుతుంది. ఆధ్యాత్మికత, విజ్ఞానపరంగా పురోగతి సాధిస్తారు నేర్చుకుంటే. అభినయం అలవడుతుంది. నృత్య శిక్షణ వల్ల అనేక లాభాలున్నాయి. ఆసక్తి ఉన్నవారెవరు వచ్చినా... వారికి తర్ఫీదునిచ్చి ప్రగతిపథంలో దూసుకువెళ్లేలా చేస్తాం.



- ఎల్, రవికుమార్, నృత్యశిక్షకుడు, సాలూరు.

కిటికీలే మార్గాలు...!



బస్సు ఎక్కే క్రమంలో యువకుల సర్కస్ ఫీట్లు

'ఆర్టీసీ ప్రయాణం సురక్షితం..సుఖవంతం' అంటూ ప్రయాణికులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు ఆ శాఖ ఉన్నాతాధికారులు..! కానీ జిల్లాలోని బొబ్బిలి ఆర్టీసీ ప్రాంగణంలో ప్రయాణికులు నిత్యం పడే పాట్లు చూస్తే మాత్రం ప్రగతి రథ చక్రాల ప్రయాణం 'సురక్షితమా..శిక్షితమా' అర్థం కానీ పరిస్థితులు ఉన్నాయి. ఉదయం, సాయంత్రాల్లో బొబ్బిలి నుంచి విజయనగరం, పార్వతీపురం వైపు వెళ్లే ప్రయాణికులతో 'కాంప్లెక్సు' మొత్తం రద్దీగా ఉంటుంది. బస్సు పరిమితికి మించి నాలు గైదు రెట్లు ఉండే ప్రయాణికులు సీటు కోసం పడే తిప్పలు వర్ణణాతీతం..ప్రధాన ద్వారం నుంచి బస్సు ఎక్కాల్సిన యువకులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారు. చిన్నవిగా, ప్రమాదకరంగా ఉండే బస్సు అద్దాలగుండా లోపలికి ప్రవేశిస్తున్నారు.పదుల సంఖ్యలో ఉండే వారంతా ఫుట్‌బోర్డుపై గాలిలో తేలుతూ..రన్నింగ్‌లో ఉన్న బస్సు ఎక్కే ప్రయత్నం చేస్తున్నారు. తద్వారా ప్రమాదాలబారినపడి బంగారు భవిష్యత్తుల్ని 'రోడ్డు'పాలు చేసుకుంటున్నారు. దీంతో ఆర్టీసీ ప్రయాణం అంటేనే అదో 'పెద్ద శిక్ష'గా ఇక్కడి ప్రయాణికులు భావిస్తుంటే..రద్దీకి అనుగుణంగా తమ సేవలను అందించాల్సిన అధికారులేమో 'పట్టనట్లు' వ్యవహరిస్తున్నారని మహిళలు, వృద్ధులు ఆవేదన చెందుతున్నారు.

-ఈనాడు, విజయనగరం



బస్సు వచ్చే సమయాల్లో బొబ్బిలి బస్టాండ్‌లో ఇదీ పరిస్థితి



ప్రమాదకరంగా ఫుట్‌పాత్‌పై గాలిలో తేలుతూ విద్యార్థుల ప్రయాణం



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్ఠంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూధన్
సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్


5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్

6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
డి) పై ముగ్గురూ



8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)
ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
ఎ) 10.93% బి) 12.93%
సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కా) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
ఎ) ముంబయి బి) బెంగళూరు
సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
ఎ) 12.73% బి) 16.73%
సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
ఎ) దిల్లీ బి) బెంగళూరు
సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్టీలకు రూ. 50 వేలు, ఎస్సీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has



other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.

'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, <u>but</u> he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of <u>no more</u> than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

దాడులను అరికట్టండి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: జిల్లాలో దళితులపై పెరుగుతున్న దాడులను అరికట్టాలని జిల్లా దళిత చైతన్య సేవా సంఘం అధ్యక్షులు సోము మురళీమోహనరావు శనివారం ఎస్పీ పాలరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో ఇంట్లో నిద్రిస్తున్న మూగ యువతిపై కొలుసు పైడిరాజు ఆత్యాచారానికి యత్నించడంతో పాటు ఆమె తండ్రిని దాడి చేసిన సంఘటనపై ఎవరూ స్పందించడం లేదని తెలిపారు. డెంకాడ మండలం మోదవలస గ్రామంలో జన్మభూమి సభలో అర్జీలు రాస్తున్న దళితునిపై దాడి చేసి కొట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. మోదవలస గ్రామానికి చెందిన బాధిత దళితున్ని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అర్జి శివప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి కొమ్ము సోములు తదితరులు గ్రామానికి వెళ్లి పరామర్శించారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేసిన 'మార్పు'

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సంక్షేమానికి మార్పు బాలకృష్ణ ఎంతో కృషి చేశారని ఏపీటీఫ్ (1938) జిల్లా అధ్యక్షులు డి.ఈశ్వరరావు తెలిపారు. శనివారం తోటపాలెంలోని సంఘ భవనంలో బాలకృష్ణ ఐదో వర్ధంతిని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు సీహెచ్.మూర్తి, పైడిరాజు, చిన సత్యనారాయణ, ఎ.అప్పలరాజు, వై. మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.



మార్పు బాలకృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయు సంఘ నాయకులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 01:30, సా.06:30, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవి (ఉ.09:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ౦, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360 ౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ **మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360౦, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం,** 01-00 ఈటీవీ 360౦, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ **ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360౦, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

ఉదయం: 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

ఉదయం: 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

ఉదయం: 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

ఉదయం: 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

ఉదయం: 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, **సాయంత్రం:** 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నాక్స్: ది గ్రేటర్ గుడ్.

ఉదయం: 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హాజెల్, 11-08 ప్రెడేటర్.

ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. పూత, పిందె దశల్లో కందిలో చేపట్టాల్సిన సస్యరక్షణ
2. నువ్వులో ఎరువులు, నీటి యాజమాన్యం
3. జీరోటిల్లేజ్ విధానంలో మొక్కజొన్న సాగు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



నీలి ఆకుపచ్చ నాచు వాడటం వల్ల లాభాలు: 30 శాతం వరకు నత్రజని రసాయన ఎరువును ఆదా చేసుకోవచ్చు. నత్రజనిని పొలం లోనే సులభంగా ఉత్పత్తి చేసుకోవచ్చు. నేల స్వభావాన్ని అభివృద్ధి పరుస్తుంది. ఎండలో ఆరబెట్టి చాలా కాలం వరకు నిల్వ ఉంచుకోవచ్చు. తక్కువ ఖర్చుతో వాడదగిన ఎరువు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

మల్లెలో అధిక దిగుబడికి చర్యలు

మల్లె పూలలో నాణ్యమైన దిగుబడి రావాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానశాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు వేంపల్లి లక్షిరెడ్డి సూచించారు.

కొమ్మ కత్తిరింపులు: పూలు పూసే రెమ్మల (కొమ్మలు)ను ఎక్కువ సంఖ్యలో పొందేందుకు, తద్వారా అధిక పూల దిగుబడి పొందేందుకు కొమ్మల కత్తిరింపులు తప్పక చేయాలి. కత్తిరింపులు చేసే ముందు మల్లె తోటలకు నవంబరు నుంచి నీరు పారించకుండా మొక్కలను నీటిఎద్దడికి గురి చేసి, వాడబెట్టి ఆకులు రాలే విధంగా చేయాలి. లీటరు నీటికి 3 గ్రాముల పెంటాక్లోరిఫినాల్ లేదా 3 గ్రాములు పొటాషియం అయొడైడ్ మొక్కలపై పిచికారి చేస్తే ఆకులు రాలతాయి. జనవరి మొదటి పక్షం నుంచి ఐదేళ్ల వయస్సు లోపు ఉన్న మల్లె తోటల్లో కొమ్మలను భూమి నుంచి రెండు అడుగులు ఉంచి మిగిలిన భాగాన్ని కత్తిరించాలి.



తవ్వకాలు: కొమ్మల కత్తిరింపులు చేసిన తరువాత తేలికపాటి తడినిచ్చి నేల మెత్తబడేలా చేయాలి. భూమి ఆరిన తరువాత మొక్కల చుట్టూ 30 సెం.మీ. వదిలి నేలను 15 సెం.మీ. లోతుకు తవ్వి వారం రోజులు ఎండనివ్వాలి. తేలిక తడి ఇచ్చి తేమ ఆరిన వెంటనే చెట్ల వరుసల మధ్యలో దున్ని కూడా కలుపు పోయేటట్లు చేయవచ్చు. పూలు పూసినప్పటి నుంచి పూల కోతలు ముగింపు వరకు కనీసం నాలుగైదుసార్లు తవ్వకాలు చేయాలి.

ఎరువులు: అవసరాన్ని మించి ఎరువులు ముఖ్యంగా నత్రజని ఎరువులు వేస్తే శాఖీయ పెరుగుదల ఎక్కువై పూల దిగుబడి తగ్గుతుంది. కత్తిరింపులు చేసిన తరువాత చేసే మొదటి తవ్వకం అయ్యాక వారం రోజులకు ఒక్కో చెట్టుకు 10కిలోల పశువులఎరువు, 500 గ్రాములు వేప లేదా ఆముదం పిండి, 200 గ్రాములు అమ్మోనియంసల్ఫేట్, 200 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 75 గ్రాములు మ్యూరేట్‌ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో మూసి వెంటనే నీటి తడివ్వాలి. ఒక దఫా పూసిన పూలను 10 రోజుల వరకు కోయాల్సి ఉంటుంది. ఇలా కోయడం పూర్తయిన తరువాత 10 రోజులు నీరు పారించకుండా కొద్దిగా వాడబెట్టి, తవ్వి చెట్టుకు 100 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 100గ్రా. అమ్మోనియంసల్ఫేట్, 50 గ్రాములు మ్యూరేట్ ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో కప్పి నీరు పారించాలి. ఈ విధంగా పూత దిగుబడి ఆగిపోయే లోపల నాలుగుసార్లు రసాయన ఎరువులు వేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?
   ఎ) అల్లూవియల్ సమూహం
   బి) లాటరైట్ సమూహం
   సి) చెర్నోజెమ్ సమూహం
   డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి
2. క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?
   ఎ) అరటి బి) కనకాంబరం
   సి) ద్రాక్ష - కార్నేషన్
   డి) మామిడి, పనస, సపోట
3. తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?
   ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు
4. ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?
   ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో
   సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు
   డి) ఏప్రిల్ మాసం
5. రబీ లేదా వేసవి పంటగా కృష్ణా – గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?
   ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి
6. కందలో పక్వదశను గుర్తించడం ఎలా?
   ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి
   సి) ప్రక్క కొమ్మలు వస్తాయి
   డి) ఆకులు తెల్లగా మారిపోతాయి
7. ఖరీఫ్‌సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైనసమయం ఏది?
   ఎ) మే-జూన్ మొదటి వారము
   బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు
   సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు
8. కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి –4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ –632) అనునవి ఏ పంట రకాలు?
   ఎ) సంకర వరి బి) సంకర పత్తి
   సి) గోగు డి) జనుము

సమాధానాలు:
1) సి 2) సి 3) ఎ 4) డి 5) ఎ 6) ఎ 7) సి 8) డి

–కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

EENADU THE WAY CLASSIFIEDS

కొత్తవలస – L.కోట మధ్యలో గంగుబూడి గ్రామం రోడ్డు ఫేసింగ్ వెంచర్‌నందు 147 గజముల W/S కార్నర్ బిట్ అర్జెంటుగా అమ్మకం. 40x33 గII 3,500/- ✆ 8977706425.

VZM, ఉడా వెంచర్ 18 నెలలు @ 4500/- భోగాపురం హైవే ఆనుకొని @ 8000/- బీచ్‌లో రిసార్ట్స్ SBI లోన్‌తో ఇళ్ళ స్థలాలు అమ్మకమునకు కలవు. సంప్రదించండి. 7799334841, 7997911911.

VZM కి అతిచేరువలో న్యూబైపాస్‌కి దగ్గరలో ప్రముఖ యూనివర్సిటికి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గII ఇంటి స్థలం కేవలం 2.20 లక్షలు (ఫిక్స్‌డ్ రేట్) స్పాట్ రిజిస్ట్రేషన్. 9494518797 / 8501093538.

విజయనగరం to భోగాపురం ఎయిర్‌పోర్టు రోడ్ డెంకాడ దగ్గర ఉడా లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ మరియు ఇన్‌స్టాల్‌మెంట్ కలదు. గజం : 6000 ✆ 9666505009.

VZM గంటస్థంభంకి 2 KMలో ఉడా ప్లాట్లు @5200/- & రామాయణం టెంపుల్ రోడ్/ జమ్ము జంII/ గొట్లాం & ఆనందపురం/ కొత్తవలస @ 4000/- & భీమిలి ఉడా ప్లాట్లు లోన్స్‌తో స్పాII రిII ✆ 9247457590.

VZM టౌన్ వి.టి.అగ్రహారం ఆనుకొని బియ్యాలపేట పంచాయతీ ఉడా లే-అవుట్ ప్రక్కన ప్లాట్ నెం. 57, 183.33 చుII గII (30x55) నార్త్ ఫేసింగ్‌తో అమ్మకానికి కలదు. Cont: 9908089529.

విశాఖ అరకురోడ్డు బొద్దంకు అతి దగ్గర్లో అన్ని సదుపాయాలతో 100 గII కేవలం 1 లక్ష రూపాయలకే లభించును. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 73960 51444.

రూ. 3.5 లక్షలకే శ్రీగంధం మొక్కలతో కూడిన ప్లాటు
అరకు వేలీ దగ్గర
ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక ఆఫర్
కలిదిండి గ్రూప్ శాండల్ కౌంటి
88860 88852

COMMERCIAL SPACE FOR SALE

Commercial Property Suitable for Hotles & Service Apartment Opp: Maddilapalem Bus Depo Visakhapatnam. ✆ 93931 00999, 93467 74849.

SHOP FOR SALE

బాలాజీ మార్కెట్ దగ్గర 5 Commercial Shops Salesకి కలవు 7207188855, 9542862799.


LEASE / RENT

RENT / LEASE
1010x4 = 4040 Sft (4 shops)
SUITABLE for
BANKS / OFFICES /SHOPS
At: SRIVENKATESWARA CLOTH COMPLEX,
Beside BALAJI MARKET,
CANTONMENT, VIZIANAGARAM
✆ 9246674917
9866827296 / 9948885666

కమర్షియల్ 1150 చుIIగII స్థలం మహారాణిపేట BSNL క్వార్టర్స్ ప్రక్కన వైజాగ్. Built to Suit పద్ధతిలో Rent/ Leaseగానీ ఇవ్వబడును. ✆ 9441944663.

WANTED

విజయనగరం సిటీలో డెవలప్‌మెంట్/ సేల్/ కన్‌స్ట్రక్షన్‌కు అనుకూలమైన 300 గIIల నుండి 600 గII సైట్ కావలెను. ✆ 8639982911, 9885166989.



విజయనగరం, గాజులరేగలో 35 ft x 60 ft సైజుగల గొడౌన్, (కొత్తది) అద్దెకు కలదు. Con: 8919448551.

COMMERCIAL

VZM 100 Ft రింగ్‌రోడ్‌లో సన్‌స్కూల్ పడమర ప్రక్క కొత్తగా నిర్మిస్తున్న మూడు అంతస్తుల భవనంలో 1వ ఫ్లోర్, 2వ ఫ్లోర్ హాస్పిటల్‌కు/ ఆఫీసులకు/ షాపులకు అద్దెకు ఇవ్వబడును. Each Floor 1800 Sft. సంప్రదించండి. సెల్: 9441070368.



Req 50 (Nos) Promoters Q.10th Salary 12000+Take Home, Supervisors-2 Salary 17,500/- +Daily 120/- (TA+DA) Age (22-35 Yrs) for PPMS Pvt Ltd. Work Location: Vizianagaram Town, Kothavalasa, L. Kota, S.Kota Bhogapuram, Jami ✆ 9618894638/ 9966280202

Waiters Male/ Female Delivery Boys to work at Madhurawada Restaurant, Vizag. Free Food, Room, Good Salary. ✆ 93461 22991.

Wanted for Peram: TC-5 Front Off-3, AGM's-10, Off. Admn-15, GM's-5 Teamheads-5 (Work from Home also) Off.Boys. ✆ 9573321005, 9154144919.

Walk-in-on 7, 8, 9 for ITI, Diploma, 12K Str. & Lady CRM Post-Eng or Hindi must 20K Str. for JB Your Start. ✆ 8179071369.

Tele calling and front office Executives required in Vizianagaram, Bobbili, Parvathipuram salary upto 10,000/- 7288933277.

Wanted Experienced Teachers to Teach Pre Primary & Primary Classes (EM) Eng & Maths. Cont: 9346195506.

విజయనగరం, సిమెంట్ హోల్‌సేల్ డీలర్ వద్ద పనిచేయుటకు ఇంటర్ పాస్ అయిన ఆఫీసు క్లర్క్ కావలెను. పేర్లవారి జంక్షన్, నియర్ SKP టెంపుల్, VZM. Cell: 7036092166.

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పుII 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పుII 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సంIIలు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

వృద్ధాశ్రంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

ఆయా, వార్డ్‌బాయ్స్, ANM & GNMలు హైదరాబాద్‌లో గల అభయ ఓల్డేజ్ హోంలో పనిచేయుటకు కావలెను. జీII 8 వేల నుండి. + భోజనం+ వసతి 9391771029/ 9603571029

కార్గో సర్వీసెస్‌లో పనిచేయుటకు లోడర్స్, టెల్లర్స్, ప్యాకింగ్ బాయిస్, సెక్షన్ సూపర్‌వైజర్స్ (స్త్రీ/పు) కావలెను. జీతం: రూ. 14000 - 19000/- Age: 18-35 లోపు. ✆ 95423 73962, 95423 27384.

అర్జెంట్‌గా అనుభవం కలిగిన Tipper Driverలు కావలెను మరియు Model LPK 2518 Tipper Enggagesకు కావలెను. age limit-below 50 years. Ph: No: 8186840554.

ప్రముఖ కంపెనీలో మంచి అవకాశం కలదు. Q: Any. Age: 19+ పార్ట్/ఫుల్ టైం అవకాశం. ★ అపాయింట్‌మెంట్ కొరకు సంప్రII ✆ 91824 23862.

SC, ST, BC, మైనారిటీ నిరుద్యోగులకు ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీషు నేర్పించి ఉద్యోగ అవకాశం కలదు. ఉచితంగా హాస్టల్ 7702855999, 7382766511.

Hotel Maruthi A/c కోట జంక్షన్‌లో పనిచేయుటకు, సూపర్‌వైజర్స్, బోయ్స్, కటింగ్ మాష్టర్ కావలెను. అనుభవం తప్పనిసరి మంచి జీతం ఇవ్వబడును సంII 08922-227345, 9492072999.

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

ఎయిర్‌టెల్ DTS సర్వీస్ ఆఫీసు నందు పనిచేయుటకు టెలీకాలర్స్ స్త్రీలు కావలెను. జీతం 5 to 7 వేలు. ఇంటర్ పాస్, చిన్నవీధి, విజయా బ్యాంకు ఎదురుగా, VZM. 9100011148, 7093003614.

నర్సులు కావలెను. హైద్రాబాదుకు దగ్గర్లోని అందమైన వృద్ధాశ్రమానికి ANM (8వేలు), GNM (10 వేలు), BSC (13 వేలు) కావలెను. వసతి, భోజనం ఉచితం రిటైర్డ్ నర్సులు కూడా సంప్ర: ✆ 9010922214.

ఇంటిలో ఉండి ఇంటి, వంటపని చేయుటకు ఏబాదరబందీలేని సుమారు 40 సంIIలు వయస్సు ఆడపనిమనిషి కావలెను. జీతం+ఉచిత వసతి కల్పించబడును. Cont: 9848164188.

"Pioneers" ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో పనిచేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10+2. జీ: 8K to 12K ✆ 7095285600 / 9010832600.

ప్రవేటు బ్యాంకు, ఫైనాన్స్ కంIIలలో పనిచేయుటకు 10th to MBA అటెండర్స్, క్యాషియర్స్, P.O., ABM, BM, సిస్టమ్ ఆపరేII, ఫీల్డ్‌స్టాఫ్. జీII: 12K to 35K for న్యూ ఫెయిర్ లింక్ మ్యాన్‌పవర్ సప్లై & కన్సల్టెన్సీ. ✆ 7032226195 / 8885494368.

MNC ఫార్మలేషన్ ఫార్మ కంIIలలో పనిచేయుటకు B.Sc., M.Sc., బి. ఫార్మ, M.ఫార్మసి (Q.C., Q.A., R & D, AR & D, ప్రొడక్షన్) సూపర్‌వైజర్స్, ఫైర్ & సేఫ్టీ, హెల్పర్స్ (ఫుడ్ + వసతి) జీ: 10K to 30K for న్యూఫెయిర్ లింక్ మ్యాన్‌పవర్ సప్లై & కన్సల్టెన్సీ. ✆ 8885494368 / 7036139196.

పవర్‌ప్లాంట్స్ కన్‌స్ట్రక్షన్ కంIIలలో పనిచేయుటకు ఐటిఐ, డిప్లమో, బి.టెక్ (ఆల్ ట్రేడ్స్) ఫైర్ & సేఫ్టీ, సూపర్‌వైజర్స్, MBA (Fin. & HR) (ఫుడ్+వసతి) జీ: 15K to 30K for న్యూ ఫెయిర్ లింక్ మ్యాన్‌పవర్ సప్లై & కన్సల్టెన్సీ. ✆ 7036139196, 7032226195.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సంIIలు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

బెంగుళూరులో మాతో ఉండి ఇంటిపని మరియు చంటిపాపను చూసుకొనుటకు ఆడమనిషి వయసు 35 సంII పైన కావలెను. ✆ 9393100457.

సమతా హిందీ ప్రచారవిభాగ్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో DHOగా చేయుటకు ఇంటర్ ఆపైన అభ్యర్థులు 73826 44910కు SMS/ samatahindi.web plus.net ఆన్‌లైన్‌లో అప్లై చేయగలరు. జీ: 9 వేలు+.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడివార్డెన్, లేడికుక్, వాచ్‌మెన్ ఫ్యామిలి కావాలి. ఏజ్: 35సంIIలోపు. భోజనం + వసతి సౌకర్యం. ఆసక్తిగలవారు మాత్రమే సంప్ర: ✆ 7893218380

నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. విద్యార్హత: ఇంటర్, డిగ్రీ, డిప్లొమో. Cont: అనుదీప్ ఫౌండేషన్ #8-27-9, సెంట్రల్‌బ్యాంకు వెనుక, తోటపాలెం VZM. 7995554327.

సోలార్ కంపెనీలో పనిచేయుటకు యువకులు కావలెను. ఎలక్ట్రికల్, ప్లంబింగ్, మేస్త్రి, హెల్పర్‌లు కావలెను. నెలకు 5000/- జీతం. Training ఇవ్వబడును. 7993836424.

VZM టౌన్‌లో Online Iteams Delevery చేయుటకు యువకులు కావలెను. (కమీషన్ పద్ధతి) Cont: 9550270862.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388



కాశీయాత్ర * 4/3/18 * 10 రోII * 9 క్షేII * పూరి * కోణార్క్ *గయ *ప్రయాగ * అయోధ్య * నైమిశారణ్యం * కోల్‌కత్తా * భువనేశ్వరి ట్రావెల్స్, విశాఖ. * 98496 56525/ 81215 56525.

వాటర్‌ఫాల్స్– జగదల్‌పూర్ యాత్ర *15/1/18 * 3 రోII * 8 క్షేII * దంతేశ్వరి * మ్యూజియం *గుప్తేశ్వర్ * బాలాజీమందిర్ * జైపూర్ * రైలులో * భువనేశ్వరి ట్రావెల్స్ విశాఖ- 1 * 98496 56525/ 81215 56525.

13రోII నేపాల్ ముక్తినాథ్ యాత్ర:- కాశీ, లుంబిని, జనక్‌పూర్, పోక్రా, పశుపతినాథ్: రైల్లో యాత్ర తేది: 11-3-2018 మనిషి ఒక్కరికి: 19,999/- Sreeman Travels, VSP. ✆ 9949386768, 7989815744.

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారాII 20/2 & 6/3 దివ్యదేశII 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

15రోII నవజ్యోతిర్లింగాల యాత్ర:- బైద్యనాథ్‌ధామ్, కాశీ, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, సోమేశ్వర్, భీమశంకర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, ద్వారక, ముంబై, నాశిక్, పంచవటి, షిరిడి, శనిశింగనాపూర్, ఔరంగాబాద్, రైల్లో యాత్ర తేది: 25-2-18, మనిషి ఒక్కరికి 19,999, Shree Rajesh Travels, VSP. ✆ 9347559136, 9963186928.

9రోII రామేశ్వరం– కేరళయాత్ర:- తంజావూర్, జంబుకేశ్వరం, మధురై, కన్యాకుమారి, గురువాయూర్, త్రివేంద్రం (పువ్వర్ బ్యాక్ వాటర్స్), కాలడి, అదిరిపల్లె వాటర్ ఫాల్స్ రైల్లో యాత్ర:- తేది 16-2-2018. మనిషి ఒక్కరికి 11999/- Shree Rajesh Travels, VSP. ✆ 9347559136, 9963186928.

కాశీయాత్ర 4/3 నుండి 10 రోII పూరి కొణార్క్ గయ, ప్రయాగ అయోధ్య, నైమిశారణ్యం కోల్‌కత్తా శ్రీభువనేశ్వరి ట్రావెల్స్, విశాఖ. ✆ 9849656525/ 8121556525.

ఛార్‌ధామ్‌యాత్ర: 2/5 నుండి 17 రోII హరిద్వార్ ఋషికేష్ గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్, బ్రహ్మకపాలం. ఢిల్లీ మధుర ఆగ్రా శ్రీభువనేశ్వరి ట్రావెల్స్, విశాఖ. ✆ 9849656525/ 8121556525.

నేపాల్‌యాత్ర: 26/3 14రోII పశుపతినాథ్, ముక్తినాథ్, మనోకామ్న లుంబిని పోక్రా జనక్‌పురి ఖాట్మాండ్ భైరవ. భువనేశ్వరి ట్రావెల్స్. ✆ 9849656525/ 8121556525.

గౌహతి–డార్జిలింగ్, గ్యాంగ్‌టక్ టూర్- 18/3- 11రోII టైగర్‌హిల్స్- కామాఖ్య శక్తిపీఠం- బ్రహ్మపుత్రనది- బాబామందిర్- 7&5 పాయింట్స్- శ్రీభువనేశ్వరి ట్రావెల్స్. ✆ 9849656525/ 8121556525.

పంచభూతలింగాలు– శబరిమల యాత్ర *12/4 *11 రోII * గురువాయూర్ * కాలది * త్రివేంద్రం * మున్నార్ *టేకిడి * చిదంబరం *అరుణాచలం *కంచి *జంబుకేశ్వరం *కాళహస్తి *శ్రీరంగం *శ్రీభువనేశ్వరి ట్రావెల్స్ *9849656525/ 8121556525.

సంపూర్ణయాత్ర *కాశీ నుండి రామేశ్వరం నుండి కాశీ * 22/2 *17 రోII *శ్రీరంగం *ప్రయాగ *త్రివేంద్రం *మధురై *కన్యాకుమారి *వింద్యాచలం *శ్రీభువనేశ్వరి ట్రావెల్స్, విశాఖ. * 9849656525/ 8121556525.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సీపీఎస్ రద్దుకు ఐక్య ఉద్యమం


మాట్లాడుతున్న పింఛను సాధన సమితి అధ్యక్షుడు సంగమేశ్వరరావు

సాలూరు, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ధైర్యంగా జీవించాలంటే ఓపీఎస్ విధానం అవసరమని పింఛన్ సాధనసమితి అధ్యక్షుడు సంగమేశ్వరరావు అన్నారు. శనివారం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానంపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలంటూ కేంద్రం స్పష్టం చేసినందున, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునేలా పోరాటం చేయాలన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడితే దీన్ని సాధించుకోగలమని అన్నారు. సీపీఎస్ విధానం రద్దుకోసం సీపీఎస్ ఉద్యోగులతో పాటు, ఓపీఎస్ ఉద్యోగులు ఐక్యంగా పోరాటం సాగించాలన్నారు. ఈనెల 9న తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ సాధన సమితి ఉపాధ్యక్షుడు ఇండిపూరి గున్నరాజు, ప్రతినిధులు సింహాచలం, ముక్తీశ్వర పాణిగ్రహి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'దళితులపై దాడి అమానుషం'


దళితులతో మాట్లాడుతున్న సీపీఎం, సీపీఐ నాయకులు

మోదవలస(డెంకాడ), న్యూస్‌టుడే: డెంకాడ మండలంలోని మోదవలస గ్రామంలో దళితులపై దాడులు చేయడం అమానుషమని సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు తమ్మినేని సూర్యనారాయణ, పి.కామేశ్వరరావు అన్నారు. శనివారం ఆగ్రామంలో బాధితులను వామపక్ష నేతలు పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఈ దాడుల వెనుక అధికార భాజపా, తెదేపా నేతలు ఉండడం బట్టి వారికి దళితుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో తెలుస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే తనయుని ఆడగాలు హద్దుమీరుతున్నాయన్నారు. ఇటీవల కొవ్వాడలో దళితుల భూములపై వారికే హక్కు ఉందని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా. . 300 మంది పోలీసులతో ఉత్కంఠ వాతావరణం సృష్టించారన్నారు. ఇప్పుడు మోదవలసలో జన్మభూమి సాక్షిగా సమస్యలను చెప్పుకోవడానికి దళితులు వస్తే రౌడీలతో దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇంతవరకు పోలీసులు దోషులపై చర్యలు తీసుకోకపోవడం , దళితులకు సరైన రక్షణ కల్పించకపోవడం వెనుక అధికార పార్టీ నేతల హస్తం ఉందన్నారు. వెంటనే దోషులను అరెస్టు చేసి ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్రావు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆలోచనలు దోహదం


మాట్లాడుతున్న స్వామినాయుడు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయం అభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆలోచనలు దోహదపడుతున్నాయని జేఎన్‌టీయూ విజయనగరం ప్రాంగణం ఉప ప్రధానాచార్యులు జి.స్వామినాయుడు తెలిపారు. శనివారం ప్రాంగణంలో నిర్వహించిన అయిదో పూర్వవిద్యార్థుల సదస్సులో మాట్లాడారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడంతో ఎన్నో విషయాలు తెలుస్తాయన్నారు. సమావేశంలో పూర్వవిద్యార్థుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా వి.మనోజ్, సంయుక్త కార్యదర్శిగా రాజు నియమించారు. కార్యక్రమంలో విభాగాదిపతులు, సహాయ ఆచార్యులు పాల్గొన్నారు.



హాయ్ బుజ్జీ!!



బాబోయ్... బాంబ్ సైక్లోన్!

అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్నమాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని దూరం చేసుకోవాల్సిందే
– సిసిరో

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

– **పి.గోవిందరెడ్డి,** ఇంటర్, బద్వేల్, కడపజిల్లా



జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, ధృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

– **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్


జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!

చూడండి చెయ్యండి



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు








1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.

2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.

3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.



ఈ చిత్రంలోని వ్యక్తి పేరు షఫీ. ఒడిశాలోని రాయగడ. పార్వతీపురం పనిపై వచ్చారు. నగదు అవసరమై శనివారం నాలుగు ఏటీఎంలకు వెళ్లారు. ఎక్కడా నగదు రాలేదు. వచ్చిన పనికాక నిరాశగా స్వగ్రామం వెళ్లిపోయారు.



ఈయన పార్వతీపురంలోని ప్రధాన రహదారిలో ఉంటున్న రాంబాబు. ప్రైవేటు కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. నగదు కోసం పార్వతీపురంలోని చాలా ఏటీఎంలకు వెళ్లారు. నిరాశే ఎదురైంది. పండగ పనులు వాయిదా వేసుకున్నారు.

బొబ్బిలి పట్టణంలోని ఆసుపత్రి రోడ్డులో ఆరు రోజుల కిందటే ఎస్‌బీఐ కొత్త ఏటీఎం కేంద్రాన్ని ప్రారంభించింది. కొన్ని గంటలే పనిచేసింది. అనంతరం మూసివేశారు. ఫలితంగా ఖాతాదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పలేదు.





ఈ ఇద్దరి యువకుల పేర్లు విజయ్, రాహుల్. కురుపాం సమీపంలోని గొయ్యిపాక నుంచి పార్వతీపురం పనిపై వచ్చారు. లీటరుకు పైగా పెట్రోలు ఖర్చుచేసి ఏటీఎంలకు తిరిగినా నగదు పొందలేకపోయారు. అప్పుచేద్దామన్నా తెలిసిన వారులేక ఇంటికి నిరాశగా వెళ్లిపోయారు.

లేవు.. లేవు.. లేవు..

(మొదటిపేజీ తరువాయి)ఏటీఎంలను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. ఇంకొన్ని మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. పదేళ్లకు పైగా కావడంతో సేవలు అందించకపోవడమే కారణమని పేర్కొంటున్నారు. ఇటువంటి సమస్యలతో ఏటీఎంలు మూతపడుతున్న దుస్థితి. పట్టణాల్లో కనీసం అయిదారు ఏటీఎంలు తిరిగితే కాని డబ్బులు డ్రా చేయలేని దుస్థితి. గ్రామీణంలో తక్కువ ఏటీఎంలతో డబ్బులకు ఇబ్బందులు వర్ణాతీతం.

జిల్లాలో పరిస్థితి.. జిల్లాలో ఏటీఎంలు, బ్యాంకుల్లో పరిస్థితిపై బ్యాంకు వర్గాలు బహిర్గతం చేసేందుకు నిరాకరిస్తున్నాయి. ఖాతాదారులు, ఆయా వర్గాల విశ్వసనీయ సమాచారం మేరకు 80శాతం ఏటీఎంలు పనిచేయడం లేదని అంచనా. జిల్లాలో ఏటీఎంల్లో ఎస్బీఐ ఏటీఎంలే సింహభాగం. 58 బ్యాంకుశాఖలు, 130 ఏటీఎంలున్నాయి. జిల్లాలో అన్ని శాఖల ఏటీఎంలు కలిపి రోజుకు రూ.100కోట్లు లావాదేవీలు నిర్వహిస్తాయి. బ్యాంకుశాఖల పరంగా రూ.250కోట్లు లావాదేవీలు జరుగుతాయి.

పార్వతీపురం: పార్వతీపురం పట్టణంలో ఎక్కడా ఏటీఎం పనిచేయలేదు. పండగ సమయం. ఆపై ముమ్మర పనులు. అడుగేస్తే నగదు అవసరం. అయినా చేతిలో డబ్బులు లేక జనం అల్లాడిపోతున్నారు. పదిరోజులుగా ఏటీఎంలనుంచి నగదు రాక వేలాది మంది ఇబ్బంది పడుతున్నారు. పండగ పనులు వాయిదా వేయాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. గత మూడు రోజులుగా ఈఇబ్బందులు మరింత ఎక్కువయ్యాయి. పల్లెప్రాంతాలు, పక్క రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఏటీఎంలను ఆశ్రయిస్తూ నిట్టూర్పులు విడుస్తున్నారు.

సాలూరు: సాలూరు నియోజకవర్గంలో ప్రైవేటు, జాతీయ బ్యాంకుల మొత్తం 24 ఉన్నాయి. వాటి పరిధిలో 22 ఏటీఎంలు ఉన్నాయి. శనివారం వీటిలో ఆరు మాత్రమే పనిచేశాయి. మిగతాచోట్ల నగదు లేని పరిస్థితి. ఒక్క సాలూరు పట్టణంలోనే 13 బ్యాంకులుండగా, 11 ఏటీఎం కేంద్రాల్లో 17 ఏటీఎంలు ఉన్నాయి. సాలూరు పట్టణం స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ వద్ద ఈకార్నర్ ఏర్పాటుచేశారు. ఇక్కడ నాలుగు యంత్రాలున్నా ఒక్కదానిలో మాత్రమే నగదు తీసుకునే అవకాశం ఉంది. మిగిలిన మూడు పని చేయడం లేదు.

బొబ్బిలి: బొబ్బిలి పట్టణంలోని ఏటీఎంల్లో నగదు నిల్వలు నిండుకున్నాయి. గత నాలుగు రోజులుగా ఇదే పరిస్థితి. శనివారం కూడా ఏటీఎంలు ఎక్కడా పనిచేయలేదు. కొన్ని బ్యాంకుల ఏటీఎంలు మూసివేసి ఉండగా, మరికొన్ని తెరిచి ఉన్నా నగదు రాని దుస్థితి. బొబ్బిలి పట్టణంలోని వివిధ బ్యాంకులకు చెందిన ఏటీఎంలు 22 వరకు పనిచేస్తున్నాయి. ఎక్కడా పనిచేయక ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పండగ రోజుల్లో నగదు కొరత రావడంతో అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యాన్ని విక్రయ మొత్తాలు రైతుల ఖాతాలకు జమైనా బ్యాంకర్లు ఇవ్వడం లేదు.



సాలూరులో ఎస్‌బీఐ ఈకార్నర్‌లో నాలుగు ఏటీఎంలకు ఒక్కటే పనిచేస్తుండంతో నగదు కోసం పడిగాపులు పడుతున్న ఖాతాదారులు

ఉన్నతాధికారుల దృష్టికి..



ఖాతాదారులు సమస్యను చెబుతున్నారు. ఈ విషయాన్ని బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. ప్రజలు బ్యాంకులకు పూర్తిస్థాయిలో సహకరిస్తేనే సమస్య పరిష్కారమవుతుంది.

- టి.గురవయ్య, ప్రబంధకులు, లీడ్‌బ్యాంకు.

జన్మభూమి ముగింపు పండగలా

(మొదటిపేజీ తరువాయి) ఆ రోజున యూనిట్లు అందించాలని ఆదేశించారు. ఈ రెండు కార్పొరేషన్ల ద్వారా 258 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయా శాఖల అధికారులు తెలిపారు. ఇందుకు బ్యాంకులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు సంయుక్త కలెక్టర్ కె.నాగేశ్వరరావు, డీఆర్వో ఆర్.ఎస్.రాజ్‌కుమార్, సీపీవో విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సునీల్‌రాజ్‌కుమార్, జడ్పీ సీఈవో టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఒక్కసారిగా కుప్పకూలి...

పార్వతీపురం బస్ కాంప్లెక్సు ఆవరణలో వృద్ధుడి మృతి



వృద్ధుని మృతదేహం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్సులో శనివారం సాయంత్రం ఓ వృద్ధుడు మృతిచెందాడు. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. పట్టణ శివారులోని గిజబకాలనీకి చెందిన ఎం.సాంబమూర్తి(65) పోలీసు హెల్ప్‌డెస్కు వెనుక భాగం వద్ద ఒక్కసారిగా కుప్పకూలి కన్నుమూశాడు. ఈ వృద్ధుడు కాంప్లెక్సు పరిసర ప్రాంతాల్లోనే తిరుగుతుంటాడు. చలిగాలి తీవ్రత వల్ల గాని, గుండెపోటుతో గాని మృతిచెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. ఇల్లు ఉన్నప్పటికీ ఎక్కువ సమయం ఈ ప్రాంతంలోనే తిరుగుతుంటాడు. మతిస్థిమితం లేనికారణంగా ఇంటికి తీసుకెళ్లినా ఉండేవాడు కాదు. మృతుని కుటుంబానికి పోలీసులు సమాచారం అందించడంతో మృతదేహాన్ని స్వగ్రామం తరలించారు.

నైపుణ్యాలతోనే ఉద్యోగ, విజయావకాశాలు..

ఐటీ ఆధారిత- సంస్థల వ్యవస్థాపనపై అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న ఉషారమణి

డెంకాడ, న్యూస్‌టుడే: చింతలవలసలో ఉన్న ఎంవీజీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఐటి ఆధారిత-సంస్థల వ్యవస్థాపనపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థినుల ప్రతిభను, నైపుణ్యాలను పెంపొందించడానికి, ఔత్సాహికరాళ్లకు ఉన్న అవకాశాలను, సవాళ్లను తెలియజేయడానికి ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గురజాడ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ సీఈవో, కళాశాల పూర్వ విద్యార్థిని వి.ఉషారమణి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ సంస్థలో వెబ్ డవలప్‌మెంట్ కేష్‌షాలో మేనేజ్‌మెంట్, వ్యవసాయ సంబంధిత సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించారు. ఉద్యోగావకాశాలను పొందడానికి, విజయం సాధించడానికి కావాల్సిన నైపుణ్యాల గురించి తెలియజేశారు. యూఎస్‌ఏకు చెందిన కెరీర్‌వేర్ టెక్నాలజీస్ సీఈవో విజయశ్రీ మాట్లాడుతూ సీఈవో, సీటీవో కావడానికి అవసరమైన వ్యక్తిగత, వృత్తిరీత్యా నైపుణ్యాలను, ఎదుర్కోవాల్సిన సవాళ్లను వివరించారు. విద్యార్థినుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎల్.రాజు, మహిళా సాధికారిత విభాగం కార్యదర్శి శోభారాణి, మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో సత్తా



జాతీయ స్థాయికి ఎంపికైన కుసుమ, నిషా

విజయనగరం క్రీడలు, న్యూస్‌టుడే: గుజరాత్ రాష్ట్రంలో ఈ నెల 7 నుంచి 12 వరకు జరగనున్న జాతీయ స్థాయి 27వ బేస్‌బాల్ ఛాంపియన్‌షిపు పోటీలకు ఏపీ జట్టు తరఫున విజయనగరం నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఎం.కుసుమ, ఎన్.నిషా ఈ పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా వీరిని శిక్షకులు సతీష్‌కుమార్, ఎన్.సూర్యనారాయణ, సంఘ కార్యదర్శి సాయికుమార్, ఒలింపిక్ సంఘం కార్యదర్శి సీహెచ్ వేణుగోపాలరావు అభినందించారు.

జీవితంలో ఎప్పుడూ పొందలేని అనుభూతి ఇది

పౌర సన్మానంలో భావోద్వేగానికి గురైన సంగీత దర్శకుడు కోటి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: జీవితంలో ఎపుడూ పొందలేని అనుభూతిని విజయనగరంలో ఇలా పొందడం తన పూర్వజన్మ సుకృతమని సినీ సంగీత దర్శకులు సాలూరు కోటి తెలిపారు. విజయనగరంలోని తితిదే కల్యాణ మండలంలో శనివారం రాత్రి ఆదిభట్ల శ్రీకళాపీఠం ఆధ్వర్యంలో ఆదిభట్ల వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన సప్తాహం కార్యక్రమంలో కోటి దంపతులను పీఠం వ్యవస్థాపకురాలు పడాల కల్యాణి సత్కరించింది. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఆదిభట్ల సంగీత సంస్కారాన్ని తన తండ్రి రాజేశ్వరరావు స్ఫూర్తిగా తీసుకున్నారని తెలిపారు. ఆయన పేరిట ఇలా సన్మానాన్ని అందుకోవటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కల్యాణి ఆదిభట్ల కోసం పరితపిస్తున్న తీరు ఎంతో అభినందనీయని తెలిపారు. ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ కోటి వంటి గొప్ప వ్యక్తులను సత్కరించుకోవడం అందరి అదృష్టమన్నారు. కార్యక్రమానికి గంటి మురళి సభాధ్యక్షునిగా వ్యవహరించారు. కె.సుధ, పి.వి.నర్సింహరాజు, భీశెట్టి బాబ్జీ, కాపుగంటి ప్రకాష్, రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు. కల్యాణి హరికథా గానం ఆకట్టుకుంది.



కోటి దంపతులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే మీసాల గీత, కల్యాణి తదితరులు

జడ్పీటీసీ సభ్యుని కారును అటకాయింపు

- తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలంటూ నిరసన
- పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు.. శాంతించిన కార్మికులు

నడిపల్లి(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: పూసపాటిరేగ మండలంలో జన్మభూమి కార్యక్రమానికి శనివారం వెళ్తున్న జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావు కారును వేదా బయోఫ్యూయల్ పరిశ్రమకు చెందిన కార్మికులు అడ్డుకొని నిరసన తెలిపారు. ఆ పరిశ్రమలో తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా కార్మికులు వెనక్కితగ్గకపోవడంతో వారిని పరిశ్రమ వద్దకు తీసుకువెళ్లి యాజమాన్య ప్రతినిధులతో చర్చలు జరిపారు. వివరాల్లోకి వెళితే.. ఇదే మండలం కొప్పెర్ల గ్రామానికి చెందిన జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావు తెదేపా నాయకులతో కలిసి పసుపాం, వెల్దూరు, కొల్లాయవలసలో జరిగే జన్మభూమి కార్యక్రమానికి కారులో బయలుదేరారు. వేదా బయోఫ్యూయల్ పరిశ్రమ సమీపంతో కార్మికులు అడ్డుకున్నారు. ఆయన కారు దిగకపోవడంతో వారు అడ్డంగా నిలబడి నిరసన తెలిపారు. జన్మభూమి గ్రామసభల్లో పాల్గొనవలసి ఉందని, తర్వాత సమస్యపై చర్చిద్దామని ఆయన నచ్చజెప్పే ప్రయత్నం చేసినా కార్మికులు పట్టువీడలేదు. ఎలాంటి పొరపాటు చేయకపోయినా యాజమాన్యం తమపై తప్పుడు కేసులు బనాయించి విధుల నుంచి తొలగించిందంటూ జడ్పీటీసీ సభ్యుడు వద్ద కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేసేవరకు కారును కదలనిచ్చేది లేదని వారు బీష్మించుకు కూర్చున్నారు. దీనిపై జడ్పీటీసీ సభ్యుడు ప్రసాద్ కార్మికులతో కలిసి పరిశ్రమకు వెళ్లి యాజమాన్యం ప్రతినిధులతో చర్చించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వారు తప్పు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలి తప్ప అర్థాంతరంగా విధుల తొలగిస్తే వారి కుటుంబాలు వీధిన పడతాయని ఆయన పేర్కొన్నారు. వారిని తక్షణం విధుల్లోకి తీసుకోవాలని యాజమాన్యాన్ని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. పరిశ్రమ పెట్టిన నుంచి పనిచేస్తున్న కార్మికులను తొలగించి వారి స్థానంలో వైకాపాకు చెందిన వారిని తీసుకోవడం వల్ల తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందన్నారు. ఈ సమస్యను తక్షణం పరిష్కరించేలా యాజమాన్యం సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని, లేకుంటే కార్మికులకు అండగా నిలిచి ధర్మపోరాటానికి సిద్ధమవుతామని పేర్కొన్నారు. దీనిపై యాజమాన్యం పరిశీలిస్తామని పేర్కొనడంతో జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావు, కార్మికులు శాంతించారు. ఫలితంగా జన్మభూమి కార్యక్రమానికి నాయకులు వెళ్లేందుకు మార్గం సుగమం అయినట్లైంది.



జన్మభూమి కార్యక్రమానికి వెళ్తున్న జడ్పీటీసీ సభ్యుడు కారును మార్గమధ్యలో అడ్డుకుని నిరసన తెల్పుతున్న వేదా బయోఫ్యూయల్ పరిశ్రమ కార్మికులు

కనిపిస్తే వీరి కంటికి.. తిరిగి వెళ్లాలి ఇంటికి



ఇక్కడ కనిపిస్తున్న వారు ఏదో మాట్లాడుకుంటున్నట్లు లేదూ... మీకు కనిపిస్తోంది నిజమే అయినా... బహిర్భూమికని చెంబులతో వెళుతున్న వారిని ఆపి మరీ వారికి అవగాహన కల్పిస్తున్నారండి ఇక్కడ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపెద్దలు.. ఇది ఎక్కడో కాదండి జిల్లాలో పార్వతీపురం మండలంలోని నర్సిపురం గ్రామంలోనే.. ఉప సర్పంచి కె.సత్యనారాయణ, వీఆర్వోలు సింహాచలంనాయుడు, అప్పారావు, కార్యదర్శి మధు, పెద్దలు వేకువజామునే గ్రామంలోని బహిర్భూమికి వెళ్లే మార్గాల్లో కాపుకాశారు. అటుగా చెంబులు, సీసాలతో వస్తున్న వారికి బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే నష్టాలు, మరుగుదొడ్డి వినియోగంతో లాభాలను వివరించారు. జాగాలు లేవన్న కొందరి ఇళ్లకు వెళ్లి పరిశీలించి నిర్మించుకోవాలని కోరారు. అనుకోకుండా ఇలా జరగడంతో బయటకు వెళ్లినవారు ఇళ్లకు తిరుగుముఖం పట్టారు.

–న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం



నాచురల్ మైదానం...

అబ్బా.. ఎంత పచ్చగా ఉందో కదూ ఈ మైదానం... ఆగండి.. అక్కడే ఆగండి... అలానే అనుకునే ముందుకెళితే మునిగిపోతారు.. అదేంటి ఇది మైదానం కాదా... కాదండి... ఇది చెరువు... బలిజిపేట మండలంలో శివరాంపురం గ్రామంలో మునిమంచిని వాని చెరువు. నీటిపై మొత్తం నాచుపట్టి ఇలా దర్శనమిస్తోంది. కనుచూపుమేరలో ఎక్కడా నీరు కనిపించకుండా నాచు అల్లుకుంది... ఆటలు ఆడుకునే పచ్చని మైదానంలా ఉందంటూ ముచ్చట పడుతున్నారు అటుగా వెళ్లేవారు...

–న్యూస్‌టుడే, బలిజిపేట

ముచ్చటగా మూడు... తాగేందుకు కోనేరు...

ఈ చిత్రం చూడండి.. ఒకే ప్రాంతంలో రెండు గొట్టపుబావులు, పక్కనే కుళాయి ఉంది. ఇంకేం ఇక్కడి వారికి తాగునీటికి చింతేలేదు అనుకోవచ్చు. కాని పాపం ఆ అదృష్టం లేదండి సీతానగరం మండలం సుమిత్రాపురం గ్రామస్థులకు. ఒకేచోటా అన్నీఉన్నా ఏవీ పనికిరాలేదు. గ్రామంలో రక్షిత పథకమున్నా నీటి సరఫరా జరగడం లేదు. చివరకు గ్రామానికి ఆనుకుని ఉన్న మంచినీటి కొనేరు నీరే వారికి పెద్ద దిక్కుగా మారింది. వీరి కష్టాలు పాలకులకు, అధికారులకు కనిపించలేదు.

–న్యూస్‌టుడే, సీతానగరం





అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో కాపు/తెలగ అవివాహితులైన యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీని ద్వారా వివాహ సంబంధాలను చూసుకోవటం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తి గల యువతీ యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవటంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఈరోజు (07వ తేదీ) ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ చిరునామాలో సంప్రదించవచ్చు. **ఈనాడు కార్యాలయం, ఆర్‌కె ప్లాజా మొదటి అంతస్తు, మయూరి జంక్షన్, విజయనగరం** ఫోన్ నెంబర్లు 9177506554, 8919607940.

రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు/వరుడుల Biodata, ID Proof (Aadhar/Pan/Passort/Driving License/ Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా Whats App Number:- 8008523939 కు పంపగలరు. నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరు వారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలూ లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్ అన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు.

WWW.eenaduellipandiri.net

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 5, 2018 విజేతలు

1. బి. రోహిత, గుర్రంగూడ, హైదరాబాద్; 2. డి. రామదుర్గ, గుంటూరు; 3. పి.ఎన్.వి.లక్ష్మి, రాజమహేంద్రవరం; 4. లక్ష్మి, ఒంగోలు; 5. ఎన్. భూలక్ష్మి, కొండ్రుపాడు, ఖమ్మం; 6. ఎం. లక్ష్మి, అనంతపురం; 7. ఆర్. ప్రవీణ, చిన్నవాల్తేరు, వైజాగ్; 8. వి. సునీత, విజయవాడ; 9. కె. అరుణ, నెల్లూరు; 10. ఎన్.రోజా, చిన గంట్యాడ, గాజువాక. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

18న బొబ్బిలి, సీతానగరం ఎంపీపీ ఎన్నికలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఖాళీ అయిన బొబ్బిలి, సీతానగరం మండల ప్రజాపరిషత్ అధ్యక్ష పదవుల భర్తీ కోసం ఎన్నిక నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ తేదీలను ప్రకటించింది. ఈ నెల 12న ప్రకటన జారీ చేసి, 18న ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివేక్‌యాదవ్ శనివారం తెలిపారు. ఎంపీపీ రాజీనామా కారణంగా సీతానగరం, మండలాధ్యక్షుని మృతి కారణంగా బొబ్బిలి మండలాల్లో ఎంపీపీ అధ్యక్ష పదవులు ఖాళీలు ఏర్పడ్డాయి.

నేడు కేంద్రమంత్రి అశోక్ రాక

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కేంద్ర పౌరవిమానయాన శాఖామాత్యులు పి.అశోక్‌గజపతిరాజు ఆదివారం జిల్లాకు రానున్నారు. సాయంత్రం 7.30 గంటలకు జిల్లా కేంద్రంలోని తన నివాసానికి చేరుకుని అధికార, అనధికారులను, ప్రజలను కలుస్తారని కార్యాలయ వర్గాలు తెలిపాయి. 8వ తేదీన ఉదయం 10 గంటలకు గరివిడి మండలం వెదుళ్లవలసలో జరిగే జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన పాల్గొంటారు. 9న మధ్యాహ్నం 4.30 గంటలకు విజయనగరంలో బయల్దేరి దిల్లీ చేరుకుంటారు.

జిల్లాను అభివృద్ధి బాటలో నడిపిద్దాం



కొత్తూరు గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టరు వివేక్‌యాదవ్

కలెక్టరేట్, శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాను అభివృద్ధి బాటలో నడిపేందుకు అంతా భాగస్వాములు అవుతూ సహకరించాలని కలెక్టరు వివేక్‌యాదవ్ కోరారు. మండలంలోని కొత్తూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ల కిందట వరకు ఈ జిల్లా వెనుకబడినదిగా ఉండేదన్నారు. ఇప్పుడు దేశంలోనే 20వ స్థానంలోకి వచ్చిందన్నారు. అనేక సంక్షమ, అభివృద్ధి కార్యక్రమాలు అమల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఉపాధి పథకం అమల్లో జాతీయస్థాయి పురస్కారం రెండేళ్ల కిందటే లభించిందన్నారు. ఎన్టీఆర్ జలసిరిలో 1,406 బోరుబావులకు సోలార్ పంపుసెట్ల సదుపాయం కలిగించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. చంద్రన్నబాటలు ఏర్పాటు కోసం 878 కిలోమీటర్లు వేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోనే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో ఉన్నత స్థానంలో ఉన్నట్లు స్పష్టం చేశారు. మరింత అభివృద్ధి దశలో పయనించేందుకు అంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ నియోజకవర్గం పరిశ్రమల, విద్యాసంస్థల హబ్‌గా మారనున్నదన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలన్నారు. చీపురుపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే మృణాళిని పాల్గొన్నారు. ఐదో రోజు జన్మభూమి కార్యక్రమంలో మౌలిక సదుపాయాలపై చర్చ సాగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రభుత్వ పథకాలను పంపిణీ చేశారు.

కొనసాగిన నిరసనలు: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఐదోరోజు కూడా నిరసనలు కొనసాగాయి. మక్కువ మండల కేంద్రంలో పింఛన్లు అందించడం లేదని మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్ తదితరులను వృద్ధులు నిలదీశారు. కొత్తవలస మండలం మంగళపాలెంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని, గ్రామాన్ని ఒకే పంచాయతీగా ఉంచాలని ప్రజలు కోరారు. బొబ్బిలి మండలం పక్కి గ్రామంలో జరిగిన జన్మభూమిలో సమస్యలపై అధికారులను గ్రామస్తులు నిలదీశారు.

బొబ్బిలి

నేటి నుంచి యువజన కార్యక్రమాలు

బూరిపేట(తెర్లాం), న్యూస్‌టుడే: వివేకానందుని జయంతిని పురస్కరించుకొని తమ గ్రామంలో ఆదివారం నుంచి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బూరిపేట గ్రామ జ్ఞాన సరస్వతి యువజన సేవా సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం తమ పంచాయతీలో సైకిల్ యాత్ర నిర్వహిస్తామన్నారు. అనంతరం వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. 12న జిల్లా స్థాయి మెగా క్విజ్ పోటీ నిర్వహించి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలి

వెలగవలస(తెర్లాం), న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని వెలగవలస జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.సత్యనారాయణరావు అన్నారు. శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. . మౌలిక వసతుల కల్పనకు తాము కృషి చేస్తున్నామని ఈ విషయంలో సర్పంచి, ఎంపీటీసీ సభ్యుడు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్‌తో పాటు గ్రామ పెద్దలు సహకరించాలన్నారు.

అంతటా జన్మభూమి సందడి



జన్మభూమి సభలో మంత్రి సుజయ్ కృష్ణరంగారావు

లక్ష్మీపురం(బాడంగి), న్యూస్‌టుడే: విద్యార్థులు లేకుంటే అదనపు భవనాలెందుకని మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. శనివారం మండలంలోని లక్ష్మీపురంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. తహసీల్దారు జి.జనార్ధనరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం శాఖల వారీగా అధికారులు ప్రగతి నివేదికలను సభలో చదివి వినిపించారు. విద్యాశాఖ తరపున ఎంఈవో జి.సుందరరావు ప్రగతి నివేదికను వివరిస్తూ ఏడుగురు విద్యార్థులున్న లక్ష్మీపురం పాఠశాల భవనం శిధిలావస్థకు చేరుకుందని అదనపు భవనం మంజూరు చేయాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రి విద్యార్థులే లేకుంటే అదనపు భవనం ఎందుకని ప్రశ్నించారు. ముందుగా ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించాలని, అప్పుడే వాటి మనుగడ సాధ్యమౌతుందన్నారు. అదనపు భవనాలు అడిగే ముందు ప్రవేశాలను పెంచి అడిగితే బాగుంటుందన్నారు. అధికారులు గ్రామసభలకు వచ్చేటప్పుడు సమగ్ర సమాచారం, పూర్తి గణాంకాలుతో హాజరు కావాలని మంత్రి రంగారావు ఆదేశించారు. గత నాలుగు విడతల్లో ఎన్ని వినతులు వచ్చాయి? ఎన్ని పరిష్కారం అయ్యాయి? అనే గణాంకాలుతో రావాలన్నారు.

మౌలిక సదుపాయాలకు అగ్రస్థానం

పట్టణ ప్రాంతాల్లో ఉన్న సకల సౌకర్యాలను గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మంత్రి తెలిపారు. చంద్రన్న బాట ద్వారా సిమెంటు రహదారులు, పల్లెలు బాగుకు పాఠశాలలకు, అంగన్‌వాడీలకు భవనాలను నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్మశాన వాటికలను అభివృద్ధి చేయడంతో పాటు, చెత్త నుంచి సంపదను సేకరించే కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జి.జనార్దనరావు, సర్పంచి జాగరాపు ఆనంద్, ప్రత్యేకాధికారి బి.శ్రీనివాసరావు, తెదేపా నాయకులు బి.త్రినాథనాయుడు, బి.జగన్నాథనాయుడు, తెంటు చిరంజీవరావు, రవిబాబు, గౌరు, గండి శంకరరావు, గుణుపూరు స్వామి నాయుడు, ఆవు సత్యన్నారాయణ, ఎస్.భాస్కరరావు, ఎల్.ఈశ్వరరావు, బాడంగి సర్పంచి అంబటి తవిటి నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. బొబ్బిలి సీఐ గోవిందరావు ఆధ్వర్యంలో ఏఎస్ఐ పీవీ రమణ బందోబస్తును నిర్వహించారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

రామభద్రపురం, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలు పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు అన్నారు. రామభద్రపురం మండలం పాతరేగ, కొత్తరేగ, మిర్తివలస, తారాపురం పంచాయతీల్లో శనివారం జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఖుష్బుకొఠారితో కలిసి నాయకులు చంద్రన్నకానుకలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, ఉపకారవేతనాలు పంపిణీ చేశారు.



మిర్తివలసలో ముగ్గులు పోటీల్లో పాల్గొన్న బాలికలు



పాతరేగ మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీరాములనాయుడు

పాతరేగలో రోడ్డు పాడైపోయిందని దీన్ని బాగుచేయాలని, మామిడి మొక్కలు బిల్లులు చెల్లించలేదని అధికారులను గ్రామస్థులు నిలదీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గొర్లి శ్రీనివాసరావు, రామినాయుడు, సూరయ్య, కన్నతల్లి, ఎంపీడీవో రామకృష్ణరాజు, తహసీల్ధారు రత్నకుమార్, గృహనిర్మాణశాఖ అధికారి అప్పయ్య, ఉపాధిపథకం ఏపీఎం విజయలక్ష్మి, ఏఓ అనూరాధపండా, ఉపాధి పథకం ఏఈ గోపాలకృష్ణ పీఆర్ ఏఈ రమేష్, ఉపతహసీల్దారు శంకరరావు, విద్యాశాఖ అధికారి తిరుమలప్రసాద్, మండలపంచాయతీ అధికారి కొల్లి భాస్కరరావు, వెలుగు ఏపీఎం రెడ్డిశ్రీరాములనాయుడు, తెదేపా నేతలు పెద్దింటి కృష్ణమూర్తి, కోట వెంకటరమణ, పి.కృష్ణమూర్తి, కలగర్లప్రసాద్, బి.తిరుపతిరావు, పెద్దింటి పైడిపునాయుడు, ఎ.బలరామ్‌నాయుడు, కె.సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

రామభద్రపురం, న్యూస్‌టుడే: మండలంలో పాతరేగ, తారాపురం, కొత్తరేగ, మిర్తివలసగ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. స్వచ్ఛభారత్ కార్యక్రమం, ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంపీపీ అప్పికొండ, ప్రత్యేక అధికారి ఖుష్బుకొఠారి, ఎంపీడీవో రామకృష్ణరాజు, ఎంఈఓ తిరుమల ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్, పైడిపు నాయుడు చేతులమీదుగా బహుమతులు అందించారు. జన్మభూమి పాటలు పాడుతూ విద్యార్థులు ఎంతో సందడిచేశారు.

సమస్యలు పరిష్కరించని సభలెందుకు

పక్కి, రాముడువలస, రంగరాయపురం(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: ఏడాదికి ఒకసారి జన్మభూమి పేరుతో సదస్సులు నిర్వహించడం ఇచ్చిన సమస్యలు పక్కన పడేయడం ఎందుకు... అంటూ శనివారం నిర్వహించిన గ్రామసభలో పక్కి గ్రామస్థులు అధికారులను నిలదీశారు. రుణామాఫీ పత్రాలు అందించారని వాటిని బ్యాంకులకు తీసుకువెళ్తే పట్టించుకోవడం లేదని పలువురు రైతులు అన్నారు. వేలి ముద్రలు పడకపోవడంతో పింఛన్లు, రేషన్ బియ్యం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రోజూ రేషన్ దుకాణం వద్దకు వెళ్లి గంటల కొద్దీ వేచిఉండాల్సి వస్తుందని అన్నారు. 120 మంది అర్హులున్నారని వానికి పింఛన్లు మంజూరు కాలేదని ఆన్‌లైన్ చేసినట్లు అధికారులు చెబుతున్నారు తప్ప ఇవ్వలేదని సర్పంచు శంబంగి వేణుగోపాలనాయుడు తహసీల్దార్ సాయికృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. మరుగుదొడ్లు నిర్మించినా బిల్లులు అందలేదని లబ్ధిదారులు అధికారుల తీరుపై ఆగ్రహించారు. భూసార పరీక్షల కార్డులు సక్రమంగా అందడం లేదని ఏఈవో జోగినాయుడును నిలదీశారు. ఈ సందర్భంగా సభలో గందరగోళం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకుని సర్దుమణిగించారు. రంగరాయపురంలో జరిగిన గ్రామసభలో మహిళా సంఘాలకు పసుపు కుంకుమ కింద కేటాయించిన మొత్తం జమకాలేదని సంఘాల సభ్యులు నిలదీశారు. జె.రంగరాయపురంలో ఎంపీపీ చింతల నీరజ మాట్లాడుతూ ప్రజలను సమస్యలను తెలియజేస్తే పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రాముడువలసలో జన్మభూమిలో తోటపల్లి కాలువపై వంతెన నిర్మించాలని సర్పంచు అల్లు గుంపస్వామి కోరారు. ఎంపీడీ పద్మజ, పంచాయతీ విస్తరణాధికారి రాజు, సర్పంచులు చౌక్కాపు నారాయణరావు, ఎంపీటీసీ సభ్యులు రామారావు, ఇతరశాఖ అధికారులు పాల్గొన్నారు.



పక్కి గ్రామసభలో ప్రజలను వారిస్తున్న పోలీసులు

బొబ్బిలి సభలో గందరగోళం



ఆందోళన కారులను సర్దిచెపుతున్న పురపాలక అధ్యక్షురాలు అచ్యుతవల్లి

బొబ్బిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని గెస్టుహౌస్ కాలనీలో శనివారం జరిగిన జన్మభూమి వార్డు సభ గందరగోళంగా మారింది. అధికార పార్టీకి చెందిన వైరివర్గాలు సభలో దూషణలకు పాల్పడ్డారు. పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లి ఆయా వర్గాల వారిని సముదాయించారు. సమస్య ఎక్కడ ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పటికీ పరిష్కారం కాకుంటే తానే మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని భరోసా ఇచ్చారు. ఐటిఐ కాలనీలో సమీపంలో బహుళ అంతస్తు భవనాన్ని రియల్టరు నిర్మాణం చేపట్టారు. దీనికి ఎదురుగా ఉన్న శ్మశానవాటికి తరలించడాన్ని స్థానికులు తప్పుపట్టారు. కాలనీలో ఉన్న ఓవర్గం మద్దతు అతనికి ు ఉందని, మరోవర్గం వాగ్వాదానికి దిగింది. దీంతో అక్కడ ఘర్షణ చోటుచేసుకుంది. అచ్యుతవల్లి అక్కడ పరిస్థితిని సద్దుమణిగేలా చేశారు. సమావేశం అనంతరం వైరివర్గాలు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాయి.

అభివృద్ధికి సహకరించండి:

పట్టణంలోని నాయుడుకాలనీ, ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి సహకరించాలని శనివారం జరిగిన వార్డు సభల్లో పురపాలక అధ్యక్షురాలు తూముల అచ్యుతవల్లికి ఆయా కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. ఇటీవల బొబ్బిలిలో జరిగిన ముఖ్యమంత్రి సభలో కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసారని అందులో తమకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. పురపాలక ఉపాధ్యక్షులు రమేష్‌నాయుడు, కమిషనర్ హనుమంతు శంకరరావు, కౌన్సిలర్లు రౌతు రామ్మూర్తినాయుడు, కాగాన పార్వతిలు పాల్గొని సమస్యలు తెలియజేశారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నందిగాం, కొరటాం, రాజయ్యపేట(తెర్లాం), న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమం రాష్ట్ర పరిశీలకులు బీఏవీ కృష్ణమూర్తి అన్నారు. శనివారం తెర్లాం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పలు విషయాలను ఎంపీడీవో భానుమూర్తిని అడిగి తెలుసుకున్నారు. జడ్పీటీసీ సభ్యురాలు నర్సుపల్లి వెంకటరామలక్ష్మి, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు ఎన్.వెంకటినాయుడు, పలు శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి బి.పెద్దిరాజు అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలో నందిగాం, రాజయ్యపేట, కొరటాం, తెర్లాంలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా గ్రామాల్లో ర్యాలీలు, పిల్లలకు ఆటలు, ముగ్గులు, వ్యాసరచనల పోటీలు నిర్వహించారు. కొరటాం, తెర్లాం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎంపీడీవో భానుమూర్తి మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలను సత్వరం పూర్తి చేసి బహిరంగ మలవిసర్జన గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. తహసీల్దారు వి.రామస్వామి మాట్లాడుతూ జన్మభూమిలో ఇచ్చిన ప్రతి వినతి పత్రంపై ఆధార్, ఫోన్ నంబరును తప్పనిసరిగా వేయాలన్నారు.

స్వచ్ఛభారత్‌పై ర్యాలీలు

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను వినియోగించాలని అధికారులు, ఉపాధ్యాయులు కోరారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం రాజయ్యపేటలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రం, పచ్చదనంకు అందరూ సహకరించాలని ఉపాధ్యాయులు, సర్పంచి గవర సత్యవతి కోరారు. ఉపాధిహామీ ఏపీడీ ఎస్.రవీంద్ర, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన

పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. నందిగాంలో నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల పాట పాడుతూ కోలాటం, తప్పెటగుళ్ల ప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు ఎంవీ. రమణ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయుడు జి.మురళితో పాటు మరికొంతమంది ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు. మండల ప్రత్యేకాధికారి బి.పెద్దిరాజు, తహసీల్దార్ వి.రామస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చైతన్యకుమార్, సర్పంచి ఆర్నెపల్లి సత్యనారాయణ, పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



నందిగాం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల కోలాటం

జన్నివలసలో వరికుప్పలు దగ్ధం

జన్నివలస(రామభద్రపురం), న్యూస్‌టుడే: మండలంలోని జన్నివలస గ్రామానికి చెందిన గెద్దసత్యం, వెంకట అప్పల సూర్యనారాయణలకు చెందిన 5 వరికుప్పలు శనివారం దగ్ధమయ్యాయి. సుమారు రూ.లక్ష విలువైన వరిచేను కాలిపోవడంతో రైతులు కంటతడిపెట్టారు. ప్రమాదం ఎలాజరిగిందో తెలియరాలేదు. రెండురోజుల్లో వరిచేను మట్టింపులు చేయడానికి సిద్ధం చేస్తున్నామని అయితే ఈలోగా కుప్పలు కాలిపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం స్పందించి నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని రైతులు సత్యం, అప్పలసూర్యనారాయణలు కోరారు. వీఆర్వో సురేష్ కాలిన వరికుప్పలను పరిశీలించి నష్టాన్ని అంచనా వేశారు. సర్పంచి పి.అనూరాధ మాట్లాడుతూ బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బొబ్బిలి

నేడు 5కె రన్

బాడంగి, న్యూస్‌టుడే: బాడంగిలో ఆదివారం 5కె రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పి.చంద్రమ్మ తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7:30 గంటలు వరకు 5 కిలో మీటర్ల పరుగు పోటీని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

మూలకు చేరిన ప్రచారం

ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడానికి కూడళ్లలో ఏర్పాటు చేయడానికి అందించిన ప్రచార బోర్డులు మూలకు చేరుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం కారణంగా ఈవిధంగా పక్కన పడేస్తున్నారు. అందుకు ఈ చిత్రాలే నిదర్శనం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రంతో ఉన్న బోర్డులు దిబ్బగుడివలస పంచాయతీ కార్యాలయంలో మూలన పడేశారు. వెలుగు సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల వివరాలు రైతులకు తెలియజేయడానికి ఏర్పాటు చేసిన బోర్డులు కూడా ఇదే పంచాయతీ కార్యాలయంలో వదిలేశారు.

-దిబ్బగుడివలస(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే





తీరనున్న నీటి కష్టాలు

నాయుడువలస(రామభద్రపురం), న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం నాయుడువలస గ్రామంలో రూ.30 లక్షలతో రక్షిత నీటిపథకం పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రతపై 'ఈనాడు'లో పలు కథనాలు వెలువడడంతో మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు స్పందించి ఈ పథకాన్ని మంజూరు చేశారు. ఇక్కడ 7 వేల మంది జనాభా ఉన్నారు. సర్పంచి ఎల్.పరశురాం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా నీటి పథకాన్ని శరవేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. గ్రామీణ నీటిసరఫరా ప్రతినిధి మూర్తి మాట్లాడుతూ నీటిట్యాంకు నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని, వీధుల్లో కుళాయిలు ఏర్పాటు చేయనున్నామన్నారు.

ఈనాడు కథనానికి స్పందన



ధర్నాను విజయవంతం చేయాలి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఈనెల 9న పింఛన్ సాధన సమితి ఆధ్వర్యంలో పాత తాలుకా కేంద్రాల వద్ద జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని అందుకు ఉపాధ్యాయ, ఉద్యోగులంతా హాజరు కావాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కె.జోగారావు కోరారు. మండల విద్యావనరుల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది పింఛన్ భద్రత లేకుండా సీపీఎస్ విధానంలో కొనసాగుతున్నారని అన్నారు. దాదాపు 30 ఏళ్లపాటు సేవలందించిన ఉద్యోగికి పింఛన్ లేకపోవడం అన్యాయమన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఏకవాక్య తీర్మానం అసెంబ్లీలో చేసి ఆమోదించాలన్నారు. సీపీఎస్ రద్దుచేసి ప్రభుత్వం ఉద్యోగులపై చిత్తశుద్ధి చూపాలని కోరారు.

7న ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం ఈనెల 7న ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం విజయనగరం అమర్ భవన్‌లో నిర్వహించడం జరుగుతుందని మండల, జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరు కావాలని జోగారావు కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్యామ్ పాల్గొన్నారు.

నూతన నైపుణ్యాలు నేర్చుకోవాలి

కోమటిపల్లి(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: యంత్ర విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్యాలు నేర్చుకోవాలని కోమటిపల్లి తాండ్ర పాపారాయ ఇంజినీరింగ్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బి.వెంకటరమణ కోరారు. కళాశాలలో రాష్ట్రనైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు కళాశాలలో నిర్వహించిన గూగుల్ ఆండ్రాయిడ్ వినియోగంపై అవగాహన సదస్సు శనివారంతో ముగిసింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర్చుకున్న అంశాలను జోడించి కొత్త యాప్‌లను ఆవిష్కరించాలని సూచించారు. సాంకేతిక విజ్ఞానం మెరుగుపరచుకుంటే ఉద్యోగాలు సాధించడం సాధ్యమన్నారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువ పత్రాలు అందించారు. కళాశాల కరస్పాండెంట్ టీఎన్ఎస్ కార్తీక్ విద్యార్థులను అభినందించి మరన్ని సదస్సులు విద్యార్థులకు నిర్వహిస్తామన్నారు.



విద్యార్థికి ధ్రువ పత్రం అందిస్తున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ

కూరగాయల ధరలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి కూరగాయల మార్కెట్‌లో శనివారం ధరలిలా ఉన్నాయి.(కిలో రూ.లలో) వంగ(తెల్లవి): 30, వంగ(నల్లవి): 35, బెండ: 40, బీర: 40, చిక్కుడు(పొడవు): 40, దొండ: 40, ఉల్లి(పెద్దవి): 45, బీట్‌రూట్: 80, క్యారెట్: 80, క్యాబేజీ: 30, టమాటా: 15.

తెంటు జయప్రకాశ్‌కు నివాళులు



బాడంగి తెదేపా కార్యాలయం వద్ద తెంటు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న లక్ష్మునాయుడు తదితరులు

ముగడ(బాడంగి), న్యూస్‌టుడే: తెర్లాం దివంగత శాసన సభ్యులు తెంటు జయప్రకాశ్ జనం మెచ్చిన నాయకుడని తెదేపా నేతలు కొనియాడారు. శనివారం ఆయన 10వ వర్ధంతిని నిర్వహిచారు. ముందుగా ముగడలో భీమవరం చెరువుగట్టు దగ్గర 'తెంటు' సమాధి వద్ద ఆయన సతీమణి సత్యవతమ్మ, చిన్న కుమార్తె డా.ఉషారాణి, మనుమడు, కుమారుడు మాజీ ఎమ్మెల్యే లక్ష్మునాయుడు అభిమానులతో తరలివచ్చి నివాళులు అర్పించారు. తెదేపా కార్యాలయంలో తెంటు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు, మాజీ ఎంపీపీలు యామల వెంకటరావు, బొంతు త్రినాథనాయుడు, సర్పంచులు తెంటు చిరంజీవరావు, అంబటి తవిటి నాయుడు, గండి వెంకటరావు, నాయకులు తెంటు రవిబాబు, ఎల్.సత్యం, సింగిరెడ్డి భాస్కరరావు, అంబటి సింహాచలం, గండి శంకరరావు, గుణుపూరు శ్రీను, ఆవు సత్యన్నారాయణ, ఎల్.ఈశ్వరరావు, బి.జగన్నాథనాయుడు, పెంట సత్యన్నారాయణ, బంకురు సత్యం, తెర్లాం మండల నాయకులు నర్సుపల్లి వెంకట నాయుడు పాల్గొన్నారు.

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి కోటలో శనివారం మాజీ ఎమ్మెల్యే తెంటు జయప్రకాష్ వర్ధంతిని స్థానిక తెదేపా నాయకులు నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పట్టణ తెదేపా అధ్యక్షులు రాంబార్కి శరత్, కౌన్సిలర్లు పువ్వల శ్రీనివాసరావు, సాయిరమేష్, అభిమానులు ముగిది అప్పారావు, మోహన్, లెంకవాసు, బి.సంతోష్‌కుమార్‌తోపాటు పలువురు నాయకులు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అవగాహన లేక సమస్యలను గాలికి వదిలేశారు

బొబ్బిలి, న్యూస్‌టుడే: 'స్థానిక నాయకులకు నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉండాలి. రాష్ట్రాన్ని పాలించే అధినేతకు అంతగా అవగాహన ఉండకపోవచ్చు. ముఖ్యమంత్రి బొబ్బిలి వచ్చారంటే కొన్ని కీలక సమస్యలు పరిష్కారమవుతాయని అంతా భావించారు. కానీ ఆయా సమస్యలపై ఎలాంటి ప్రస్తావన లేదు' అని ప్రభుత్వ మాజీ విప్ శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొబ్బిలి ప్రాంతంలో ఐదు జనపనార పరిశ్రమలు మూతపడ్డాయి. సుమారు నాలుగు వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారు దీనిపై ఎక్కడా భరోసా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. పారిశ్రామిక వాడను ఏర్పాటు చేసినా ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి లేదన్నారు. బొబ్బిలి పట్టణంలోని చాలా రహదారులు విస్తరించాల్సి ఉన్నా, వాటి ప్రస్తావన రాలేదన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ మాజీ విప్ శంబంగి తదితరులు

గట్టెక్కిన కందిసాగు



అలజంగిలో పొలం గట్టుపై పండిస్తున్న కంది

అలజంగి, పిరిడి, కారాడ(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: జాతీయ భద్రతా పథకంలో పొలం గట్లుపై కంది సాగు చేయడానికి ప్రభుత్వం ఉచితంగా అందించిన విత్తనాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. మండలంలో 420 హెక్టార్ల విస్తీర్ణంలో కంది విత్తనాలు చల్లారు. వరినాట్లు వేసిన తరువాత గట్లు శుభ్రం చేసిన తరువాత విత్తనాలు చల్లారు. అదను బాగుండడంతో ఏపుగా కందిమొక్కలు పెరిగాయి. కాపు దశకు వచ్చాయి. ప్రభుత్వం ఏటా రైతులకు భద్రతా పథకంలో కేటాయించిన విత్తనాలను పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పంపిణీ చేస్తున్నారు. మార్కెట్‌లో కందిపప్పు ధరలు అధికంగా ఉండడంతో కొనుగోలు చేయలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వ్యవసాయ శాఖ అందించిన కందివిత్తనాలు చల్లి శ్రద్ధగా పెంచుకుంటున్నారు. ఇంటి అవసరాలకు ఉపయోగపడతాయని పలువురు రైతులు అంటున్నారు. అలజంగి, పిరిడి, కారాడ, మెట్టవలస, పారాది, పక్కి, చింతాడ గ్రామాల పరిధిలోని పొలాల గట్లుపై కందిని వేశారు.

సినిమాలు: బొబ్బిలి ఫోర్టు, న్యూస్‌టుడే: **శ్రీవాసవి:** అడ్వెంచర్, **సాయిగణపతి:** ఇన్సిడియస్, **వెంకటకృష్ణ:** ఎంసీఎ, **వెంకటేష్(రామా):** సారధి, **శ్రీలక్ష్మి:** ఒక్క క్షణం, **టీబీఆర్ సినిమాస్ (స్క్రీన్I):** జ్యామంజీ.

అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం : సీపీఐ

బొబ్బిలి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బొబ్బిలి వస్తున్నారని తెలిసి ఎన్నో సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లేందుకు ప్రయత్నించామని, నెరవేరలేదని సీపీఐ నాయకులు బి.అశోక్, అప్పన్న, శ్రీనివాసరావులు అన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి వద్దకు వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకున్నారన్నారు. ఈ కారణంగా ఆయన దృష్టికి కీలక సమస్యలు తీసుకువెళ్లలేకపోయామన్నారు. జూట్ కార్మికుల సమస్య జటిలమైనప్పటికీ ఎవరూ పట్టించుకోలేదన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకుని వాడుకోవాలి



కోమటిపల్లిలో ర్యాలీగా వస్తున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

కోమటిపల్లి, కుమందానపేట(బొబ్బిలి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేసి వాటిని సక్రమంగా వాడుకోవాలని కోమటిపల్లి తాండ్రపాపారాయుడు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుధీర్‌బాబు, కుమందానపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అజయ్‌ప్రసాద్‌లు అన్నారు. కోమటిపల్లి, ఆయా గ్రామాల్లో విద్యార్థులతో కలిసి నినాదాలు చేస్తూ ర్యాలీలు చేశారు.

రామచంద్రపురం(బాడంగి), న్యూస్‌టుడే: 'ప్రతి ఇంటిలో మరుగుదొడ్డిని నిర్మిద్దాం- స్వచ్ఛతను పాటిద్దాం' అంటూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని రామచంద్రపురంలో శనివారం బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పీవో ఊదా శంకరరావు ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి నినాదాలు చేశారు.

గ్యాస్ సమాచారం

బొబ్బిలి ఫోర్టు, న్యూస్‌టుడే: బొబ్బిలిలోని వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీలో గతనెల 28, 29వ తేదీల్లో బుకింగు చేసుకున్న వినియోగదారులకు, 30వ తేదీన బుకింగు చేసుకున్న కొంత మందికి సిలిండర్లు సరఫరా చేస్తున్నారు. గ్యాస్ సమాచారం కోసం ఏజెన్సీ ఫోను నంబరు 08944-234997ను సంప్రదించాలన్నారు. అత్యవసరానికి చరవాణి నంబరు 7893246977కు సమాచారం అందించాలని తెలిపారు. వినియోగదారులు అన్నివేళలా ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగుకు ప్రత్యేక నంబరు 9666023456కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

8న విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన పోటీలు

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం 10 గంటలకు విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని తహసీల్దారు బీఎం ముక్తేశ్వరరావు తెలిపారు. ఈ పోటీల్లో ఆసక్తి గల విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు.

చీపురుపల్లి



పంచాయతీ కార్యదర్శి పరీక్షల్లో గౌరినాయుడుకు 10వ ర్యాంకు

చింతపల్లిపేట(గుర్ల), న్యూస్‌టుడే: గుర్ల మండలంలోని చింతపల్లిపేటకు చెందిన ఇజ్జాడ సూరప్పుడు తనయుడైన **గౌరినాయుడు** పంచాయతీ కార్యదర్శి నియామక పోటీ పరీక్షల్లో 10వ ర్యాంకు సాధించారు. జిల్లావ్యాప్తంగా 16 కార్యదర్శుల పోస్టుల భర్తీకి పరీక్ష నిర్వహించగా ఈయన 157 మార్కులు సాధించి ప్రతిభ చూపారు.

అవే సమస్యలు.. అవే వినతులు

● వ్యక్తిగతానికే ప్రాధాన్యం.. సామాజికాంశాలపై స్పందనేదీ! ● అయిదో విడత 'జన్మభూమి..మాఊరు' సాగుతున్న తీరు

న్యూస్‌టుడే, గరివిడి

పల్లెల ముంగిటకు పాలనావ్యవస్థను తీసుకురావడం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వం 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ప్రజల నుంచి మాత్రం పాత సమస్యలే పునరావృతమవుతున్నాయి. గత నాలుగు విడతల్లో వచ్చిన వాటిపైనే వినతులే ఈసారి వస్తున్నాయి. అందులోనూ వ్యక్తిగతమైనవే ఎక్కువగా ఉంటున్నాయి. సామాజికాంశాలపై పెద్దగా స్పందన లేదు. చీపురుపల్లి నియోజకవర్గంలో గత నాలుగు రోజులుగా జరిగిన జన్మభూమి గ్రామసభలను పరిశీలిస్తే ఇదే విషయం స్పష్టమవుతోంది.

పింఛన్లు, ఇళ్లు, రేషన్‌కార్డులు

చీపురుపల్లి నియోజకవర్గంలో శనివారం నాటికి జన్మభూమి.. మా ఊరు కార్యక్రమం 80 గ్రామాల్లో జరిగింది. ప్రజల నుంచి మొత్తం 2077 వినతులొచ్చాయి. ఇందులో వ్యక్తిగతానికి సంబంధించినవే ధికంగా ఉన్నాయి. మొత్తం అర్జీల్లో సామాజిక అంశాలపై వచ్చినవి 60 వరకే ఉన్నాయి. వ్యక్తిగత అవసరాలపై వినతులు 2017 వచ్చాయి. వీటిలో పింఛన్లు, ఇళ్లు, రేషన్‌కార్డులు కావాలంటూ వచ్చినవే ఉన్నాయి. రేషన్‌కార్డులు, ఆధార్ కార్డుల్లో వయస్సు తక్కువగా నమోదు కారణంగా పింఛన్లు రావడం లేదని వృద్ధులు విన్నవిస్తున్నారు. గ్రామసభలకు ప్రజల నుంచి స్పందన అంతంతమాత్రంగానే ఉంటోంది. సామాజిక భరోసా పింఛనుదారులు, కొత్తగా పింఛన్ల మంజూరుకు వస్తున్న వృద్ధులు, వితంతవులే ఎక్కువగా కనిపిస్తున్నారు.



తోండ్రంగి గ్రామసభలో వినతులు స్వీకరిస్తున్న అధికారులు

తీరని రేషన్‌కార్డుల డిమాండ్.. ఈ విడత జన్మభూమిలో కొత్త రేషన్‌కార్డులను పరిమితంగానే మంజూరు చేయడంతో వీటి కొరత ఉంది. కుటుంబాల విభజన కార్డులకు గతంలో దరఖాస్తులు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ప్రస్తుతం కొత్త కార్డులు మాత్రమే ఇస్తున్నా విభజన కార్డులకు ఇంకా మోక్షం కలగలేదు. తెల్ల రేషన్ కార్డు ఉంటే పలు పథకాల లబ్ధిచేకూరుతుందని ఆశించిన వారు ఉమ్మడి కుటుంబాల నుంచి విడిదీసి కార్డులు జారీ చేయానలి కోరుతూ అర్జీలు చేసుకున్నారు. వీటికి ఇంకా కార్డులు రాకపోవడంతో వారంతా నిరాశచెందుతున్నారు. ఇలాంటి వారు ప్రతి గ్రామంలోను 20 నుంచి 30 మంది వరకు ఉంటున్నారు. వీరంతా పలుచోట్ల అధికారులను నిలదీస్తున్నారు. రేషన్ కార్డుల కోసం తమ పేర్లను ఆన్‌లైన్ చేసినా ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారంటూ తోండ్రంగి గ్రామసభలో అధికారులు, ప్రజాప్రతినిధులతో నిరుపేదలు వాగ్వాదానికి దిగారు.

నాలుగు రోజుల్లో జన్మభూమి గ్రామసభల్లో వచ్చిన వివతులు

మండలం	వచ్చిన వినతులు	వ్యక్తిగతమైనవి	సామాజికపరమైనవి
గరివివి	496	464	32
చీపురుపల్లి	504	494	10
గుర్ల	570	561	09
మెరకముడిదాం	507	498	09

ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలి

జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలిచ్చాం. ఇప్పటికే పింఛన్లు, రేషన్‌కార్డులను చాలా వరకు ఇచ్చాం. ఇంకా అర్హులుంటే అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. పక్కా ఇళ్ల విషయంలో గతంలో మాదిరి అక్రమాలకు తావులేకుండాలబ్ధిదారుల ఖాతాకే నేరుగా నిధులను జమచేస్తున్నాం. సామాజిక పరంగా వచ్చే సమస్యలకు పరిష్కారం చూపుతాం. వచ్చే జన్మభూమి నాటికి అన్ని సమస్యలను తీర్చి ప్రజల్లోకి వెళ్లాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

– కిమిడి మృణాళిని, ఎమ్మెల్యే చీపురుపల్లి

పాఠశాలలో సంక్రాంతి సందడి



తెట్టంగి పాఠశాలలో బోగి మంటలు

తెట్టంగి(గుర్ల), న్యూస్‌టుడే: మండలంలోని తెట్టంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొన్నారు. అక్కడ పండగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల ఆవరణలో విద్యార్థినలు వేసిన ముగ్గులు సంక్రాంతి శోభకి అద్దం పట్టాయి. వీటిని మాజీ ఎంపీపీ వి.సన్యాసినాయుడు పరిశీలించారు. ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం బోగీ మంటను వేశారు. ఈ సందర్భంగా హరిదాసు వేషధారణ ఆకట్టుకుంది. విద్యార్థులు రూపొందించిన నమూనాతో వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు కాగా అందరూ ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని మహాలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నత్రజని కార్డులతో రైతులకు మేలు



నత్రజనిశాతాన్ని పరీక్షించే కార్డు

గుర్ల, న్యూస్‌టుడే: పంటభూమిలో నత్రజని శాతాన్ని తెలిపే కార్డులు రైతులకు ఎంతో ఉపయోగపడతాయని మండల వ్యవసాయాధికారి ఎం. అనురాధ తెలిపారు. ఈ కార్డు ద్వారా నత్రజని శాతాన్ని తెలుసుకొని అవసరం మేరకు ఎరువులు వేసుకోవచ్చునన్నారు. దీన్ని 90శాతం రాయితీపై ప్రభుత్వం అందజేస్తుందన్నారు. వరి విత్తిన 21 రోజుల తర్వాత లేదా 28-30 రోజుల తర్వాత పత్రహరిత నమోదు చేయాలని, దీన్ని బట్టి ఎరువులు వాడాలని ఆమె సూచించారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



భీమవరంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న అధికారులు

భీమవరం(మెరకముడిదాం), న్యూస్‌టుడే: గర్భిణులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకుకోవాలని ఎంపీడీవో ఆరవెల్లి త్రినాధరావు సూచించారు. భీమవరం గ్రామంలో శనివారం గర్భిణులకు సామూహిక సీమంతం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు అన్ని రకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని, వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకురాలు కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యురాలు సూర్యకుమారి, ఉపాధ్యాయుడు కృష్ణమూర్తినాయుడు, గ్రామ నాయకులు అప్పలస్వామినాయుడు, బాబు, దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని సత్యరామ డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శ్రీకాకుళంలోని ింధూరు ఆసుపత్రి వైద్యులు హాజరై విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతుకు సంబంధించి పరీక్షలు చేశారు. సమస్యలున్న వారికి ఉచితంగా వైద్యం అందించనున్నట్లు ఆసుపత్రి సిబ్బంది జయరాం, అశోక్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు జీఏ జగదీష్, ఎన్ఎస్ఎస్ పీవో ముకుంద, అధ్యాపకులు పాల్గొన్నారు.

స్వచ్ఛత యువతకు సామాజిక బాధ్యత కావాలి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛత యువతకు సామాజిక బాధ్యత కావాలని తహసీల్దార్ బి.ముక్తేశ్వరరావు అన్నారు. శనివారం శ్రీనివాస కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని రిక్షాకాలనీలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా శనివారం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు ఇళ్ల వద్ద మరుగుదొడ్డి నిర్మించుకొనే చూడాలని, బహిరంగ మల విసర్జనకు దూరంగా ఉండాలని సూచించారు. నిరక్ష్యరాస్యత నిర్మూలనకు యువత పాటుపడాలన్నారు. చదువుతో పాటు, సామాజిక కార్యక్రమాల్లోను చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ఏడీఎన్ఎస్‌వీ ప్రసాద్, సంచాలకుడు మూర్తి, ఎన్ఎస్ఎస్ పీవోలు ఎంవీ రమణ, రామకృష్ణ, వలంటీర్లు పాల్గొన్నారు.

రూ.1.95 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



జి.అగ్రహారంలో మరుగుదొడ్ల సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మృణాళిని, ప్రజాప్రతినిధులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రంలో శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ కిమిడి మృణాళిని చేతుల మీదుగా పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయి. ఒకే రోజు రూ.1.95 కోట్ల విలువైదన పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. రెడ్డిపేట, ఆకులపేట ప్రాంతాల్లో ఎస్‌డీపీ నిధులు చెరో రూ.20 లక్షలతో నిర్మించిన అదనపు తాగునీటి ట్యాంకులను ఎమ్మెల్యే మృణాళిని ప్రారంభించారు. కుళాయిల ద్వారా నీటిని వదిలారు. పట్టణంలోని నాలుగు చోట్ల రూ.50 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్ల సముదాయాలకు శ్రీకారం చుట్టారు. జి.అగ్రహారంలోని నిర్మించిన సముదాయాన్ని ఆమె రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. మిగతా మూడు చోట్ల తుదిదశ పనులు వారం రోజుల్లో పూర్తి చేసి సంక్రాంతినాటికి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఆదేశించారు. ఆంజనేయపురం, జగన్నాధరాజు కాలనీ, కొత్త కుమ్మరికాలనీ, హట్కోకాలనీ ప్రాంతాలకు తాగునీటి సరఫరా కోసం రూ.50 లక్షలతో అదనపు నీటి ట్యాంకు నిర్మాణానికి స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సముదాయంలో ఆమె శంకుస్థాపన చేశారు. మార్చి నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు నీటిని అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకటరావును ఆదేశించారు. ఆర్ఈసీఎస్ ప్రధాన కార్యాలయంలో రూ.32.50 లక్షలతో గిడ్డంగి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా రూ.25 లక్షలతో ఆ సంస్థ మండల సెక్షన్ కార్యాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే మృణాళిని శంకుస్థపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ విప్ గద్దె బాబూరావు, జడ్పీ ఉపాధ్యక్షుడు బి.కృష్ణమూర్తి, ఎంపీపీ ఆర్.కాంతమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఎం.వరహాలనాయుడు, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ డి.రామచంద్రుడు, ఎంపీడీవో పి.రామకృష్ణ, తహసీల్దార్ ముక్తేశ్వరరావు, చీపురుపల్లి, గరివిడి మండలాల తెదేపా అధ్యక్షులు ఆర్.కామునాయుడు, పి.బలరాం, ఎంపీటీసీ సభ్యులు ఆరతీసాహు, టీవీవీ శ్రీదేవి, ఆర్ఈసీఎస్ వైస్ ఛైర్మన్ సురేష్‌కుమార్, రెస్కో, ఏఎంసీ డైరక్టర్లు జి.నాగరాజు, కె.రామారావు, ఎం.శ్రీధర్, ఎ.కృష్ణ, పి.శ్రీనివాసరావు, తెదేపా నేతలు డి.సూరపునాయుడు, కె.రమణ, ఆర్.రమణ, ఎ.సూర్యకళ పాల్గొన్నారు.

ఈ మురుగుకు మోక్షమెప్పుడో?



కొండగండ్రేడులో మురుగునిల్వలు

గుర్ల, న్యూస్‌టుడే: మండలంలోని కొండగండ్రేడు గ్రామ ప్రధాన వీధిలో మురుగు మడుగులు దర్శనమిస్తున్నాయి. ఇక్కడ సీసీ రోడ్డు నిర్మించినా కాలువలు ఏర్పాటు చేయలేదు. దీంతో మురుగునీరంతా రహదారిపైనే నిల్వ ఉంటోంది. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు. పారిశుద్ధ్యం లోపించడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మురుగు నిలిచిపోవడంతో దోమకాటుతో అనారోగ్య సమస్యలను తప్పడం లేదని, దీనిపై తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

చీపురుపల్లి

8న వెదుళ్లవలస గ్రామసభకు కేంద్ర మంత్రి అశోక్ రాక

గరివిడి, న్యూస్‌టుడే: కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు ఈనెల 8న గరివిడి మండలం వెదుళ్లవలస గ్రామంలో జరుగనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపీడీవో కేవీఎస్ అన్నపూర్ణాదేవి తెలిపారు. ఈ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభిస్తారని, అనంతరం జన్మభూమి గ్రామసభలో పాల్గొంటారని వివరించారు. జన్మభూమిలో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటలకు మండల కేంద్రంలో 5కే పరుగు నిర్వహిస్తున్నామన్నారు.

జన్మభూమిపై అవగాహన ర్యాలీ

చీపురుపల్లి, న్యూస్‌టుడే: జన్మభూమి.. మాఊరు కార్యక్రమంలో భాగంగా పట్టణంలో శనివారం ఆంజనేయపురం పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ జరిగింది. హెచ్‌ఎం సౌధామని ఆధ్వర్యంలో పట్టణ వీధుల్లో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.సత్యనారాయణ, స్థానికులు పాల్గొన్నారు.

8న నియోజకవర్గ స్థాయి ప్రతిభా పోటీలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 8న ఉదయం 10 గంటలకు చీపురుపలిల్లో నియోజకవర్గ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామని తహసీల్దార్ ముక్తేశ్వరరావు తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి గల పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు

అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే మృణాళిని వెల్లడి



చీపురుపల్లిలో లబ్ధిదారులకు కొత్త రేషనుకార్డులు, సంక్రాంతి కానుకలు అందజేస్తున్న ఎమ్మెల్యే మృణాళిని

చీపురుపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ కిమిడి మృణాళిని అన్నారు. చీపురుపల్లి పట్టణంలో శనివారం జన్మభూమి.. మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేజరు పంచాయతీ సర్పంచి మీసాల సరోజిని ఆధ్యక్షత వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో భూగర్భ మురుగుపారుదల వ్యవస్థ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటుకు ఎంపీ నిధులు కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గం పరిధిలో ఇంటింటికి కుళాయిల ఏర్పాటుకు రూ.69 కోట్లతో పంపిన ప్రతిపాదనలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను కోరినట్లు వెల్లడించారు. నాలుగు మండలాలకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పథకం కింద కొత్తగా రెండు వేల పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు దృష్టి సారించారన్నారు. నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, అధికారులు అంకితభావంతో పనిచేసి శతశాతం ఫలితాలు సాధిస్తామని ఆమె పేర్కొన్నారు. గ్రామసభలో లబ్ధిదారులకు పలు పథకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా కేజీబీవీ, రామాంజనేయకాలనీ విద్యార్థులు ప్రదర్శించి సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆర్.కాంతమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఎం.వరహాలనాయుడు, ఆర్‌ఈసీఎస్ ఛైర్మన్ డి.రామచంద్రుడు, డీఆర్‌డీఏ పీడీ సుబ్బారావు, తెదేపా నేత కె.త్రిమూర్తులరాజు, మండల తెదేపా అధ్యక్షుడు ఆర్.కామునాయుడు, ఎంపీటీసీ సభ్యులు జి.భారతి, ఆరతీసాహు, టీవీవీ శ్రీదేవి, వార్డు సభ్యులు జి.సురేష్, జి.నాగరాజు, ఎ.సూర్యకళ, హైమావతి, ఆర్.దాము, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమానికే...

తెట్టంగి/కొండగండ్రేడు(గుర్ల), న్యూస్‌టుడే: పేద ప్రజల సంక్షేమమే జన్మభూమి.. మా ఊరు కార్యక్రమం ఆశయమని జడ్పీటీసీ సభ్యురాలు టి.పద్మిని అన్నారు. శనివారం మండలంలోని తెట్టంగి, కొండగండ్రేడుల్లో జరిగిన గ్రామసభల్లో ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. వ్యక్తిగత, సామాజిక సమస్యలు ఉంటే అర్జీలను అధికారులకు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు



తెట్టంగి సభలో మాట్లాడుతున్నజడ్పీటీసీ సభ్యురాలు పద్మిని, వేదికపై ఎంపీపీ సత్యం తదితరులు

చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జమ్ము సత్యం, జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు టి.కిరణ్‌కుమార్, మాజీ ఎంపీపీ వి.సన్యాసినాయుడు, ఎంపీడీవో బి.రవిచంద్ర, తహసీల్దారు పి.ఆదిలక్ష్మి, కొండగండ్రేడు ఎంపీటీసీ సభ్యుడు కె.మధుసూధనరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారానికి చర్యలు

భీమవరం(మెరకముడిదాం), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి- మా ఊరు కార్యాక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎంపీడీవో ఆరవెల్లి త్రినాధరావు తెలిపారు. శనివారం భీమవరంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. గ్రామంలో సరైన వైద్యసేవలు అందడం లేదని, ఏఎన్‌ఎం స్థానికంగా ఉండటం లేదని, సక్రమంగా గ్రామానికి రాదని స్థానికులు సభలో ప్రస్తావించారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఈ సమస్యను పరిష్కరించేలా సత్వర చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిణికి సూచించారు. ఆయా శాఖల పనితీరు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు,గ్రామ సర్పంచి రఘుమండ నారాయణమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సూర్యకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్, ఆర్ఐ ఉదయ్‌కుమార్, తెదేపా నాయకులు బూర్లె రవికుమార్, గ్రామపెద్దలు అప్పలస్వామి నాయుడు, బాబు, దాలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి కబడ్డీ పోటీలు

కాపుశంభాం(గరివిడి), న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి కబడ్డీ పోటీలను శనివారం నిర్వహించారు. కాపుశంభాం ఉన్నతపాఠశాల మైదానంలో ఈ పోటీలను మండలాధ్యక్షురాలు పైల సింహాచలం, మాజీ మండలాధ్యక్షుడు పైల బలరాంలు ప్రారంభించారు. మండలంలోని పది ఉన్నత పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలుర విభాగంలో గరివిడి ఉన్నత పాఠశాల జట్టు విజేతగా, తాటిగూడ పాఠశాల జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. బాలికల విభాగంలో కొండలక్ష్మీపురం ఉన్నత పాఠశాల జట్టు విజేతగా, కాపుశంభాం పాఠశాల జట్టు ద్వితీయస్థానంలో నిలిచాయి. విజేత జట్లకు ఎంపీపీ సింహాచలం చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

అర్హులందరికీ పథకాల లబ్ధి

కుమరాం(గరివిడి), న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూర్చడమే తెదేపా ప్రభుత్వ ధ్యేయమని మండలాధ్యక్షురాలు పైల సింహాచలం అన్నారు. మండలంలోని కుమరాం, కె.పాలవలస గ్రామాల్లో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అర్హులు ఎంతమంది ఉన్నా అందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు అందిస్తామన్నారు. ప్రజల ముంగిటకే పాలనావ్యవస్థలను తీసుకువచ్చి పారదర్శకతతో కూడిన పాలనను అందిస్తున్న ఘనత తెదేపా ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కుమరాం గ్రామసభలో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని గొర్లె పద్మావతి ఆధ్వర్యంలో బాలికలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను వివరిస్తూ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థినులను మండల ప్రత్యేకాధికారి పి.రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు పైల బలరాం, సర్పంచి బి.రాములమ్మ, ఎంపీటీసీ సభ్యుడు గొర్లె శ్రీను, ఉప సర్పంచి జె.రవిరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న కేజీబీవీ విద్యార్థినుల నృత్య ప్రదర్శన



కుమరాంలో లబ్ధిదారుకు చంద్రన్న బీమా మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ సింహాచలం



భీమవరంగ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో త్రినాధరావు

తెదేపా నేత మంత్రి హరినాయుడు మృతి



హరినాయుడు (పాతచిత్రం)

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి మండలానికి చెందిన తెదేపా నేత, జడ్పీటీసీ మాజీ సభ్యుడు మంత్రి హరినాయుడు (77) శనివారం సాయంత్రం మృతి చెందారు. మండలంలోని సంకుపాలేం గ్రామానికి చెందిన ఈయన తెదేపా సీనియర్ నేతగా గుర్తింపు పొందారు. గతంలో జడ్పీటీసీ సభ్యునిగా ఒక మారు, చీపురుపల్లి గ్రామీణ విద్యుత్తు సహకార సంఘానికి ఛైర్మన్‌గా నాలుగేళ్ల పాటు పని చేశారు. పీఏసీఎస్ అధ్యక్షునిగా, తెదేపాలో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పలు మార్లు పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. మాజీ విప్ గద్దే బాబూరావుకు హరినాయుడు ప్రధాన అనుచరునిగా, ఆప్తునిగా ఉండేవారు. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందటంతో బాబూరావుతో పాటు, చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం మండలాలకు చెందిన తెదేపా నేతలు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులకు బాబూరావు సూచించడంతో అందుకు వారు అంగీకరించారు. చీపురుపల్లికి చెందిన మానవీయత సంస్థ వ్యవస్థాపకుడు బీవీ గోవిందరాజులు గరివిడి కంటి ఆసుపత్రి వైద్య సిబ్బందిని తీసుకెళ్లి హరినాయుడు భౌతిక కాయం నుంచి కార్నియాలను సేకరించారు.

లబ్ధిదారులకు చంద్రన్న కానుకల పంపిణీ

విశ్వనాథపురం(చీపురుపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అలజంగి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం విశ్వనాథపురంలో శనివారం లబ్ధిదారులకు చంద్రన్న కానుకల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకుడు శనపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏటా పండగ సందర్భంగా బీపీఎల్ కుటుంబాలకు ఉచితంగా కానుకలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించడం విశేషమన్నారు. జన్మభూమి కమిటీ సభ్యుడు రేవళ్ల మల్లేశ్వరరావు, పార్టీ నాయకుడు ఎత్తుల సాంబ, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జాబ్‌కార్డులను వేతనదారులకు అందజేశారు.



నరస్యపేటలో చెంబు శవయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

చెంబు శవయాత్ర

నరసయ్యపేట(మెరకముడిదాం), న్యూస్‌టుడే: మండలంలోని నరస్యపేటలో శనివారం ఎంఎన్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు చెంబు శవయాత్ర నిర్వహించారు. మరుగుదొడ్ల ఆవశ్యకతపై ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, విద్యార్థులు వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ జరిపారు. ప్రతి కుటుంబం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అవగాహన కల్పించారు. ప్రధానాచార్యులు కృష్ణమూర్తి, అధ్యాపకులు ఎం.రాము, విశ్వేశ్వరావు పాల్గొన్నారు.

నేటి 5కే పరుగును విజయవంతం చేయాలి

చీపురుపల్లి, న్యూస్‌టుడే: జన్మభూమి..మాఊరు కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లిలో ఆదివారు ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే 5 కిలోమీటర్ల పరుగును విజయవంతం చేయాలని ఎంపీడీవో పి. రామకృష్ణ కోరారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన అవసరం



విద్యార్థికి ధ్రువపత్రాన్ని అందజేస్తున్న రెడ్‌క్రాస్ ప్రబంధకుడు తదితరులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే నైపుణ్యాలు యువత కలిగి ఉండాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ ప్రబంధకుడు వీవీ అప్పలనాయుడు అన్నారు. చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజులుగా యువజన సేవల శాఖ, రెడ్‌క్రాస్ సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విపత్తుల సమయంలో యువత చురుగ్గా వ్యవహరించడానికి అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ శిక్షణ తరగతులకు హాజరైన విద్యార్థులకు ధ్రువపత్రాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు డి.తాతారావు, ఆశయ సంస్థ అధ్యక్షుడు ఆర్.రమణ, శిక్షకులు డి.గౌరీశంకర్, ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఉమామహేశ్వరరావు, రామకృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

గజపతినగరం

నేడు గంట్యాడలో 4కె రన్

గంట్యాడ, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం గంట్యాడలో 4కె రన్ నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి వై.రమణ తెలిపారు. ఉదయం 7 గంటలకు మండల కేంద్రంలో పరుగు ప్రారంభించి కొటారుపల్లి కనకదుర్గమ్మ గుడి వరకు, అక్కడి నుంచి తిరిగి రావాల్సి ఉంటుందని తెలిపారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

గజపతినగరం, న్యూస్‌టుడే: ఎముకలు, కీళ్ల వ్యాధులకు సంబంధించిన వ్యాధులపై ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం విజయనగరానికి చెందిన వెంకటరామ ఆసుపత్రి వైద్యులు నవీన్‌కుమార్ నిర్వహిస్తారని తెలిపారు. స్థానిక కేరళ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఉదయం పది గంటల నుంచి ఈ శిబిరం జరుగుతుందని, శస్త్రచికిత్సలకు అవసరమైన రోగులను గుర్తించి ఎన్టీఆర్ వైద్యసేవ, ఈహెచ్ఎస్ పథకంలో చికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకుంటారన్నారు.

అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే



వి.కృష్ణాపురం గ్రామసభలో అభివృద్ధి గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనాయుడు

వి.కృష్ణాపురం/పెదమానాపురం (దత్తిరాజేరు), న్యూస్‌టుడే: అన్ని గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని శాసన సభ్యులు డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు అన్నారు. శనివారం మండలంలోని వి.కృష్ణాపురంలో జరిగిన జన్మభూమి గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పేద కుటుంబానికి కనీసం నెలకు రూ.10 వేలు ఆదాయం వచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను ఆయన పంపిణీ చేశారు. ఈ గ్రామ సభలో ఎంపీపీ రాజేశ్వరి, తహసీల్దారు కల్పవల్లి, మండల తెదేపా కన్వీనరు బి.సత్తిబాబు, సర్పంచి ఎం.తిరుపతి, నాయకులు చప్ప చంద్రశేఖర్, ఎస్.నారాయణమూర్తిరాజు, రెడ్డి దేవుడు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు. పెదమానాపురం, దాసరిపేటలో ఎంపీడీవో కృష్ణవేణి ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామ సభలు జరిగాయి. జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను అధికారులు తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి చుక్క సన్యాసినాయుడు, ప్రత్యేకాధికారి వెంకటరావు, డీటీ వెంకటరమణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



బంగారమ్మపేట గ్రామంలో మాట్లాడుతున్న ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చంద్రంపేట, పెదవేమలి (గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధేయమని, అందుకే సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తుందని గంట్యాడ జడ్పీటీసీ సభ్యులు కొరుపోలు రమేష్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలో చంద్రంపేట, పెదవేమలి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. తెదేపా పాలనలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ రంది రామునాయుడు, ఎంపీడీవో నీలకంఠరావు, తెదేపా మండల అధ్యక్షులు కొండపల్లి భాస్కరరావు పాల్గొన్నారు.



చంద్రంపేటలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యులు రమేష్‌కుమార్

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

గింజేరు, పెదమజ్జిపాలెం (గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భీమపల్లి దేముడమ్మ అన్నారు. శనివారం మండలంలోని పెంటశ్రీరాంపురం, పొల్లంకిలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకొని బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు, అంగన్‌వాడీలు తయారు చేసిన పోషకాహార పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నీలకంఠరావు గ్రామ సర్పంచులు, వివిధ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

గృహాలు మంజూరైనా అవకాశం ఇవ్వడం లేదు

కొత్తపాలెం, వెదురువాడ, జె.గుమడాం(బొండపల్లి), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద పేదలకు పక్కాగృహాలు మంజూరు చేసినా ఇంతరకు ఎందుకు ప్రారంభించలేదని బొండపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బొడ్డురాము నిరసన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అధికారులను ఆయన నిలదీశారు. దీనిపై గృహనిర్మాణశాఖ ఏఈ సీహెచ్.వెంకట్రావు మాట్లాడుతూ 2017-18 లో కొత్తపాలేనికి 10 గృహాలు మంజూరు కాగా, వీటిని నిలిపేయాలని స్థానిక ఎమ్మెల్యే తెలిపారని, అందుకనే వీటిపై చర్యలు తీసుకోలేదని సమాధానం ఇచ్చారు. వెదురువాడ గ్రామంలోనూ సర్పంచి ఎం.వెంకిరాజు ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారిణి బాలత్రిపురసుందరి, ఏఎంసీ ఛైర్మన్ బి.నర్సింహవర్మ తదితరలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. జె.గుమడాంలో సర్పంచి ఎం.సూరమ్మ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఎమ్పీడివో ఎం.ప్రకాశరావు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఎం.కొత్తవలసలో ఇన్‌చార్జి సర్పంచి దాసరి బంగారినాయుడు అధ్యక్షతన గ్రామసభను ఎమ్పీడివో ప్రకాశరావు నిర్వహించారు. మాజీ సర్పంచి డి.ప్రసాద్, ఎమ్పీటీసీ సభ్యురాలు కె.లక్ష్మీనారాయణమ్మ, వైకాపా నాయకులు శ్రీనివాసరావు, కె.మాధవ్, ఉపాధ్యాయులు కె.జనార్దనరావు పాల్గొన్నారు.



పెంటశ్రీరాంపురంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ దేముడమ్మ

కుటుంబాల అభివృద్ధితో గ్రామాభివృద్ధి

బంగారమ్మపేట, కాలంరాజుపేట, భూదేవిపేట, శ్రీరంగరాజపురం(న్యూస్‌టుడే): ప్రతి కుటుంబం ఆర్థికంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందితే గ్రామాభివృద్ధి జరుగుతుందని ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి అన్నారు. శనివారం ఆమె బంగారమ్మపేట, కాలంరాజుపేట, శ్రీరంగరాజపురంలో జరిగిన గ్రామ సభల్లో పాల్గొని, ప్రజలకు జన్మభూమి ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రావి శ్రీధర్ పాల్గొని చంద్రబాబు కుటుంబ సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఆసుపత్రి కమిటీ అధ్యక్షుడు బిత్తిరెడ్డి వెంకటరమణ ఆసుపత్రులో రోగులకు అందే సేవలు, భోజన సదుపాయం, వాహన సదుపాయాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఈశ్వరరావు, తహసీల్దారు శేషగిరిరావు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. కాలంరాజుపేటలో సర్పంచి శీర అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు గేదెల ఈశ్వరరావు పాల్గొన్నారు. భూదేవిపేట గ్రామసభకు జడ్పీటీసీ సభ్యుడు శ్రీధర్ హాజరయ్యారు.



వెదురువాడలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారిణి బాలత్రిపురసుందరి

కుర్చీలేకుండా చేశారు: గ్రామసభలో తను కూర్చునేందుకు కుర్చీ లేకుండా అవమానించడంతో సభ నుంచి వెనుదిరిగి వచ్చానని శ్రీరంగరాజపురం సర్పంచి ఏనుగుల శ్రీనివాసరావు తెలిపారు. సభప్రారంభంలో తాను ఉండగా, అనంతరం ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి రావడంతో ఆమెను సభలోకి ఆహ్వానించారని, అనంతరం తెదేపాకు చెందిన నేతలు రావి శ్రీధర్, ఇతరులు వచ్చి సభలో ఉన్న తన కుర్చీని సైతం ఆక్రమించారని ఆరోపించారు. కేవలం తనకు స్థానం లేకుండా గ్రామంలో గ్రామ సభను నిర్వహించడం అధికారులకు ఎంతవరకు సమంజసమో తెలుసుకోవాలని, గ్రామ ప్రథమ పౌరుడిని ఇలా అగౌరవ పరచడం సరికాదన్నారు.

నేడు కబడ్డీ పోటీలు



మాట్లాడుతున్న సంస్థ అధ్యక్షుడు శ్రీధర్

గజపతినగరం, న్యూస్‌టుడే: రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకారులతో ఆదివారం డేఅండ్ నైట్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని శ్రీమతి రావి స్వరాజ్యం మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు రావి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు తరపున గంగచోళ్లపెంటకు చెందిన తల్లిదండ్రులు లేని చిన్నారులకు నెలకు రూ.5 వేలు అందజేయడం, ముచ్చర్లకు చెందిన దాలినాయుడు అనే యువకుడికి పోటీ పరీక్షలకు రూ.20 వేలు సహాయం చేయడం, చిట్టాయవలస గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుమార్తెకు శంకర్‌ఫౌండేషన్ సహకారంతో నిట్ చదువుకు రూ.6 లక్షల చెక్కును అందజేశామన్నారు. జాతీయస్థాయి ఆటగా గ్రామీణ క్రీడ కబడ్డీని అభివృద్ధి చేయడం, క్రీడాభివృద్ధికి దోహదపడేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు గంధ్రేటి అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఫలితాలిస్తున్న పశువైద్యసేవలు

గజపతినగరం, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామ సభల్లో నిర్వహించిన పశువైద్య శిబిరాల్లో పశువులకు చేస్తున్న చికిత్సలు సత్ఫలితాలు ఇస్తున్నాయని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన నాలుగు రోజులుగా 16 పంచాయతీల్లో 842 పశువులకు వైద్యచికిత్సలు చేశామన్నారు. శనివారం బంగారమ్మపేట, బూదేవిపేట, కాలంరాజుపేట, శ్రీరంగరాజపురం గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహించారు. వైద్యశిబిరాలను రాష్ట్ర పరిశీలకుడు శ్రీనివాసరావు పరిశీలించారు.



బంగారమ్మపేటలో పశువులకు వైద్యచికిత్సలు చేస్తున్న వైద్యులు

ఆకట్టుకున్న ప్రదర్శన

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కేబీఆర్.ఆచార్యులు ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు ఆకారంలో ఆటస్థలంలో ప్రదర్శన నిర్వహించారు.



సామాజిక ప్రదేశాలను అభివృద్ధి చేయాలి



రూ. పది వేలు అందిస్తున్న న్యాయమూర్తి నాగేశ్వరరావు

గజపతినగరం, న్యూస్‌టుడే: సామాజిక అవసరాలకు కేటాయించిన ప్రదేశాలను ఉద్యానవనాలుగాను, ఇతర సామాజిక అవసరాలకు ఉపయోగపడేలా స్థానిక ప్రజలు అభివృద్ధి చేయాలని గజపతినగరం న్యాయస్థానం న్యాయమూర్తి పి.నాగేశ్వరరావు అన్నారు. శనివారం బోడసింగిపేట కాలనీలో ఉన్న ఆలయం వద్ద స్థలాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతుగా రూ.10 వేలు తన కుమారుడు రఘునందన్ చేతుల మీదుగా స్థానిక పెద్దలకు అందజేశారు. స్థానికుల సహకారంతో సామాజిక ప్రదేశాలను అభివృద్ధి చేస్తే ఆక్రణలు ఉండవని, సామాజిక అవసరాలకు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు జగ్గునాయుడు, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు కె.నాగభూషణరావు, న్యాయవాదులు ముత్యాలనాయుడు, వాసుదేవరాలు, కేఎన్ఎం.శర్మ పాల్గొన్నారు.

గజపతినగరం

అందుబాటులో కైజాలా యాప్

గంట్యాడ, న్యూస్‌టుడే: పార్టీని గ్రామ స్థాయిలో చేరువచేయడానికి, మెజార్టీ ప్రజలు తెదేపాను ఆకర్షించేలా చేయడం కోసం ప్రతి కార్యకర్త కైజాప్ యాప్‌ను వినియోగించుకోవాలని టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు వేమలి చైతన్యబాబు తెలిపారు. శనివారం జిల్లా నాయకులు రేవళ్ల సతీష్‌తో కలసి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం యాప్ వినియోగంపై కార్యకర్తలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.



సాయికృష్ణ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో భోగి మంటలు



సంక్రాంతి గీతాలు ఆలపిస్తున్న విద్యార్థులు

సంక్రాంతి వచ్చిందే తుమ్మెద...

సంక్రాంతి సంబరాలు అప్పుడే మొదలయ్యాయి.. ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రతి పల్లెలో పాఠశాలలలో, కళాశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటేలా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. శనివారం సాయికృష్ణ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణతో యువతీ, యువకులు అలరించారు. ప్రాంగణంలో ముగ్గులు వేశారు. నృత్యాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్. మహందాతనాయుడు, ప్రధానాచార్యులు బి.జగదీశ్వరావు, తదితర అధ్యాపకులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు.

–న్యూస్‌టుడే, బొండపల్లి



ఎం.కొత్తవలస గ్రామ చిన్నారుల గీతాలు



జె.గుమడాంలో విద్యార్థులు వేసిన ముగ్గులను తిలకిస్తున్న అధికారులు

బాధిత కుటుంబానికి పరామర్శ



ఎంపీటీసీ సభ్యురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే అప్పలనాయుడు

వంగర (దత్తిరాజేరు), న్యూస్‌టుడే: మండలంలోని వింధ్యవాసి గ్రామ సమీపంలో జరిగిన రహదారి ప్రమాదంలో మృతి చెందిన వర్క్ఇన్‌స్పెక్టరు నాగూరు ప్రసాద్ కుటుంబాన్ని శాసన సభ్యుడు డా.కొండపల్లి అప్పలనాయుడు శనివారం పరామర్శించారు. మృతుని ప్రసాద్ భార్య ఎంపీటీసీ సభ్యురాలు రాణిని, కుటుంబసభ్యులను ఆయన ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీపరంగా ఎంపీటీసీ సభ్యురాలి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, దత్తిరాజేరు పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కేశవరావు, మండల తెదేపా కన్వీనర్ సత్తిబాబు, చంద్రశేఖర్, నారాయణమూర్తి రాజు, దేవుడు పాల్గొన్నారు.

మెరుగుపడిన రహదారి



పెదమానాపురం రైలు గేటు వద్ద నిర్మిస్తున్న తారు రహదారి

పెదమానాపురం (దత్తిరాజేరు), న్యూస్‌టుడే: మండలంలోని పెదమానాపురం రైలు గేటు వద్ద జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చుతూ తారు రోడ్డు వేస్తుండడంతో వాహనచోదకులు, ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఇప్పటి వరకు రైలు గేటు సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో తరుచూ వాహన ప్రమాదాలు జరిగేవి. గోతులు పూడ్చండి అనే శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. శనివారం రైల్వే గేటు వద్ద గోతులను పూడ్చి రహదారి పరిస్థితిని చక్కదిద్దే పనులు చేపట్టడంతో ప్రజలు ఊరట చెందుతున్నారు.

ప్రభుత్వ పథకాలతో పశు అభివృద్ధి

పెంటశ్రీరాంపురం(గంట్యాడ గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేసినా సంక్షేమ పథకాలతో పశుఅభివృద్ధి జరుగుతుందని పశుసంవర్ధకశాఖ రాష్ట్ర పరిశీలకులు ఎం.శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని పెంట శ్రీరాంపురం పశువైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. పశు అభివృద్ధి కింద ప్రభుత్వం అనేక రాయితీలు అందిస్తుందని, వీటితో ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో డీడీ, ఏడీ రెడ్డికృష్ణ, మ ండల పశువైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

స్కాన్ చేసి విక్రయించాలి



మద్యం దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అబ్కారీ శాఖ సీఐ రాజశేఖరనాయుడు తదితరులు

పాగబగాం(గజపతినగరం), న్యూస్‌టుడే: ప్రతి మద్యం సీసాను కంప్యూటర్‌లో స్కాన్ చేసి విక్రయించాలని, తద్వారా అక్రమ మద్యం విక్రయాలను నిరోధించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గజపతినగరం ఆబ్కారీ శాఖ సీఐ రాజశేఖరనాయుడు అన్నారు. శనివారం పాత బగ్గాం దుకాణాన్ని తనిఖీలు చేశారు. ప్రతి దుకాణంలో హైడానిక్ పాథ్ ఫైడింగ్ సిస్టమ్ (హెచ్‌పీఎఫ్‌ఎస్) ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి దుకాణంలో ఈనెల 10వ తేదీ నాటికి పరికరాలను ఏర్పాటు చేసి విక్రయాలు జరపాలని అన్నారు. ప్రతి సీసాపై ఉండే బార్ కోడ్ స్కాన్ చేయడం వల్ల దుకాణంలో ఉండే మద్యం నిల్వలు, విక్రయాలు ఏరోజు ఎన్ని జరుగుతున్నాయనే అంశాలు తెలుస్తాయన్నారు. మద్యం విక్రయాల్లో పారదర్శకత కల్పించేందుకు ఈ విధానం అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో గొలుసు దుకాణాలు లేకుండా ప్రజలు చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. గజపతినగరం ఎస్‌ఐలు టి.భాస్కరరావు, మన్యాలు, సిబ్బంది పాల్గొన్నారు.

బస్సులు నిలపాలని న్యాయమూర్తి ఆదేశం

గజపతినగరం, న్యూస్‌టుడే: బోడసింగిపేట వద్ద విజయనగరం, సాలూరు డిపోలకు చెందిన అన్ని బస్సులు నిలిపేలా చర్యలు తీసుకోవాలని గజపతినగరం న్యాయమూర్తి పి.నాగేశ్వరరావు రెండు డిపోలకు చెందిన ప్రబంధకులను ఆదేశించారని విజయనగరం డిపో ప్రబంధకుడు వేణుగోపాల్ తెలిపారు. బస్సులు నిలిపి సిబ్బంది అక్కడ సంతకాలు చేసి వెళ్లాలని ఆదేశించారన్నారు.

రహదారి ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు



రోళ్లవాక వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదం

రోళ్లవాక (బొండపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని అంబటివలస పంచాయతీ రోళ్లవాక గ్రామం వద్ద జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం లారీ, ద్విచక్రవాహనం ఢీ కొన్న ప్రమాదంలె ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్.ఐ ఎస్.సుదర్శన్ అందించిన వివరాల ప్రకారం.. సాయంత్రం విజయనగరం నుంచి గజపతినగరం వైపు వస్తున్న లారీ, అదే మార్గంలో ఎదురుగా వెళ్తున్న ద్విచక్రవాహనం ఢీ కొన్నాయి. లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ఎస్ఐ చెప్పారు. ద్విచక్రవాహనంపై వెళుతున్న విజయనగరం పట్టణానికి చెందిన సూరిబాబు(35), బొండపల్లి గ్రామానికి చెందిన గేదెల సూర్యనారాయణ(35)లకు తీవ్రగాయాలయ్యాయన్నారు. వీరిరువురికి కుడి కాళ్లు విరిగిపోయాయన్నారు. క్షతగాత్రులను విజయనగరంలోని ప్రయివేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం స్థానికులు తరలించారన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

కురుపాం

భజన మండలికి అవకాశం

దళాయివలస(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని దళాయివలస శ్రీరామభక్తభజన మండలికి తిరుమలలో భజనకు అవకాశం కలిగినట్లు శనివారం బృంద నాయకుడు గులిపిల్లి తిరుపతి తెలిపారు. 15 మంది సభ్యులతో ఈనెల 19న తిరుపతిలో భజనా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో చట్టవిరుద్ధంగా గొర్రె, కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శనివారం ఎస్‌ఐ హరిబాబునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం గొలుసు దుకాణాలు, నిషేధిత ఖైనీ గుట్కాల అమ్మకాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న రాష్ట్ర పరిశీలకులు సాంబశివరావు, పీవో లక్ష్మీశ

కొమరాడ, న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల ద్వారా గ్రామాలభివృద్ధితో పాటు ప్రజలకు ఆర్థికంగా ఆసరా ఉంటుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు లక్ష్మీశ అన్నారు. శనివారం సాయంత్రం గంగరేగువలసలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు కె. సాంబశివరావు, పీవో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు సాంబశివరావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి భాస్కరరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తెదేపా బీసీ సెల్ అధ్యక్షులు దేవకోటి వెంకటనాయుడు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదనరావు, పీఏసీఎస్ అధ్యక్షులు ఎం. సత్యనారాయణ పాల్గొన్నారు.

కురుపాం, న్యూస్‌టుడే: మండలంలోని జి. శివడ, గుజ్జువాయి, ఉదయపురం, మొండెంఖల్లు పంచాయతీల్లో జన్మభూమి గ్రామసభలను నిర్వహించారు. శనివారం ఉదయపురంలో జరిగిన గ్రామసభలో ప్రజలు పాల్గొని అర్జీలను అందించిన తరువాత బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని సభ నుంచి వెళ్లిపోయారు. రహదారిపై బైఠాయించి నినాదాలు చేశారు. వీరికి ఎంపీపీ ఎ. ఇందిరాకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు శెట్టి పద్మావతి సంఘీభావం తెలిపారు. మొండెంఖల్లు సభలో గౌడు కులస్థులకు గతంలో ఇచ్చిన అంత్యోదయ కార్డులను రద్దు చేయడం అన్యాయమని మాజీ ఎంపీపీ రమణమూర్తితో పాటు స్థానికులు ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి అర్హులందరికీ కార్డులను పునరుద్ధరిస్తామని తహసీల్దారు సూర్యకళ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు అయోధ్య, సుబ్బలక్ష్మి, జాంగిరి, గౌరీశంకరరావు, ఏఎంసీ ఛైర్మన్ కోలా రంజిత్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి రమణమూర్తి, ఎంపీడీవో పైడితల్లి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను అధిగమించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని

ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. శనివారం గొట్టివలసలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పథకాలను సక్రమంగా వినియోగించుకొని ప్రభుత్వానికి సహకరించినప్పుడే మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ డి. ధనుంజయరావు, జిల్లా తెదేపా నాయకులు అక్కేన మధుసూదనరావు, మాజీ ఎంపీపీ మర్రాపు పురుషోత్తం నాయుడు, సర్పంచి బోను కన్నమ్మ, ప్రత్యేకాధికారి ఎస్. పాండురంగ, ఎంపీడీవో జి. పార్వతి, అధికారులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: జన్మభూమి సభల్లో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు పార్వతీపురం ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి సుదర్శన దొర అన్నారు. శనివారం ఎంపీడీవో ఆధ్వర్యంలో నెల్లికెక్కువ, తహసీల్దారు వెంకటరమణ ఆధ్వర్యంలో రాయఘడజమ్ము పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తాడంగి సాయమ్మ, జడ్పీటీసీ సభ్యులు భాస్కరరావు, సర్పంచులు జ్యోతి, శాంతమ్మ, ఎంఈవో టి. శంకరరావు, సీడీపీవో విజయలక్ష్మి, ఏడీఏ శంకరరావు పాల్గొన్నారు.

నిరసనల హోరు: బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పొందంటూ కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లోని గిరిజనులు నిరసనలు చేపడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అన్ని పంచాయతీల్లోను ప్లకార్డులు పట్టుకుని ఆందోళన చేస్తున్నారు. శనివారం సీపీఎం నాయకులు మండంగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాయఘడజమ్ము పంచాయతీల్లో నిరసన తెలియజేశారు.



చినగుడబలో పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉషాసరస్వతి, తహసీల్దారు రాధాకృష్ణ



గొట్టివలసలో జాబ్ కార్డులు పంపిణీ చేస్తున్న విజయరామరాజు

చినగుడబ, వల్లరిగుడబ(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు అర్హులకే అందేలా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ జి. ఉషాసరస్వతి అన్నారు. శనివారం చినగుడబలో తహసీల్దారు రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి గ్రామసభకు ఆమె హాజరై మాట్లాడారు. అర్హులను గుర్తించడంలో వివాదాలు జరగకుండా జాగ్రత్తలు పడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు కలమట చిన్నమ్మలు, గోవిందబాబునాయుడు, తెదేపా నాయకులు కాళీప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ప్రభుత్వ అందిస్తున్న పథకాలు వినియోగించుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు డొంకాడ మంగమ్మ అన్నారు. శనివారం మండలంలోని కొండచిలకాం, పీటీమండ, గడసింగుపురం, డంగబద్ర గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి, ప్రత్యేక ఉప కలెక్టరు కె. సాల్మన్‌రాజు మాట్లాడుతూ వంద శాతం మరుగుదొడ్ల కార్యక్రమం చురుగ్గా చేపడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు కేవీఎస్. భాస్కరరావు, ఎంపీడీవో శ్యాంసుందర్, ఇతర శాఖల అధికారులు, కురుపాం ఏఎంసీ మాజీ అధ్యక్షులు డొంకాడ రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు దత్తి లక్ష్మణరావు, సర్పంచులు పాల్గొన్నారు.



గడసింగుపురంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యురాలు డొంకడ మంగమ్మ



మొండెంఖల్లులో అంత్యోదయ కార్డుల రద్దుపై ప్రశ్నిస్తున్న గ్రామస్థులు



నెల్లికెక్కువలో బీమాపత్రాలను అందజేస్తున్న ఆర్డీవో తదితరులు

ఉద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటం

కొమరాడ, న్యూస్‌టుడే: రైల్వేలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎంత సుఖముందో అంతకు మించిన కష్టం ఉంటుందని ఈస్టుకోస్టు రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ సంఘ (బొబ్బిలి బ్రాంచ్)నాయకులు సోమేశ్వరరావు, పి. శ్రీనువాసరావు అన్నారు. శనివారం గుమడ రైల్వేస్టేషన్లో క్యాలెండర్లు, ఉద్యోగుల విధుల సూచిక పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై సంఘం ఎప్పుడూ పోరాడుతుందన్నారు. కొత్త వేతన సవరణ కూడా జరిగిందన్నారు. రైల్వే గేట్ల వద్ద విధుల నిర్వహిస్తున్న కీపర్లు, ట్రాక్‌మేన్లు, పట్టాలు తనిఖీలు చేపడుతున్న సిబ్బంది సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ సహాయక కార్యదర్శి బి. ఆదినారాయణ, కోశాధికారి పి. శ్రీనువాసరావు (స్టేషన్ మాస్టర్) పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

కొమరాడ, న్యూస్‌టుడే: ఈనెల 9న పార్వతీపురంలో జరిగే సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ మండల కన్వీనరు కొల్లి సాంబమూర్తి కోరారు. శనివారం కూనేరు సంతలో ర్యాలీ నిర్వహించి గిరిజనులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ నిబంధనలు వల్ల రైతులు కూలీలుగా మారుతున్నారన్నారు. పెత్తందారులకే కేంద్రం కొమ్ముకాస్తుందని ఆరోపించారు. అనంతరం గోడ పత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో హిమరిక రామారావు పాల్గొన్నారు.

బస్సును పునరుద్ధరించాలి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: విజయనగరం నుంచి గుమ్మలక్ష్మీపురం మీదుగా ఒడిశా పాంతమైన గుణుపూర్ వెళ్లే ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. గత వారంరోజుల నుంచి సేవలు నిలిచిపోవడంతో ఒడిశా ప్రాంతానికి రాకపోకలకు ఇబ్బందులు తప్పటం లేదని, బస్సు సర్వీసు ఉన్నట్లయితే వర్తక, వ్యాపారులతో పాటు ఉద్యోగులకు కూడా ఉపయోగపడుతుందని, ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు సేవలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని వర్తక సంఘ నాయకులు గంటా జగదీశ్వరరావు, కోరాడ మన్మథరావు, లాబాల నరేష్, బోటు లక్ష్మినారాయణ కోరారు.

ఎంఈవోగా బాధ్యతల స్వీకరణ

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: మండలానికి ఇన్‌ఛార్జి ఎంఈవోగా ముడిలి శ్రీనివాసరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గతంలో ఉన్న ఎంఈవో శ్రీరాములునాయుడు జూన్ నెలలో ఉద్యోగ విరమణ చేయడంతో గరుగుబిల్లి ఎంఈవోగా పనిచేస్తున్న నాగభూషణరావు జియ్యమ్మవలసకు అదనపు బాధ్యతలు నిర్వహించేవారు. దీంతో జియ్యమ్మవలస జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీనివాసరావుకు ఇన్‌ఛార్జి ఎంఈవోగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేలా కృషిచేస్తానన్నారు.

నేడు 5కె రన్

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా జనవరిఏడో తేదీ ఉదయం మండల కేంద్రంలో ఐదు కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు కేవీఎస్. భాస్కరరావు తెలిపారు. ఈ సందర్భంగామాట్లాడుతూ ఉదయంఎనిమిది గంటలకు జియ్యమ్మవలస నుంచి ప్రారంభమయ్యే దీనికి అధికారులు, ప్రజలు భాగస్వామ్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

మూడురోజులే సేవలు..!

తాడికొండ(గుమ్మలక్ష్మీపురం), న్యూస్‌టుడే: మండలంలోని తాడికొండలో మూడేళ్ల కిందట ఏర్పాటు చేసిన బీఎస్ఎన్ఎల్ సెల్ టవరు దిష్టిబొమ్మను తలపిస్తోంది. టవరు ఏర్పాటు చేయడంతో సమాచార సేవలు మెరుగుపడతాయని ఆశపడిన గిరిజనులకు నిరాశే మిగిలింది. కేవలం మూడు రోజుల మాత్రమే టవరు ద్వారా సేవలందాయని, అనంతరం అధికారులు పట్టించుకోకపోవడంతో ఇబ్బందులు తప్పటంలేదని గిరిజనులు వాపోతున్నారు.

మొక్కలు నాటి కాలుష్యాన్ని తరిమికొట్టండి



మొక్కలను నాటుతున్న వెంకటనాయుడు, ఎంపీడీవో

కొమరాడ, న్యూస్‌టుడే: గ్రామంలో, రహదారులుకు ఇరువైపులా మొక్కల నాటి మంచిగా సంరక్షించుకుంటే కాలుష్యం దరిచేరకుండా ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని స్వామి సేవా సమితి అధ్యక్షులు, తెదేపా బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవకోటి వెంకటనాయుడు అన్నారు. శనివారం అర్తాం, సీతమాంబపురం సమీపంలో రహదారికి ఇరువైపులా ఎంపీడీవో రామారావు, ఉప తహసీల్దారు సూర్యనారాయణ మొక్కలు నాటారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కురుపాం, న్యూస్‌టుడే: పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్థానిక వైరిచర్ల కిశోర్‌చంద్రదేవ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతిరావు అన్నారు. శనివారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యావరణంపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలోని మొక్కలను నాటారు.

పార్టీని బలోపేతం చేయాలి

కురుపాం, న్యూస్‌టుడే: కురుపాం నియోజవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి కమిటీలు కృషిచేయాలని భాజపా జిల్లా అధ్యక్షులు జగన్మోహనరావు కోరారు. శనివారం కురుపాంలో నియోజకవర్గం స్థాయి నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కురుపాం నియోజవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిమ్మక జయరాజు పోటీచేస్తారని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో వివరించి అభ్యర్థి గెలుపునకు అవిశ్రాంతంగా పనిచేయాలని కోరారు. అనంతరం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రతులను ప్రదర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి. సన్యాసిరాజు, వి. శ్రీరాములునాయుడు, ఎన్. ధూళికేశ్వరరావు, పరిశీలకులు సత్యమూర్తి, పి. భారతి, ఆగూరు వైకుంఠరావు పాల్గొన్నారు.



పథకాల ప్రతులను ప్రదర్శిస్తున్న నాయకులు

కురుపాం

నీటి దాతా సుఖీభవ


తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న సన్యాసమ్మ

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని తోటపల్లి గ్రామంలో శనివారం జట్టు సంస్థ ఛైర్మన్ డి.పారినాయుడు తల్లి సన్యాసమ్మ తాగునీటి పథకాన్ని ప్రారంభించి ప్రజలకు తాగునీటిని అందించారు. వివరాల్లోకి వెళితే. .. కొన్నాళ్ల కిందట విజయనగరం జిల్లాలో నాబార్డు ఏజీఎంగా ఈ.శ్రీనివాసరావు పనిచేసేవారు. ప్రస్తుతం ఈయన ఒడిశా రాష్ట్రం రాయ్‌పూర్‌కి బదిలీ అయ్యారు. అప్పట్లో ఆయనకు తోటపల్లి గ్రామస్థులు తమకు తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని వివరించారు. దీనికి స్పందించిన ఆయన రూ.లక్ష వ్యయంలో మినీ రక్షిత మంచి నీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పాడి రైతులు వినియోగించుకోవాలి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: పండగ నగదు బదిలీ పథకాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలని విశాఖ డెయిరీ ప్రబంధకులు రెడ్డి వరప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని జియ్యమ్మవలస, డంగబద్ర, చినమేరంగి పాలశీతల కేంద్రంలో పాడిరైతులకు పండగ నగదు బదిలీ నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 2016 నుంచి 2017 మార్చి వరకు పాలు పోసిన రైతులకు నగదు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు కేఆర్.శంకరరావు, వెటర్నరీ క్షేత్ర సహాయకులు ఎల్.అప్పలనాయుడు పాల్గొన్నారు.


నగదును అందజేస్తున్న వరప్రసాద్, తదితరులు

సంబరంగా ముగ్గుల పోటీలు

గరుగుబిల్లి,న్యూస్‌టుడే: గొట్టివలస ఎంపీపీ పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనువాసరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో బోను భార్గవి ప్రథమ, కె.సూర్యకుమారి ద్వితీయ, నల్ల దీపి తృతీయ స్థానంలో నిలిచారు. వీరికి ఎంపీడీవో జి.పార్వతి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వై.అనూరాధ, పి.రాజ్యలక్ష్మి, బి.శ్రీనువాసరావు పాల్గొన్నారు.

యువతకు ఉచిత శిక్షణ

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ఐటీడీఏ ఆధ్వర్యంలో టాటా స్రైవ్ కంపెనీ ఆర్ట్సు కళాశాల ఆవరణలో ఈనెల 8న ఉదయం 10 గంటలకు స్వయం ఉపాధి కల్పనకు ఉచిత శిక్షణకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ సంచాలకులు ఎస్.శ్రీనువాసరావు శనివారం ఓ ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ 6 నెలలు, ఆటోమొబైల్ టెక్నీషియన్ 3 నెలలు, ఆటోమొబైల్ సేల్, విద్యుత్ సహాయకులు తదితర శిక్షణలు ఉచితంగా ఇస్తామన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 93989 17283, 97040 56037 నంబర్లలో సంప్రదించాలన్నారు.

నేటి గ్రామసభల వివరాలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మండలంలోని దుడ్డుఖల్లు, బాలేసు పంచాయతీల్లో ఆదివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరి తెలిపారు.

పోటాపోటీగా క్రికెట్ పోటీలు

రావివలస(గరుగుబిల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని రావివలస ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శనివారం రావివలస ఫ్రెండ్సుయూత్, అంబేడ్కర్‌నగర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో 89 పరుగులు చేసి ప్రత్యేర్థి జట్టుపై ఫ్రెండ్సుయూత్ జట్టు ఘనవిజయం సాధించింది.


తలపడుతున్న ఇరు జట్లు

నెల్లిమర్ల

రామతీర్థంలో పూజలు

రామతీర్థం(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ఉదయం 5.00 గంటలకు సుప్రభాత సేవ, 6.30 నుంచి 7.00 బాలభోగం, 7.00 నుంచి 11.30 సుందరకాండ హవనం, సర్వదర్శనాలు, నిత్యకల్యాణం, 11.30 నుంచి 12.15 మహానివేదన, రాజభోగం, మధ్యాహ్నం 12.15 నుంచి రాత్రి 7.00 గంటల వరకు సర్వదర్శనాలు, రాత్రి 7.00 గంటల నుంచి 8.00 గంటల వరకు బాలభోగం, 8.00 తర్వాత స్వామివారికి పవళింపు సేవ.

పశువుల్లో గర్భకోశ వ్యాధులకు టీకాలు తప్పనిసరి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో ఉన్న పశువులకు గర్భకోశ వ్యాధులకు టీకాలను తప్పనిసరిగా వేయాలని పశువైద్యశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు అన్నారు. శనివారం నెల్లిమర్లలోని 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో పశువులకు టీకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీలోని నెల్లిమర్ల, జరజాపుపేట ప్రాంతాల్లో ఉన్న పశువులకు చికిత్సలు నిర్వహించామని అన్నారు.

కనిపిస్తే జాగా.. వేస్తున్నారు పాగా!

☛ కొండలను సైతం వదలని అక్రమార్కులు.. ☛ పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం



రాజాపులోవ దిగువ కొండపై ప్రభుత్వ భూమి అంటూ ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డు

న్యూస్‌టుడే, భోగాపురం

భోగాపురం మండలంలో పలు ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయి. జాయతీ రహదారిలో విశాఖనగరానికి సమీపంలో ఉన్న రాజాపులోవ కొండపై కబ్జాల పర్వం కొనసాగుతోంది. ఇక్కడ సెంటు భూమి రూ.లక్షలు విలువ చేస్తుడడంతో కనిపిస్తే జాగా వేసేస్తున్నారు పాగా. ఖాళీ స్థలాల్లో పాకలు వేసి తమదేనని వాదిస్తున్నారు. ఇక్కడ ఆక్రమణల గురించి అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిస్తున్నాయి. రాజాపులోవ ప్రాంతంఒ సెంటు స్థలం రూ.4లక్షలకు పైగా పలుకుతోంది. దీంతో గుట్ట ప్రదేశంలో ఇప్పటికే కొంతమేర కొందరు ఆక్రమించుకొని పక్కా గృహాలు నిర్మించుకున్నారు. ఇప్పుడు అక్కడక్కడ ఉన్న ఖాళీ స్థలాల్లోనూ నాయకుల అండతో కొందరు కమ్మల పాకలు వేసి పాగా వేస్తున్నారు. ఇది ప్రభుత్వం స్థలం.. ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా చట్టరీత్యా నేరం అంటూ హెచ్చరిక బోర్డులు పెట్టడం తప్ప అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో రెండురోజులకే ఆ బోర్డులను ఆక్రమణదారులు తొలగించి పారేస్తున్నారు. ఆర్టీవో కార్యాలయానికి కేటాయించిన స్థలం వెనుక 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇప్పటికే ఈ భూమిని కొందరు స్వాధీనం చేసుకోవడమే కాకుండా ఇతరులకు ఇళ్లస్థలాలుగా అమ్మకాలు సాగించిన పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రాంతానికి చెందిన కొందరు దళారులు ఇదే పనిలో ఉంటూ స్థలాల ఆక్రమణలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. తీరా అధికారులు అడిగితే తమకేం తెలియదని తప్పుకొంటున్నారు. తప్పుకుంటున్నారు. ఇలాంటి ఆక్రమణలు గతంలో తోటపల్లి, రాజాపులోవ దిగువ ప్రాంతాల్లో చోటుచేసుకున్నా యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తోంది. రూ.కోట్ల విలువైన భూములు కబ్జాదారుల చేతిలోకి వెళ్లకముందే ఉన్నాతాధికారులు చొరవ తీసుకుని ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



అదే ప్రాంతంలో బోర్డు తొలగించి ఆక్రమణలు

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

మండలవ్యాప్తంగా ప్రభుత్వ భూముల గురించి ఇప్పుడిప్పుడే అవగాహన ఏర్పడుతోంది. ఎవ్వరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు తేలితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వారిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు వెనుకాడం. నిబంధనల ప్రకారం 2014కి ముందు ప్రభుత్వ స్థలంలో పక్కా గృహాలు నిర్మించుకొని.. రేషన్‌కార్డు, విద్యుత్తు కనెక్షన్, ఆధార్‌కార్డు ఉన్నట్లైతే అక్కడ నివాసం ఉన్నట్లు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. అప్పుడు పరిశీలించి అర్హులైన వారికి ఆయా స్థలాలు క్రమబద్ధీకరించేందకు అనుమతులు లభిస్తాయి. ఇలా చేయకుండా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవు.

– శ్రీకాంత్, తహసీల్దారు, భోగాపురం

థామస్‌పేటలో ఇళ్ల నిర్మాణానికి హైకోర్టు ఉత్తర్వులు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని థామస్‌పేటలో అగ్నిప్రమాద బాధితులతో పాటు 43 మంది పేదలకు చెందిన ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని ఎయిమ్స్ విద్యాసంస్థలు, ఆనంద్ ఫౌండేషన్ అధినేత కడగల ఆనంద్‌కుమార్ తెలిపారు. శనివారంఅగ్నిప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ థామస్‌పేట ప్రాంతంలో గత 70 ఏళ్లుగా పూరిళ్లలో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల నిర్మాణం గురించి హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని చెప్పారు. ఇటీవల బాధితుల సమస్యలపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశామన్నారు. దీనిలో భాగంగా ఈనెల 4న కోర్టు ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ప్రస్తుతం ఇక్కడ 43 మంది బాధితులకు సిమెంట్ రేకులతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టుకోవచ్చన్నారు. భవిష్యత్తులో మరో 100 ఇళ్లకు సిమెంట్ రేకులు వేసుకొనేందుకు అవకాశం కల్పించేలా కృషి చేస్తామని చెప్పారు. ఇక్కడ ఇళ్ల నిర్మాణాలను రెవెన్యూ, పోలీసు అధికారులు అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు కోర్టు తీసుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆల్తి శ్రీనివాసరావు, రెడ్డి వేణు, పతివాడ శంకర్రావు, పోతునాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు చక్రధర్, స్థానికులు జోగారావు, అప్పలనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో హైకోర్టు ఉత్తర్వులను చూపిస్తున్న ఎయిమ్స్ విద్యాసంస్థల అధినేత ఆనంద్‌కుమార్ తదితరులు

కూరగాయల ధరలు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: పూసపాటిరేగ మార్కెట్‌లో శనివారం కూరగాయల ధరలిలా ఉన్నాయి. (కిలో రూ.ల్లో): వంగ 22, టమోట 15, పొడవు చిక్కుడు 18, పొట్టిచిక్కుడు 20, దొండ 20, బీర 22, ముల్లంగి 28, క్యాబేజి 15, ఆనపకాయ 12, కాకర 40, క్యారెట్ 62, ఉల్లి 32, బంగాళాదుంపలు 14, పచ్చిమిర్చి 70, బెండ 22, క్యాప్సికం 32.

వైద్య శిబిరానికి స్పందన

సారిపల్లి(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: మండలంలోని సారిపల్లి గ్రామంలో మహారాజ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ 5వ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. మిమ్స్ ఆసుపత్రి వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలో పచ్చదనం- పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఎస్. తిరుమల సంతోష్‌కుమార్, సర్పంచి రాయి విభీషణరావు, గ్రామపెద్దలు బి. ఆదినారాయణ, పి. వెంకటరావు, ఎస్. బాబూరావు, సామాజిక కార్యకర్త అబ్దుల్ రవూఫ్, ప్రిన్సిపల్ కల్యాణి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆలోచనలు అపురూపం



వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రాజెక్టులను తిలకిస్తున్న విద్యార్థులు

భోగాపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆలోచనలు ఎంతో సృజనాత్మకంగా ఉన్నాయని, వారు ప్రాజెక్టుల రూపకల్పనతో పాటు ప్రతీ ఒక్క అంశాన్ని చక్కగా వివరించడం బాగుందని అవంతి పాలిటెక్నికల్ ప్రిన్సిపల్ బాలమురళి అన్నారు. శనివారం ఆ కళాశాలలో భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ మండలాలలకు చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులు

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

తయారు చేసిన ప్రాజెక్టులతో ఏర్పాటైన వైజ్ఞానిక ప్రదర్శన అందరిని ఆకట్టుకంది. భీమిలి పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ పి.వి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించారు. ముప్పయి పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు. వారు రూపొందించిన ప్రాజెక్టుల ప్రత్యేకతలను సందర్శకులకు వివరించారు. ఈ ప్రదర్శనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను డెంకాడ మండలం అక్కివరం ఉన్నతపాఠశాల, ఆదర్శపాఠశాల, భోగాపురం ఉన్నత పాఠశాల వరుసగా పొందాయి. నాలుగో బహుమతి డెంకాడ మండలం రఘుమండ ఉన్నతపాఠశాల పొందింది. ఈ మేరకు నిర్వాహకులు ప్రకటించి, ఆయా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ చందుసుబ్బారావు, నిర్వహణాధికారి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కొత్తపేట(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ పీవోలు చంద్రశేఖర్, ఆర్‌కే. నిక్కి తెలిపారు. శనివారం కొత్తపేట, సువ్వానిపేట గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహారాజ కళాశాల హెచ్‌వోడీ ఆర్. ప్రమీల, వాలంటీర్లు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

నెల్లిమర్ల- సాయిసుభద్ర: ఎంసీఏ, శ్రీనివాస: సారథి
భోగాపురం- గోపాలకృష్ణ: ఎంసీఏ
పూసపాటిరేగ- సాయికృష్ణ: ఒక్క క్షణం

విద్యా విషయక మేళా ప్రారంభం

పెదతాడివాడ (డెంకాడ), న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా పెదతాడివాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యా విషయక మేళాను ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ మలవిసర్జనపై విద్యార్థులు ఏర్పాటుచేసిన చిత్ర ప్రదర్శనను, సైన్సు ప్రదర్శనను ఎమ్మెల్యే తిలకించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ కంది చంద్రశేఖర్, జెడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ, ఎంపీడీవో నిర్మలాదేవి, సీహెచ్‌సీ ఛైర్మన్ పతివాడ తమ్ము నాయుడు, సర్పంచి కరుమజ్జి వెంకటరత్నం, నాయకులు రామకృష్ణరాజు, పడాల చిన్నారావు, కోరాడ రమణ, హెచ్‌ఎం సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో మేళాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పతివాడ

'మోదవలస ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

పెదతాడివాడ (డెంకాడ), న్యూస్‌టుడే: డెంకాడ మండలం మోదవలస గ్రామంలో శుక్రవారం జరిగిన కొట్లాట కేసుపై సమగ్ర విచారణ జరిపించాలని తెదేపా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పెదతాడివాడ గ్రామంలో ఎంపీపీ కంది చంద్రశేఖర్, జెడ్పీటీసీ సభ్యులు పతివాడ అప్పలనారాయణ విలేకరులతో మాట్లాడారు. బోగస్ ఇళ్ల పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడంతో పాటు తప్పుడు అట్రాసిటీకి సంబంధించిన ఫిర్యాదులపై న్యాయ విచారణ చేయాలని కోరారు. ఈ నెల 5వ తేదీన మోదవలసలో నిర్వహించిన జన్మభూమి సభలో జరిగిన సంఘటనపై జిల్లా, రాష్ట్ర స్థాయి దళిత సంఘాల నేతలు, అధికారులతో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు. ముఖ్యంగా ఆయా సంఘటనలకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడుపై అసత్య ఆరోపణలు చేస్తున్న గండ్రేటి అప్పన్న, ఆయన కుమారుడు గణేష్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో భోగాపురం సీహెచ్‌సీ అధ్యక్షులు పతివాడ తమ్మునాయుడు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు కాగితాల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

దళితులకు రక్షణ కల్పించాలి

మోదవలస(డెంకాడ), న్యూస్‌టుడే: డెంకాడ మండలం మోదవలస గ్రామంలో దళితులకు రక్షణ కల్పించాలని సీఐటీయూ, కుల వివక్ష పోరాట సమితి నాయకులు ఎ.జగన్మోహనరావు, ఆర్. ఆనంద్ డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. శనివారం మోదవలసలో బాధితులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లిన వారిని మార్గ మధ్యలోనే అడ్డుకొని దాడి చేయడం దారుణమన్నారు. ఇంత జరిగినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించడం అన్యాయమని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కుమారుడు భూఆక్రమణలకు అడ్డూఅదుపు లేదని ఆరోపించారు.

నెల్లిమర్ల

మండల స్థాయిలో అవగాహన ర్యాలీ

భోగాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఉచిత విద్య అందించేలా తీసుకుంటున్న నిర్ణయం ఎంతో బాగుందని, దీనిపై మండల స్థాయిలో అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా భోగాపురం ఆదర్శపాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



తెదేపా హయాంలో పారదర్శక పాలన

జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే పతివాడ



పెదతాడివాడ గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పతివాడ

పెదతాడివాడ/గునుపూరుపేట(డెంకాడ), న్యూస్‌టుడే: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పారదర్శక పాలన సాగుతోందని, అందుకే జన్మభూమి కార్యక్రమం విజయవంతం అవుతోందని ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. అయిదో విడత 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెదతాడివాడ, గునుపూరుపేటల్లో గ్రామసభలు జరిగాయి. పెదతాడివాడ గ్రామసభకు ఎమ్మెల్యే పతివాడ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీలకు అతీతంగా పారదర్శకంగా పథకాలు అమలు అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిబద్ధత, నిజాయితీతో పాలన అందిస్తున్నారన్నారు. ఈసందర్భంగా పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలంటూ పలువురు అర్జీలు ఇచ్చారు. గునుపూరుపేట యాతపేటలో సీసీ కాలువలు నిర్మించాలని, విద్యుత్తు స్తంభాలు వేయాలని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంది చంద్రశేఖర్, జడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ, సీహెచ్‌సీ ఛైర్మన్ పతివాడ తమ్మునాయుడు , పతివాడ అప్పలనాయుడు, ఎంపీడీవో నిర్మలాదేవి, తహసీల్దారు రామకృష్ణ, ఆయా గ్రామాల సర్పంచులు కరుమజ్జి వెంకటరత్నం, పైల కుమారి , ఎమ్పీటీసీ సభ్యులు పైల వెంకటపద్మావతి, గాదిపల్లి సంతోషి, నాయకులు కోరాడ రమణ, పడాల చిన్నారావు, వివిధ శాఖల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ చంద్రన్న బీమా పథకం అమలు చేస్తుందని కమిషనర్ టి.జయరాం అన్నారు. శనివారం నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలోని బైరెడ్డివీధి రామమందిరం వద్ద జన్మభూమి వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులకు పింఛన్లు, రేషన్‌కార్డులను అందజేస్తోందన్నారు. నగర పంచాయతీలో జీ+3 గృహాలను నిర్మిస్తోందన్నారు.. ప్రస్తుతం లబ్ధిదారుల నుంచి గృహనిర్మాణానికి అంగీకార పత్రాలను స్వీకరిస్తున్నామని ఆయన చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న బీమా బాండ్లు, విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పత్రాలను అందజేశారు. జన్మభూమి కమిటీ సభ్యులు లెంక అప్పలనాయుడు, బైరెడ్డి నాగేశ్వరరావు, చిక్కాల సాంబశివరావు, అవనాపు సత్యనారాయణ, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు బైరెడ్డి లీలావతి, టీఎంసీ ఇన్‌ఛార్జి గేదెల రాము, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నెల్లిమర్ల వార్డు సభలో చంద్రన్న బీమా గురించి వివరిస్తున్న బీమా మిత్ర

పేదల్లో సంతోషం నింపేందుకే ..

పసుపాం(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: పేదల్లో సంతోషం నింపేందుకే ప్రతిఏటా సంక్రాంతి ముందు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని మండలాధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు అన్నారు. శనివారం పసుపాం, కొల్లాయవలస పంచాయతీల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో అనేక కార్యక్రమాలను చేపడుతోందన్నారు. అందులోభాగంగా సీసీ రహదారులతో పాటు తాగునీటి కల్పన, మరుగుదొడ్లు వంటివి నిర్మిస్తోందన్నారు. అనంతరం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ప్రసాదరావు, మండల ప్రత్యేకాధికారి సునీల్‌రాజ్‌కుమార్, ఎంపీడీవో నారాయణరావు, సర్పంచులు కంది వెంకటరమణ, పైడి పార్వతీశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పసుపాం గ్రామసభలో అధికారులతో కలిసి ప్రమాణం చేయిస్తున్న ఎంపీపీ చిన్నంనాయుడు

రావాడలో నిరసన వెల్లువ

రావాడ(భోగాపురం), న్యూస్‌టుడే: మండలంలోని రావాడ పంచాయతీలో సమస్యలు వేధిస్తున్నా అధికారులు దృష్టిసారించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపీపీ కర్రోతుబంగార్రాజు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ డీఎస్ఎన్.రాజు, గ్రామ నాయకులు ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడుకు విన్నవించారు. శనివారం జరిగిన ఆగ్రామంలో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో సమస్యలపై నిరసన వెల్లువెత్తింది. ఏ అధికారిని అడిగినా ఇదిగో అదిగో అంటూనే కాలం వెలబుచ్చుతున్నారని, సమస్యలు పదిలంగానే ఉంటున్నాయని ఎంపీటీసీ సభ్యుడు అప్పరభుక్త సూర్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. రావాడ గొల్లపేటలో అగ్నిప్రమాదం జరిగి 30 గృహాలకు పైగా కాలిపోయినా బాధితులను ఆదుకొనే చర్యలు లేవన్నారు. రావాడ నుంచి జాతీయరహదారికి వెళ్లే అవనాం కూడలి వరకు రహదారి పూర్తిగా పాడైనా.. పరిస్థితుల్లో మార్పు లేదన్నారు. ఈ సమస్యలపై గ్రామస్థులకు సర్ది చెప్పాల్సి వస్తోందన్నారు. తక్షణమే పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.



రావాడ గ్రామసభలో ఉపతహసీల్దారు సత్యనారాయణను ప్రశ్నిస్తున్న మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాజు

భోగాపురం, న్యూస్‌టుడే: విమానాశ్రయానికి సంబంధించి 5311 ఎకరాల భూమి అవసరమని ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినా.. ఆ తరువాత 2700 ఎకరాలు సరిపోతుందని తేల్చి స్పష్టం చేసిందని, మిగిలిన భూములకు రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేయడంపై సబబు కాదని ఏఎంసీ మాజీ అధ్యక్షులు దాట్ల సూర్యనారాయణరాజు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే నారాయణస్వామి నాయుడు సమక్షంలో ఉపతహసీల్దారు సత్యనారాయణను ఆయన ప్రశ్నించారు. రెండేళ్లపాటు భూములను ఇలా బందీ చేసి రైతులను చుక్కల్ని చూపించడం తగదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ విషయంపై కలెక్టరు దృష్టికి తీసుకెళ్తానని ఉపతహసీల్దారు సమాధానం చెప్పారు.

తంగుడిబిల్లి(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా వినియోగించుకోవాలని మండల ప్రత్యేకాధికారి కె.జీవన్‌బాబు, ఎంపీపీ సువ్వాడ వనజాక్షి కోరారు. శనివారం మండలంలోని తంగుడిబిల్లి గ్రామంలో జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం పెట్టుబడి నిధిని విడుదల చేసిందని, అర్హులైన రైతులకు రుణమాఫీ అమలు చేసిందని చెప్పారు. మహిళలకు రాయితీపై గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తోందన్నారు. ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని వారు కోరారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.రాజ్‌కుమార్, ఎంఈవో అంబళ్ల కృష్ణారావు, ఉప తహసీల్దార్ షేక్ ఇబ్రహీం, మండల జన్మభూమి కమిటీ సభ్యులు సువ్వాడ రవిశేఖర్, పోతల రాజప్పన్న, సర్పంచి కురిమినేని వెంకటరమణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



తంగుడిబిల్లి గ్రామసభలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రత్యేకాధికారి జీవన్‌బాబు, ఎంపీపీ వనజాక్షి

ప్రతి ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలి

మధుపాడ(నెల్లిమర్ల), న్యూస్‌టుడే: ప్రతి ఇంటికీ తప్పనిసరిగా మరుగుదొడ్లను నిర్మించుకోవాలని తహసీల్దార్ కె. చిన్నారావు, మండల జన్మభూమి కమిటీ సభ్యుడు సువ్వాడ రవిశేఖర్ కోరారు. శనివారం మండలంలోని మధుపాడలో జన్మభూమి గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గామాల్లో మహిళల ఆత్మగౌరవం కాపాడేందుకు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. పేదలందరూ సంతోషంగా సంక్రాంతి పండగ చేసుకొనేందుకు ప్రభుత్వం ఉచితంగా నిత్యావసర సరకులను అందజేస్తోందన్నారు. జిల్లాలోనే మధుపాడను మొట్టమొదటిసారిగా ఓడీఎఫ్ గ్రామంగా జిల్లా కలెక్టర్ వివేక్ యాద్ ప్రకటించారని గుర్తుచేశారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు, విద్యార్థులకు ఉపకారవేతనాలు, డ్వాక్రా మహిళలకు చెక్కులు అందజేశారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ హెచ్. భానోజీరావు, ఎవో ఎం. సూరినాయుడు, సర్పంచి తోట రాజేశ్వరి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నల్లం శ్రీనివాసరావు, గ్రామపెద్ద మల్లిపాముల సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.



మధుపాడలో చంద్రన్న కానుకలు అందజేస్తున్న తహసీల్దార్ చిన్నారావు, జన్మభూమి కమిటీ సభ్యుడు రవిశేఖర్

నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు

కుమిలి(పూసపాటిరేగ), న్యూస్‌టుడే: మండలంలోని కుమిలి పంచాయతీలో పలు ప్రారంభోత్సవాలను మంత్రి సుజయకృష్ణ రంగారావు చేతులమీదగా ఆదివారం ప్రారంభించనున్నట్లు తెదేపా జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు తెలిపారు. ఉపాధిహామీ పథకం నిధులతో రూ.25 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. అదేవిధంగా రూ.25లక్షల వ్యయంతో నిర్మించిన రక్షితమంచి నీటిపథకాన్ని ప్రారంభించి అనంతరం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నెల్లిమర్ల మండలంలోని దన్నానపేట గ్రామానికి చేరుకుని అక్కడ రూ.6.50 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించి, జన్మభూమి గ్రామసభలో పాల్గొంటారని తెలిపారు.

మండలస్థాయి కబడ్డీ విజేత భోగాపురం

భోగాపురం, న్యూస్‌టుడే: మండలస్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో భోగాపురం ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో విజయం సాధించారు. శనివారం ఉదయం భోగాపురంలో నిర్వహించిన ఈ పోటీల్లో 15 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రతి పాఠశాలలో జరుగుతున్న ఈ పోటీలను మండలస్థాయిలో భోగాపురం వేదికైంది. ముంజేరు ఉన్నత పాఠశాల పీడీ నాగన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో భోగాపురం, ముంజేరు, బాలికల విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో కొత్తచెరుకుపల్లి, భోగాపురం గెలుపొందాయి.



కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన భోగాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య



మాట్లాడుతున్న జిల్లా వృత్తివిద్య శాఖాధికారి గోవిందరావు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగానే ప్రాథమిక స్థాయి నుంచి విదేశీ విద్య వరకూ ఖర్చు భరించేందుకు ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నట్లు జిల్లా వృత్తి విద్యాధికారి టి.గోవిందరావు అన్నారు. పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వార్షిక వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు, నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నర్శింహమూర్తి, విశ్రాంతా ప్రిన్సిపల్ అప్పారావు, ఎస్ఐ కళాధర్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

రైళ్ల రాకపోకల సమాచారం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల రైల్వేస్టేషన్ నుంచి ఇటు విశాఖపట్నం, అటు పలాస వైపు వెళ్లే ప్యాసింజరు రైళ్ల రాకపోకల వేళలు ఇలా ఉన్నాయి. పలాస నుంచి విశాఖపట్నం వైపు ఉదయం 07.31 గంటలకు, 11.41 గంటలకు, మధ్యాహ్నం 03.19 గంటలకు, విశాఖపట్నం నుంచి పలాస వైపు ఉదయం 09.32 గంటలకు, మధ్యాహ్నం 01.32 గంటలకు, రాత్రి 08.13 గంటలకు స్టేషన్లో రైళ్లు బయలుదేరుతాయని రైల్వే అధికారులు తెలిపారు.

పార్వతీపురం

ధర్నాను విజయవంతం చేయండి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పింఛను బిక్ష కాదని ఉద్యోగి హక్కు అని, దానిని సాధించేందుకు చేస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని పింఛన్ సాధన సమితి నాయకుడు జీవీఆర్ఎస్ కిశోర్ కోరారు. ఈనెల 9న ఆర్డీవో కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాకు ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు పి.అశోక్ బాబు హాజరవుతున్నారని తెలిపారు. ఉద్యోగులు, పింఛనుదారులు, అన్నివర్గాల వారు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

స్వచ్ఛభారత్

నారన్నాయుడువలస(బలిజిపేట), న్యూస్‌టుడే: నారన్నాయుడువలస జడ్పీ పాఠశాల విద్యార్థులు శనివారం పాఠశాల మైదానంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైదానంలో పేరుకుపోయిన పనికిరాని మొక్కలను తొలగించారు. మైదానంలో ఉన్న గోతులను శ్రమదానంతో పూడ్చి క్రీడాకారులకు అనువుగా క్రీడాస్థలాన్ని చదును చేశారు.

గోవింద.. హరి గోవింద...

పట్టణం సమీపంలోని వసుంధరానగర్, వైకేఎంనగర్ కాలనీల్లో వెంకన్న భక్తులు, స్వాములు శనివారం ఉదయం నగర సంకీర్తన నిర్వహించారు. ఈసందర్భంగా వెంకన్న చిత్రపటానికి దీపం వెలిగించి, కాలనీ వీధుల్లో గోవింద నామ పారాయణం చేశారు.

- న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం





పోలీస్ మిత్ర సహకారం

బలిజిపేట మెట్టవీధికి చెందిన వృద్ధుడు జాడ వెంకయ్య(80)కు పోలీస్ మిత్ర సభ్యుడు, హెడ్‌కానిస్టేబుల్ మండల నారాయణరావు ఆర్థిక సహకారాన్ని అందించారు. ఆరోగ్యం బాగా లేనందున అతనిని ఎవరూ ఆదరించని పరిస్థితుల్లో బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం చేర్పించి మెరుగైన వైద్యం చేయించారు. అనంతరం ఆ వృద్ధుడికి భోజన నిమిత్తం కొంత నగదును అందజేశారు.

- న్యూస్‌టుడే, బలిజిపేట

మంచు దుప్పటి..

పార్వతీపురం పరిసరాల్లో శనివారం చలితీవ్రంగా ఉంది. శనివారం రాత్రి 14 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోయింది. వేకువజాము నుంచి ఉదయం ఏడు గంటల వరకు వైకేఎం, వసుంధరా నగర్, ఓలేటీఫారం కాలనీలు మంచు దుప్పట్లో మునిగాయి. బయటకొస్తే ఏమీ కనపడక పాదచారులు సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చలితీవ్రం కావడంతో వృద్ధులు, చంటిపిల్లలు అవస్థలు పడుతున్నారు.

- న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం



ప్రజా సంక్షేమానికే గ్రామసభలు: ఎమ్మెల్యే



వంతరాంలో ప్రభుత్వ పథకాల పత్రాలు పంపిణీ చేస్తున్న నోడల్ అధికారి, ఎమ్మెల్యే చిరంజీవులు

వంతరాం, నారన్నాయుడువలస(బలిజిపేట), న్యూస్‌టుడే: అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఏటా జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు పేర్కొన్నారు. ఎంపీడీవో కె.ఎస్తేరురాణి ఆధ్వర్యంలో వంతరాంలోను, తహసీల్దారు బీవీలక్ష్మి ఆధ్వర్యంలో నారన్నాయుడువలసలో శనివారం 'జన్మభూమి-మాఊరు' గ్రామసభలు జరిగాయి. వంతరాం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అవినీతి రహిత పాలనకు అద్దం పట్టేలా ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు వర్తింపజేసేందుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టి పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా చంద్రన్నబీమా, చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఇతర సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను నోడల్ అధికారి కె.సాంబశివరావుతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పెంకి పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు మండల రాధ, మాజీ ఎంపీపీ శంబాన సత్యంనాయుడు, గ్రామసర్పంచి బెవర హేమలత, ఎంపీటీసీ సభ్యుడు డర్రు రవి, తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు. నారన్నాయుడువలస, శ్రీరంగరాజపురం గ్రామాల్లోని సమస్యల గురించి గ్రామ సర్పంచి తనయుడు సోము వెంకట రమణ తహసీల్దారు బీవీ లక్ష్మి, వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

కవిటిభద్ర, ములగ(పార్వతీపురం గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని ప్రతి గ్రామం సంపూర్ణ పారిశుద్ధ్యంగా మార్పుచెందాలని ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్ కోరారు. శనివారం కవిటిభద్ర, కె.ములగ పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ఆమె ప్రజలు, అధికారులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిఇంటా మరుగుదొడ్డి నిర్మాణం మహిళలు బాధ్యతగా చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారిణి గాయత్రిదేవి, ఎంపీడీవో కృష్ణారావు అభివృద్ధి పనులను సదస్సులో వివరించారు.

దయానిధిపురం(సీతానగరం), న్యూస్‌టుడే: సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే చిరంజీవులు అన్నారు. సీతానగరం మండలంలోని దయానిధిపురంలో శనివారం నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. గ్రామ సర్పంచి ఎం.సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతీశ్వరరావు, మండల స్థాయి అధికారులు, తెదేపా మండల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేఎస్‌పురం/రంగంపేట(సీతానగరం), న్యూస్‌టుడే: జన్మభూమి మాఊరు గ్రామసభల సందర్భంగా శనివారం కేఎస్‌పురం, రంగంపేట గ్రామాల్లో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఎంపీడీవో పార్వతీశ్వరరావు, తహసీల్దారు అప్పలరాజుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు.

పనుకుపేట(సీతానగరం), న్యూస్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాల జోనల్ అధికారి కె.సాంబశివరావు అన్నారు. శనివారం మండలంలోని పనుకుపేటలో నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభకు పరిశీలకుడిగా విచ్చేశారు. అనంతరం ఆయన చేతుల మీదుగా చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు..

బెలగాం, న్యూస్‌టుడే: సమాజంలో అన్నివర్గాల వారు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని పురపాలక అధ్యక్షురాలు డి.శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం 7,8,9 వార్డులో నిర్వహించిన జన్మభూమి సభల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. జన్మభూమిలో ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిష్కరిస్తామన్నారు. సభల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు కె.వెంకటరావు, ఎస్.గౌరీశ్వరి, కె.హేమలత, పట్టణ పార్టీ అధ్యక్షుడు కోల బాబు, ప్రత్యేకాధికారి టీఆర్ఎం రాజు, కమిషనరు ఎస్.శ్రీనివాసరావు, పురపాలక సంచాలకులు కె.అప్పలరాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



కవిటిభద్రలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీపీ హరిప్రియథాట్రాజ్



ఏడోవార్డులో జరిగిన సభలో మాట్లాడుతున్న శ్రీదేవి



పనుకుపేటలో చంద్రన్న కానుకలు అందిస్తున్న సాంబశివరావు

జన్మభూమి-మన ఊరు స్ఫూర్తితో..

విద్యాభివృద్ధికి సరస్వతి డీఎంఆర్ సారిపల్లి ఫౌండేషన్ సహకారం

బెలగాం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి-మనఊరు స్ఫూర్తితో జన్మభూమి అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందిస్తామని ప్రముఖ పారిశ్రామిక వేత్త సరస్వతీ డీఎంఆర్ సారిపల్లి ఫౌండేషన్ ఛైర్మన్ దాలి మృత్యుంజయరావు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని కొత్తవలసలో కేపీఎం పురపాలక ఉన్నత పాఠశాలకు రూ.15 లక్షలతో నాలుగు గదులు, చక్కని సౌకర్యాలతో అదనపు తరగతుల భవనాన్ని పురపాలిక అధ్యక్షురాలు డి.శ్రీదేవితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో విద్యాభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, స్థానికులు కొనియాడారు. పట్టణంలో విద్యాలయాలభివృద్ధి సంపూర్ణ సహకారాన్ని అందిస్తున్న డీఎంఆర్‌కు అధ్యక్షురాలు శ్రీదేవి, అంగుళీకాన్ని బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ పేద సంస్థ అందిస్తున్న సహకారానికి ప్రయోజనం కలుగుతుందంటే విద్యాభివృద్ధికి మరిన్ని సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పుర అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ పుట్టిన ఊరు అభివృద్ధికి జన్మభూమి స్ఫూర్తితో డీఎంఆర్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని విద్యాప్రమాణాలను మరింత మెరుగుపర్చడానికి పురపాలక సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కౌన్సిలర్లు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు. అలాగే ఎస్వీ డిగ్రీ కళాశాలకు రూ.3 లక్షల వ్యయంతో ఫిజిక్స్ ల్యాబ్ పరికరాలు సమకూర్చి ప్రారంభించారు.



పార్వతీపురం కేపీఎం పాఠశాలలో నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించిన దాత డీఎంఆర్, ఛైర్‌పర్సన్ శ్రీదేవి

మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన

పి.చాకరాపల్లి(బలిజిపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో పి.చాకరాపల్లి గ్రామంలో బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ రెండో యూనిట్ పీవో పి.ప్రకాశం ఆధ్వర్యంలో శనివారం మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా వలంటీర్లకు ముగ్గులు, కబడ్డీ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కె.నరిసింగరావు, జె.జగన్నాథరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదమాయవలస(బలిజిపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలో పదమాయవలస గ్రామంలో బలిజిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ ఒకటో యూనిట్ పీవో పి.వి.గోపీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు.



అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ పీవో ప్రకాశం

పార్వతీపురం

బీమాతో పేదలకు ధీమా

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పేద ప్రజలకు చంద్రన్న బీమాతో ధీమా కలుగుతుందని పుర అధ్యక్షురాలు డి.శ్రీదేవి అన్నారు. వైకేఎం కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన బి.బ్రహ్మం కుటుంబానికి చంద్రన్న బీమా చెక్కును శ్రీదేవి శనివారం సాయంత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబం పెద్దదిక్కు కన్ను మూస్తే ఇంటివారు వీధిన పడకుండా బీమా అమలు చేస్తున్నారన్నారు. వార్డు కౌన్సిలర్ మంచిపల్లి సత్యన్నారాయణ, కాలనీ వాసులు, సిబ్బంది పాల్గొన్నారు.



బీమా చెక్కును అందజేస్తున్న అధ్యక్షురాలు శ్రీదేవి

మేడపై నుంచి జారిపడిన బాలుడు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఆటలాడుతూ ప్రమాదవశాత్తు మేడపై నుంచి జారిపడటంతో చిన్నారికి తీవ్రగాయాలైన ఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం... పార్వతీపురం పట్టణ శివారులోని నవిరికాలనీకి చెందిన రెండేళ్ల బాలుడు నేరేడుబిల్లి రియాన్ మేడపై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు జారిపడిపోయాడు. దీంతో తలకు తీవ్రగాయాలు కావడంతో అపస్మారక స్థితిలోని ఉన్న బాలుడిని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖ తరలించారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

సీతానగరం, న్యూస్‌టుడే: సీతానగరం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పార్వతీశ్వరరావు తెలిపారు. స్థానిక మండల కార్యాలయంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు బోను సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించే సమావేశాన్ని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

పట్టణంలో సినిమాలు

సౌందర్య: హలో, పద్మశ్రీ: కంట్రీస్, వేంకటేశ్వర కళామందిర్: ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయి) – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

సాలూరు

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

సాలూరు, న్యూస్‌టుడే: గర్భిణులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి అన్నారు. శ్యామలాంబ ఆలయం వద్ద ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఆమె పై విధంగా మాట్లాడారు. పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు, ఆరోగ్యంపై దృష్టిసారిసే గర్భంలో శిశువు ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు.

విద్యుత్తు బిల్లుల స్వీకరణ

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లులు స్వీకరించే బిల్లు కలెక్టర్ మండలంలోని ఆదివారం మామిడిపల్లి, శివరాంపురం గ్రామాల్లో అందుబాటులో ఉంటారు.

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మక్కువలో ఆదివారం విద్యుత్తు బిల్లులు వసూలు చేసే సిబ్బంది వినియోగదారులకు అందుబాటులో ఉంటారు.

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



భంజ్‌దేవ్‌ని ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజలు, వృద్ధులు

మక్కువ, దబ్బగడ్డ, దేవరశిర్లాం,(మక్కువ), న్యూస్‌టుడే: ప్రభుత్వం నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికి అమలయ్యేలా జరుగుతుందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్‌పీ భంజ్‌దేవ్ అన్నారు. శనివారం మక్కువ, దేవరశిర్లాం, దబ్బగడ్డ గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. మక్కువలో జిల్లాపరిషత్ పాఠశాలలో సర్పంచి వెలగడ వెంకటలక్ష్మి అధ్యక్షతన తహసీల్దారు కె.వి.రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గ్రామాల్లో రాజకియాలకు అతీతంగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని గ్రహించాలని అన్నారు. మక్కువలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పంచాయతీ పరిధిలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం భంజ్‌దేవ్ మాట్లాడుతున్న సమయంలో ఒక్కసారిగా వృద్ధులు, వితంతువులు, ప్రజలు సభా ప్రాంగణం వద్దకు వచ్చి అర్హులకు ఫించన్లు అందించడంలేదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం మధ్యాహ్నం దబ్బగడ్డ గ్రామంలోని సర్పంచి డొనక అప్పారావు ఆధ్వర్యంలో ఎంపీడీవో .జి.రామారావు అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో సమస్యలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు.

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలో ఆదివారం మోసూరు, తాడూరు గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీవో పి.ఎస్.శ్రీనువాసరావు, తహసీల్దారు ఎంవికెఎస్.రవి తెలిపారు.

అధికారులు విధులు బాగా నిర్వహించాలి: రాజన్న

జక్కువ/గుర్రమ్మవలస/మీసాలపేట/రాబంద(మెంటాడ), న్యూస్‌టుడే: ప్రజా ప్రతినిధులు కొంత కాలమే సేవలు అందిస్తారని, అదే అధికారులైతే సర్వీసు ఉన్నంతకాలం అందించాల్సి ఉంటుందని, దీన్ని గ్రహించుకుని రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా విధులు నిర్వహించాలని సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర అన్నారు. శనివారం మండలంలోని జక్కువ గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ గత జన్మభూమి సమయంలో గ్రామానికి చెందిన పలు సమస్యలు గురించి అర్జీలు అందించినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదని, కనీసం ప్రస్తుత జన్మభూమి గ్రామసభలో వచ్చిన అర్జీలనైనా మండల స్థాయి అధికారులు తమ పరిధిలో ఉన్నవి పరిష్కరించేందుకు కృషి చేయాలని, తమ పరిధిలో లేని సమస్యలను పరిష్కారం నిమిత్తం జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని, సంబంధిత కాపీని తనకు అందజేయాలని సూచించారు. గ్రామంలోని రామమందిరం వద్ద ఏర్పాటు చేసిన సామూహిక సీమంతాల్లో ఆయన పాల్గొని గర్భిణులను ఆశీర్వదించారు. జక్కువ, గుర్రమ్మవలస, మీసాలపేట, రాబంద గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభలు ఆయా గ్రామాల సర్పంచులు గేదెల సత్యవతి, ఎం. చంద్రావతి, బగ్గాం దామోదరరావు, కూనిశెట్టి రోహిణీల అధ్యక్షతన నిర్వహించారు. ఉచిత వైద్య, పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.



గ్రామసభలో మాట్లాడుతున్న సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర

గురివినాయుడుపేటలో ప్రశాంతం

గురివినాయుడుపేట(పాచిపెంట), న్యూస్‌టుడే: మండలంలోని గురివినాయుడుపేట గ్రామంలో శనివారం గ్రామ సర్పంచి కె.పోలితల్లి అధ్యక్షతన మండల ప్రత్యేక అధికారి పీఎస్వీ.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభ ప్రశాంతంగా జరిగింది. గ్రామంలో వీధికొళాయిల పైపు లైన్లు పాడయ్యావని వైకాపా మండల అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలు నాయుడు సభదృష్టికి తీసుకువచ్చారు. ఉపాధిపథకంతో రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు, పండ్లతోటలకు కూలీ అందలేదని పలువురు వేతనదారులు అధికారులకు తెలిపారు. మండలజన్మభూమి కమిటీ సభ్యులు ముఖిసూర్యనారాయణ, ఎం.పారమ్మ, తెదేపా మండల కార్యదర్శి ఈదుబిల్లి తిరుపతిరావు, ఆసుపత్రి సలహా కమిటీ అధ్యక్షుడు కె.సురేష్, పలుశాఖల అధికారులు,గ్రామస్థులు హాజరయ్యారు

ఉపకారవేతనాల ధ్రువ పత్రాలు ఇస్తున్న సర్పంచి పోలితల్లి, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు



కొటికిపెంట గ్రామసభలో నిలదీత

కొటికిపెంట(పాచిపెంట), న్యూస్‌టుడే: కొటికిపెంట గ్రామంలో శనివారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభ గందరగోళంగా సాగింది. సభప్రారంభానికి ముందే సభాస్థలానికి చేరుకున్న వైకాపా నాయకులు, గ్రామస్థులు సభకు అడ్డుతగిలారు. సభలో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. రెండు గంటల తరువాత ఎంపీపీ ఇజ్జాడ సింహాచలమ్మ అధ్యక్షతన, జన్మభూమి ప్రత్యేక అధికారిణి కె.సావిత్రి ఆధ్వర్యంలో గ్రామ సభ జరిగింది. గత నాలుగుజన్మభూమి గ్రామసభలో ఎన్ని సమస్యలు పరిష్కరించారని వైకాపా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు, గ్రామ సర్పంచి పి.అంబురోజు, ఉప సర్పంచి శ్రీనువాసరావు, ఆపార్టీ నాయకులు ఇజ్జాడ అప్పలనాయుడు, గ్రామస్థులు అధికారులను నిలదీశారు. ఎంపీడీవో పిఎస్.శ్రీనువాసరావు, ఉప తహసీల్దారు కె.నాగేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ డి.పైడిపినాయుడు, పెద్దగెడ్డ ఒకటోటీసీ అధ్యక్షుడు ఎం.బలరాము, పలుశాఖల అధికారులు, తదితరులు హాజరైయ్యారు.



అధికారులను ప్రశ్నిస్తున్న వైకాపా నాయకులు, గ్రామస్థులు

నేడు మెంటాడలో 2కె రన్

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలోని మెంటాడ గ్రామంలో ఆదివారం ఉదయం 2కె రన్ నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి జి. వెంకటరావు తెలిపారు. ఉదయం 7.30కి జరిగే ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు, గ్రామానికి చెందిన యువకులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

నేటి జన్మభూమి మాఊరు కార్యక్రమాలు

మక్కువ, న్యూస్‌టుడే: పనసభద్ర, చెముడు, మార్కొండపుట్టి గ్రామాల్లో ఆదివారం జన్మభూమి మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి.రామారావు తెలిపారు. ఈకార్యక్రమాలకు ప్రజలు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు

కట్టేవారికి బిల్లులు ఇవ్వరు..: రాజన్న

జక్కువ(మెంటాడ), న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పుకొస్తున్న తెదేపా ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైనవారు ఇళ్లు కావాలంటే ఇళ్లులివ్వరు.. ఒక వేళ ఎవరైనా కడితే వారికి బిల్లులు ఇవ్వని పరిస్థితి ఉందని సాలురు శాసనసభ్యులు పీడిక రాజన్నదొర అన్నారు. శనివారం మండలంలోని జక్కువ గ్రామానికి జన్మభూమి గ్రామసభలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా ఆ గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెదేపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో సమస్యలు గుట్టలు గుట్టలుగా పేరుకు పోతున్నాయని, జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో వచ్చిన అర్జీలే తెలుపుతున్నాయని అన్నారు. గతంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిర్వహించిన ప్రజాపథంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన పిదప కొత్తగా ప్రజాపథం నిర్వహించేవారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. వైకాపా రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 45 సంవత్సరాలకు, ఇతరులకు 60 సంవత్సరాలకు పింఛను అందజేస్తామని, పింఛను మొత్తంను రెండు వేలకు, దివ్యాంగులకు మూడు వేలకు పెంచనున్నామని చెప్పారు.ఆ పార్టీ మండల కన్వీనర్ రెడ్డి సన్యాసినాయుడు, వైకాపా సీనియర్ నాయకులు బి.అప్పారావు, డి.హనుమంతరాజు, ఆర్. రామారావు, చెల్లూరి లక్ష్మణరావు, కె. శంకరరావు, మోహనరావు, రెడ్డి అప్పారావు, చెల్లూరి సత్యం, రాజుఅప్పలనాయుడు, బంగార్రాజు, ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

'ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం నెరవేరుస్తుంది'

సాలూరు, న్యూస్‌టుడే: ఎన్నికల మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం నెరవేరుస్తు వస్తుందని జిల్లాపరిషత్ అధ్యక్షురాలు స్వాతిరాణి అన్నారు. సాలూరు పట్టణంలోని శ్యామలాంబ ఆలయం వద్ద నిర్వహించిన 13,16 వార్డుల జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడారు. అన్ని మతాలువారు తమ తమ పండగను ఘనంగా జరుపుకోవాలని చంద్రన్నకానుకలు ఇస్తున్నారన్నారు. అర్హులైన పేదలకు పింఛన్లు మంజూరు చేస్తారని, ఉగాది నుంచి ఇస్తారని తెలిపారు. పురపాలక సంఘ కమిషనర్ ఎం.ఎం.నాయుడు, టీపీవో అమర్‌నాథ్, కౌన్సిలర్లు బోను అప్పారావు, జలుమూరి రాజులమ్మ, జన్మభూమి కమిటటీ ప్రతినిధి గొర్లెమాధవరావు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉపకార వేతన మంజూరు ధ్రువపత్రం అందజేస్తున్న స్వాతిరాణి

గ్రామాలన్నింటికీ రహదారులు

తోణాం(సాలూరు గ్రామీణం), న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ఏజెన్సీ మారుమూల గిరిజన గ్రామాలతోపాటు, శిఖరాగ్ర గ్రామాలకు రహదార్లు వేసేందుకు ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి ఆర్.పి.భంజ్‌దేవ్ అన్నారు. శనివారం మండలంలోని తోణాం గ్రామంలో సర్పంచి మువ్వల ఆదయ్య అధ్యక్షతన జరిగిన జన్మభూమి మావూరు గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిశిఖర గ్రామాలకు కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చామని, వీటితో ఇప్పటికే కొన్ని చోట్ల పనులు ప్రారంభించామని, ఇంకా అధికశాతం ప్రారంభించాల్సి ఉందన్నారు. ఎంపీపీ బోను ఈశ్వరమ్మ, ప్రత్యేకాధికారి ఎన్.లక్ష్మునాయుడులతోపాటు పలువురు అధికారులు మాట్లాడారు. ఎంపీడీఓ శివరామప్ప, పట్టుచెన్నూరు సర్పంచి కొండపల్లి పైడితలమ్మ, పగులుచెన్నూరు సర్పంచి కూనేటిగింద, ఏఎంసీ ఉపాధ్యక్షులు చొక్కాపు త్రినాథ్, ఇతర నాయకులు చోడవరపు గోవిందు, ఎ.పరమేశు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సారికలో..: సారికలో జరిగిన జన్మభూమి మావూరు గ్రామసభ సర్పంచి రమణమ్మఅధ్యక్షతన జరుగగా, ఎంపీపీ బోను ఈశ్వరమ్మ, ఎంపీడీఓ శివరామప్ప తోపాటు, ఆర్ఐ గణేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పలు సమస్యలపై వినతులు అందించారు. చెక్‌డ్యాంలు కావాలని స్థానికులు అభ్యర్థించారు.

కొదమ పంచాయతీలో..: కొదమ పంచాయతీ మోనంగి గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో డిప్యూటీ తహసీల్దార్ కృష్ణంరాజు, ఈఓపీఆర్‌డీ సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని వారంతా కోరారు. పంచాయతీలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారంతా తమ గ్రామాలకు రహదార్లు కోరగా, ఐటీడీఏ ఏఈ శ్యామలరావు సమాధానమిస్తూ పంచాయతీలో ఐదు రహదార్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, వీటిని ప్రారంభించాల్సి ఉందనిచెప్పారు.

కందులపదంలో..: కంందులపదంలో శనివారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో వినతులు వెల్లువెత్తాయి. పలు సమస్యలపై గ్రామస్థులు విన్నవించడంతో పాటు, స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ అధికారులను ప్రశ్నించారు.

సాలూరు



ర్యాలీలో పాల్గొన్న ఎంఈవో పరమేశ్వరరావు, ఉపాధ్యాయులు

జక్కువలో స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ

జక్కువ(మెంటాడ), న్యూస్‌టుడే: జక్కువ మండల పరిషత్ ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో స్వచ్ఛ భారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఈ ర్యాలీని మండల విద్యాశాఖాధికారి కె. పరమేశ్వరరావు ప్రారంభించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, ఇంటింటా మరుగుదొడ్లు నిర్మించు కుందాం - బహిరంగ మలవిసర్జనను నిర్మూలిద్దాం, మొక్కలు నాటండి - పర్యావరణాన్ని పరిరక్షించండి, ఇల్లాలి చదువు - ఇంటికి వెలుగు, ప్రైవేటు పాఠశాలల్లో చదువు వద్దు - ప్రభుత్వ పాఠశాలల్లో చదువు ముద్దు అనే పలు నినాదాలు చేసుకుంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామన్నదొర, ఎంపీఈపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహోపాధ్యాయులు పాల్గొన్నారు.

6,500 హెక్టార్లలో బిందు సేద్యం లక్ష్యం

పాచిపెంట, న్యూస్‌టుడే: జిల్లాలో ఈఏడాది 6,500 హెక్టార్లలో బిందు,తుంపర సేద్యం లక్ష్యమని జిల్లా ఉద్యానవనశాఖ డీడీ పీఎస్వీ.లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం గురివినాయుడుపేట గ్రామ జన్మభూమి కార్యక్రమానికి హాజరైన డీడీ న్యూస్‌టుడేతో మాట్లాడారు. నీటివసతి ఉన్న రైతులు బిందుసేద్యం పరికరాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. బిందు, తుంపర సేద్యంతో ఎకరాకు ఇరువై నుంచి 25శాతం దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. బిందు సేద్యంతో వ్యవసాయ పెట్టుబడులు, నీటి ఆదాతో పాటు కూలీల కొరత అధిగమించవచ్చునని తెలిపారు. ఎత్తు,పల్లాలు భూమిలో పైపులద్వారా పంటకు నీటిని అందించవచ్చునని తెలిపారు.

సంక్రాంతి నగదు బదిలీ పంపిణీ

అమరాయవలస(మెంటాడ), న్యూస్‌టుడే: మండలంలోని అమరాయవలస గ్రామంలో శనివారం ఉదయం విశాఖ డెయిరీ పాలసేకరణ కేంద్రానికి పాలు సరఫరా చేస్తున్న 30 మంది రైతులకు రూ.58,172 లను డెయిరీ పర్యవేక్షకులు మధుసూధనరావు, సేకరణ కేంద్ర అధ్యక్షులు యాసరపు బంగారయ్యలు సంక్రాంతి నగదు బదిలీని పంపిణీ చేశారు. 2016 ఏప్రిల్ నుంచి 2017 మార్చి వరకూ సేకరణ కేంద్రానికి పాలు సరఫరా చేసిన రైతులకు మాత్రమే పై మొత్తాన్ని అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వేతన కార్యదర్శి యాసరపు రామునాయుడు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉచిత భోజన సౌకర్యం కల్పించడం అభినందనీయం

సాలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉచితంగా నాణ్యమైన భోజనం ఏర్పాటుచేయడం అభినందనీయమని జెడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి అన్నారు. శనివారం సాలూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో రోగుల వద్దకు వెళ్లి సౌకర్యాలు, ఆరోగ్యపరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాతల సహాయంతో నిర్వహిస్తున్న ఉచిత భోజన సౌకర్యాన్ని పరిశీలించడమే కాకుండా స్వయంగా ఆమే కూడా రోగులకు వడ్డించారు. పండగకు సాలూరు వస్తానని, ఆరోజుల్లోను తానే స్వయంగా వడ్డిస్తానని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో పురపాలకసంఘ అధ్యక్షురాలు విజయకుమారి, లారీయజమానుల సంఘం అధ్యక్షుడు గొర్లె మాధవరావు, శ్యామలాంబ ఆలయ కమిటీ అధ్యక్షుడు అక్యాన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



రోగులకు ఉచితభోజనం వడ్డిస్తున్న జడ్పీ అధ్యక్షురాలు స్వాతిరాణి

సాలూరులో తెరపై ఈనాడు

శ్రీరామ: ఎంసీఏ
లక్ష్మి: ఒక్క క్షణం
శ్రీలక్ష్మి: సారథి
వెంకటేశ్వర డీలక్స్: హలో

నేడు రెండు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలో ఆదివారం రెండు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో వెంకటరావు చెప్పారు. మధ్యాహ్నం రెండున్నర నుంచి ఆగూరు, ఇప్పలవలస గ్రామాల్లో పై కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు విధిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన తెలిపారు.

సీపీఎస్ ఉద్యోగులు ఎమ్మెల్యేకు వినతి

జక్కువ(మెంటాడ), న్యూస్‌టుడే: ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేసి, పాతది కొనసాగించాలని కోరుతూ పలువురు ఉపాధ్యాయులు శనివారం జక్కువ గ్రామానికి వచ్చిన సాలూరు శాసనసభ్యులు పీడిక రాజన్నదొరకు వినతిపత్రం అందజేశారు. 2004, సెప్టెంబరు ఒకటి తరువాత విధుల్లో చేరిన ఉద్యోగుల చందాలతో కంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని ప్రవేశపెట్టిందని, దీంతో పదవీ విరమణ పొందిన తర్వాత ఎంత మొత్తం పింఛను రూపంలో వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, అదే పాత పింఛను విధానంలో సుమారు 35 సంవత్సరాలు విధులు నిర్వహించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగికి సుమారుగా రూ.13వేల వరకూ పింఛను వచ్చే అవకాశం ఉందని, పాత పింఛను విధానాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. ఎమ్మెల్యే రాజన్నదొర మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛను విధానాన్ని కొనసాగిస్తామని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ కూడా ఇచ్చినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సమయంలో ఎంఈవో పరమేశ్వరరావు, ఉపాధ్యాయులు ఆర్. శ్రీనివాసరావు, రెడ్డి శంకరరావు, ఎ.సూరిబాబు, బి. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు



జక్కువలో ఎమ్మెల్యే రాజన్నదొరకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నతోద్యోగాలు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రీడలలో రాణించడం ద్వారా ఉన్నతోద్యోగాలు దక్కించుకోవచ్చని సాలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు అన్నారు. శనివారం మావుడి గ్రామంలో గ్రామీణ పోలీసుల ఆధ్వర్యంలో మెగా వాలీబాల్‌టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన ముందుగా రిబ్బన్ కత్తిరించి కోర్టును ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ చిననాటి నుంచి క్రీడలపట్ల ఆసక్తి చూపడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. మారుమూల పల్లెల ప్రగతి కానీ, తల్లిదండ్రుల కీర్తిని కానీ జాతీయస్థాయిలో నిలపాలని క్రీడాకారులను కోరారు. మొత్తం నాలుగు వాలీబాల్ కోర్టులుండగా, మిగతా కోర్టులను స్థానిక నాయకులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన టోర్నమెంట్‌లో సాలూరు, మక్కువ మండలాల నుంచి మొత్తం 94 టీమ్‌లు పాల్గొన్నాయి. మొదటి బహుమతిని సాలూరు మండలం మడతనవలస గ్రామం, ద్వితీయ బహుమతిని మక్కువ మండలం గైసాలి, తృతీయ బహుమతిని మక్కువ మండలం దుగ్గేరు గ్రామ టీమ్‌లు దక్కించుకున్నాయి. గ్రామీణ ఎస్ఐ గణేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీడిక సుదర్శన్, స్థానిక నాయకులు బసవయ్య, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు సీబీశేఖర్, సగిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



రిబ్బన్ కత్తిరించి క్రీడలను ప్రారంభిస్తున్న నాయకులు

గ్యాస్ సమాచారం

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు శ్రీనివాసగ్యాస్ ఏజెన్సీలో గతనెల 31వరకు గ్యాస్ నెంబరు నమోదు చేయించుకున్న సాలూరు పట్టణ, మక్కువ, సాలూరు మండలం బాగువలస, పెదబోరబంద, చినబోరబంద, పారన్నవలస, శివరాంపురం తదితర గ్రామాల వినియోగదారులకు ఆదివారం గ్యాస్ సిలెండర్లు సరఫరా చేయనున్నట్లుగా గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్‌కోసం 9848824365 నెంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు.

ఒక్కరోజూ కూడా రాలేదు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి- మాఊరు గ్రామసభలు ప్రారంభమై ఐదు రోజులు పూర్తయ్యింది. రోజుకు రెండేసి బృందాలు.. రెండేసి గ్రామాలు చొప్పున దాదాపు నాలుగేసి చోట్ల ఇప్పటి వరకూ గ్రామసభలు నిర్వహించారు. అంతా పొద్దున లేచింది మొదలు సాయంత్రం వరకూ పరుగులు పెట్టడంతోపాటు, మళ్లీ రేపటి రోజుకు కావాల్సిన సరంజామా సర్దుకునేసరికి సరిపోతోంది. దీనికితోడు గ్రామాలలోని నిలదీతలు.. ఈ రోజు గ్రామసభలో ఏమవుతుందో? ఏ శాఖపై నిలదీస్తారో? అని అధికారులందరి ఆలోచన. కానీ ఇవేవీ పట్టని వ్యక్తొకరున్నారు. ఆయనే నీటిపారుదల శాఖ ఏఈ గణపతి.. ఆయన తహసీల్దార్ పేడాడ జనార్దన్‌రావు బృందంలోని అధికారి.. ఇప్పటి వరకూ ఐదురోజుల్లో ఒక్కరోజంటే ఒక్కరోజు కూడా ఆయన గ్రామసభలకు హాజరుకాలేదు. మరి ఆయన ప్రత్యేకత ఏంటో? అధికారులే చెప్పాలి.. దీనికితోడు మండలంలో జరుగుతున్న గ్రామసభలకు అడపాదడపా ఒక్కోశాఖ అధికారులు తమ శాఖ ప్రతినిధులను పంపి మమ అనిపిస్తున్నారు. గ్రామీణ నీటిసరఫరా విభాగానికి సంబంధించి అయితే జేఈ హాజరుకావడం లేదు. రెండు చోట్ల కూడా బోరు మెకానిక్‌లు మాత్రమే హాజరై సమాధానమిస్తున్నారు. ఎక్కువగా గైర్హాజరైన వారిలో ఐటీడీఏ ఏఈ, ఐసీడీఎస్ సీడీపీఓ, పంచాయతీరాజ్ ఏఈలు ఉన్నారు. సంబంధిత శాఖ అధికారులు సక్రమంగా హాజరు కాని గ్రామసభలు ఎందుకని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.

సమాచారం ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకెళ్లాం

నీటిపారుదల శాఖ ఏఈ గణపతి గైర్హాజరు విషయాన్ని ఇప్పటికే ప్రత్యేకాధికారి లక్ష్మునాయుడు దృష్టికి తీసుకెళ్లాం.. ఆయన ముందస్తుగా ఎటువంటి అనుమతులు తీసుకోలేదు. తప్పనిసరిగా కేటాయించిన అధికారులంతా గ్రామసభకు హాజరుకావాలి.. సంబంధిత సమస్యలపై సమాధానమివ్వాలి..

–తహసీల్దార్ పేడాడ



జగన్నాథపురం పొలాల్లో పలువురు రైతులు కాల్చేస్తున్న వరిగడ్డి

వరిగడ్డిని కాల్చేస్తున్నారు..!

జగన్నాథపురం(మెంటాడ), న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో వరి పంటను పండించి, పొలంలోనే నూర్పారబెట్టిన రైతులు, వరి నూర్పు అనంతరం మిగిలిన వరిగడ్డిని జగన్నాథపురం(లక్ష్మీపురం) రైతుల్లో కొందరు తమ పొలాల్లోనే తగుల బెడుతున్నారు. ఒకప్పుడు ప్రతి ఇంటికి పాడిపశువులు, దుక్కిటెద్దులు ఉండటంతో తాము పండించిన వరిగడ్డిని పంట కళ్లాలకు తీసుకుని వచ్చేవారు. ఏడాది పొడవునా భద్రంగా ఉంచుకుని, పశువులకు ఆహారంగా వేసేవారు. ప్రస్తుతం చాలా వరకూ పశుసంపద తగ్గిపోవడం, వ్యవసాయానికి ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, వరినూర్పు యంత్రాలు వంటివి వినియోగిస్తుండటంతో తాము పండించిన పొలంలోనే ఆయా పంటలను నూర్పార బెడుతున్నారు. అనంతరం వరి, చోడి గడ్డివంటివాటిని పొలాల్లోనే విడిచి పెడుతున్నారు. అక్కడ నుంచి గ్రామానికి దగ్గరలోని పంట కల్లాలకు తీసుకు వస్తే, కొద్దో, గొప్పో వచ్చేది. అక్కడ నుంచి పంట కళ్లాలకు తీసుకు వచ్చేందుకు వ్యయం అధికం కావడం... గడ్డి వల్ల తరవాత పంటలకు ఆటంకం కలుగకుండా ఉండేందుకు దీన్ని కాల్చేస్తున్నారు. ఒకప్పుడు మంచి గిరాకీ ఉండే వరిగడ్డికి, నేడు డిమాండు తగ్గిపోయిందని పలు గ్రామాల రైతులంటున్నారు.

పాడిరైతులు తమ సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించు కోవాలి

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పాడిరైతులు తమ సామర్థ్యాన్ని ఈ ఏడాది మరింతగా పెంపొందించుకోవాలని విశాఖడెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం శివరాంపురం అధ్యక్షులు సూర్యనారాయణ అన్నారు. శనివారం పాల ఉత్పత్తిదారుల సంఘంలో రైతులకు సంక్రాంతి బోనస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి ఏటా ఎన్నో పథకాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. ఇటీవలే గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో కల్యాణమండపాన్ని కూడా నిర్మించుకున్నామని చెప్పారు. 236 మంది పాడిరైతులకు 5లక్షల 86వేల 360 రూపాయలు అందుకున్నారు. సూపర్‌వైజర్లు దుర్గారావు, రవి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు గేదెల జానకి నాయుడు, వేతన కార్యదర్శి గేదెల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పాడిరైతులకు బోనస్ అందిస్తున్న అధ్యక్షులు సూర్యనారాయణ

పెంటయ్యపై కేసు నమోదు

పాచిపెంట, న్యూస్‌టుడే: మండలంలోని మోసూరు పంచాయతీ గంగన్నదొరకోనవలస గ్రామానికి చెందిన పాడి పెంటయ్యపై భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఏ.సన్యాసినాయుడు శనివారం తెలిపారు. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వేరొకరితో వివాహేతర సంబంధముందని అనుమానంతో భర్త పెంటయ్య గొడ్డలితో శుక్రవారం మెడ కుడివైపు దాడిచేసి గాయపర్చినట్లు ఆదెమ్మ పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఆదెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందుతుడి కోసం గాలిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

విజయనగరం

తెరపై ఈనాడు

● ఎన్సీఎస్: ఇన్సిడీయస్ ద లాస్ట్ కీ ● శ్రీకృష్ణ : జ్యూమంజి వెల్కమ్ టు ద జంగిల్ ● లీలామహాల్: మిడిల్ క్లాస్ అబ్బాయి ● హిమగిరి : ఒక్క క్షణం ● సప్తగిరి : 2 కంట్రీస్, ● న్యూపూర్ణ : హలో!, ● ఆదిత్య: అమెజాన్ అడ్వంచరీ

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

ప్రజలందరూ చదువుకోవాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుతూ శనివారం విజయనగరం మండలం దుప్పాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని, విద్యతోనే ప్రగతి సాధ్యమవుతుందని విద్యార్థులు నినాదాలు చేశారు.

గ్యాస్ సమాచారం

● సాయిగ్యాస్, ఎన్.వి.ఆర్ గ్యాస్, ఎన్.సి.ఎస్ గ్యాస్, సీతారాం గ్యాస్, శ్రీరామ మారుతీ గ్యాస్ ఏజెన్సీల్లో 06వ తేదీలో బుకింగ్ చేసిన వారికి సోమవారం సరఫరా చేస్తారు. ● బిల్లుపై ఉన్న ధరకు అధికంగా చెల్లించరాదని గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు వినియోగదారులకు సూచిస్తున్నారు. ● ఇంటికి వినియోగించే గ్యాస్ సిలిండర్ ధర రూ.740.50, కమర్షియల్ సిలిండర్ ధర రూ.1308.50లు.

– న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

కూరగాయల ధరలు

శనివారం కూరగాయల వివరాలు (కిలో రూ.లలో)

● వంకాయలు: (రవివంగ): 27, ● వంకాయలు: (తెల్లవి): 20, ● టమోటా: (దేశవాళి): 11, ● బెండ: 35, ● కాకర: 24, ● బీర: 38, ● క్యాబేజీ: 18, ● పొడవుచిక్కుడు: 30, ● క్యారెట్: 35, ● దొండ: 25, ● బీట్‌రూట్: 26, ● ఉల్లి: 42, ● బంగాళదుంపలు: 8, ● అల్లం: 35, ● పచ్చిమిర్చి: 38, ● వెల్లుల్లి: 36, ● గోరుచిక్కుడు: 22, ● క్యాప్సికమ్:40..

– న్యూస్‌టుడే, విజయనగరం ఉడాకాలనీ

పైడితల్లి దర్శనం

● ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ ● 5.45 గంటలకు శాశ్వత నిత్య పూజలు ● ఉదయం 6 గంటలకు విశిష్ట కుంకుమార్చన పూజలు ● 7 గంటల నుంచి అంతరాలయ దర్శనం, గోత్రనామార్చన సేవలు ● ఉదయం 8 గంటల నుంచి శ్రీచక్రపూజలు ● ఉదయం నుంచి రాత్రి వరకు(వనంగుడిలో) అద్దాల మండపం దర్శనం ● ప్రతి రోజూ రాత్రి 7 గంటలకు పంచ హారతులు.

– న్యూస్‌టుడే, కంటోన్మెంట్



మనం భద్రమేనా..?

- **నిబంధనలు పాటించని పలు భవన యజమానులు**
- **ఆందోళనకరంగా బహుళ అంతస్తులు, వాణిజ్య సముదాయాలు**
- **ముంబాయి పబ్ ఘటనతో మేల్కొనాల్సిందే..**

ఉల్లివీధిలో వరుస వాణిజ్య సముదాయాలు

ఇటీవల ముంబాయిలోని ఓ పబ్‌లో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంతో 14 మంది మృత్యువాత చెందగా 50 మందికి పైగా గాయపడ్డారు. నిబంధనలు పాటించక, సరైన అనుమతులు లేకపోవడమే ప్రమాదానికి కారణం. ఇలాంటి సంఘటనలను చూసి పుర యంత్రాంగం కూడా మేల్కొనాల్సిన అవసరం ఉంది. పట్టణంలోనూ ఈ రకమైన భవనాలు ఉండడం ఆందోళన కలిగించే విషయం.

– విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే

ప్రమాదాలు ముందుగా చెప్పి రావు. అప్రమత్తతే దీనికి సరైన మందు. జిల్లా కేంద్రంలోనూ భవనాలు ఎంతమేరకు భద్రత ఇస్తున్నాయో బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉంది. పురపాలక త్వరలో నగర పాలక సంస్థగా అవతరించబోతోంది. ఇక్కడ అన్ని రకాల నిర్మాణాలు జరుగుతున్నాయి. భారీ భవంతులు, వాణిజ్య సముదాయాల విషయంలో సెట్ బ్యాక్ పాటిస్తేనే భద్రత వలయం ఉన్నట్టు. చాలా వరకు ఇది లేకుండానే భారీ నిర్మాణాలు జరిగిపోతున్నాయి.

చూస్తూ.. వదిలేస్తున్నారు..

పురపాలికలో వాణిజ్య సముదాయాలు, మల్టీ ఫ్లెక్స్‌లు, కల్యాణ మండపాలు, ఆసుపత్రులు, కమ్యూనిటీ హాలులు, పెట్రోల్ బంకుల నిర్మాణాలు జరుగుతున్నాయి. పనులు చేపట్టిన సమయంలోనే నిబంధనల ప్రకారం సెట్‌బ్యాక్ విడిచిపెట్టాలి. అటువంటి వాటికే పట్టణ ప్రణాళికా విభాగం, అగ్నిమాపక శాఖ తదితర విభాగాలు పరిశీలించి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుంది. పురపాలక సంఘంలో 28 మార్చి, 2017 ఉత్తర్వు 119 ప్రకారం మారిన భవన, నిర్మాణ అనుమతుల నిబంధనల ప్రకారం ప్లాన్లు మంజూరు చేస్తున్నారు. అయితే పలు నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగానే జరుగుతున్నాయి.

కారణాలు ఎన్నో..?

పురపాలక సంఘాలు, వుడా అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తున్నా ఉల్లంఘనలు తప్పడం లేదు. ఇందుకు అనేక కారణాలు కనిపిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో తాత్కాలిక అనుమతి పొందినా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు మొదలు పెడుతున్నారు. పరిశీలన సమయంలోనూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం, కొంతమంది మామూళ్లకు ఆశపడడంతో పనులు జరిగిపోతున్నాయి. రాజకీయ నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు కూడా కొన్నింటి జోలికి వెళ్లడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించకపోతే పట్టణ ప్రణాళిక, బృహత్ ప్రణాళిక తారుమారయ్యే పరిస్థితి ఉంటుంది.

ఇవి పాటించాలి..

● వాణిజ్య సముదాయాలు, రెస్టారెంట్లు, ఇతర భారీ నిర్మాణాలు చేపట్టినప్పుడు బృహత్ ప్రణాళికను (మాస్టర్ ప్లాన్) అనుగుణంగా 30 అడుగుల రహదారి ఉండాలి. సెట్ బ్యాక్ నిబంధనలు పాటించాలి. ● పార్కింగ్ ప్రదేశం ఉండాలి. సెల్లార్‌లో ఎటువంటి నిర్మాణాలు చేయరాదు. అగ్నిమాపక నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. ఈ విధంగా 15 మీటర్ల ఎత్తు ఉన్న నిర్మాణాలకు అనుమతులు తీసుకోవాల్సి ఉంది. ● వాణిజ్య నిర్మాణాలు, అపార్టుమెంట్‌లు కనీసం 400 చదరపు అడుగుల పైబడిన స్థలంలో నిర్మాణం చేయాలి. జి+2 వరకు పురపాలక సంఘంలో ప్లాన్‌లు ఆన్‌లైన్‌లో ఇస్తుంది. ఆ పైబడి నిర్మాణాలకు వుడా నుంచి పొందాల్సి ఉంది. వుడా కూడా ఇటీవల భవన, వాణిజ్య నిర్మాణాల అనుమతులు ఆన్‌లైన్ ద్వారానే ఇస్తుంది. * ఆసుపత్రులు నిర్మాణం చేసినప్పుడు రోగులు పై అంతస్తు వెళ్లడానికి ర్యాంపు ఏర్పాటు ఉండాలి. వికలాంగులకు ప్రత్యేక సదుపాయం కల్పించాల్సి ఉంది.

ఇక్కడ ఇలా..

పురపాలక సంఘంలో ఏడాదికి 1100కి పైబడి వివిధ రకాల నిర్మాణాలకు పురపాలక సంఘం అనమతులు ఇస్తుంది. అపార్టుమెంట్‌లు 40 పైబడి, ఆసుపత్రులు ఐదు వరకు ఉంటాయి. ఇక్కడ పురపాలక సంఘం గుర్తించిన కల్యాణ మండపాలు 32 వరకు ఉన్నాయి. ఆన్‌లైన్ ద్వారా పురపాలక సంఘానికి 1024 వరకు డిసెంబరు వరకు వచ్చాయి. వాటిలో 888కి ప్రొసీడింగ్స్ ఇచ్చారు. వాటిలో 785 వరకు దరఖాస్తులు పరిష్కరించారు.

ఎన్‌ఓసీ ఇవ్వడం జరగదు..

నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేసిన వాటికే ఎన్‌ఓసీ ఇస్తామని ఏసీపీలు శోభన్‌బాబు, హరిదాసులు తెలిపారు. విరుద్ధంగా చేసిన వాటికి ఇవ్వడం జరగదన్నారు. ఇప్పుడు అన్నీ ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేయాల్సి ఉందని, ఆయా స్థలాలు పరిస్థితి, ప్లాన్ ప్రకారం అనుమతులు వస్తాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తే వాటిని గుర్తించి ఎస్టీసీ కేసులు వేసి అపరాధ రుసం కట్టించుకొని విచారణ చేపడతామని తెలిపారు.

యోగా, ఆయుర్వేదంలో ఉచిత శిక్షణ

రాగోలు (కలెక్టరేట్), న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలులోని జెమ్స్ ఆసుపత్రిలో బొల్లినేని మెడిస్కిల్స్, ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారికి యోగా, ఆయుర్వేదం కోర్సుల్లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు బొల్లినేని మెడిస్కిల్స్ సెంటర్ హెడ్ సి హెచ్.నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యాలు ఉంటాయన్నారు. బీఎస్సీ నర్సింగ్, ఎంఎల్‌టీ, బీపీటీ, మెడికల్ కోడింగ్, బిల్లింగ్‌లలో నిర్ణీత రుసుంతో శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణానంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.



కృష్ణవేణికి జ్ఞాపికను అందిస్తున్న నిర్వాహకులు

రహదారి భద్రతపై అవగాహన అవసరం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విద్యార్థులు రహదారి భద్రతపై అవగాహన పెంచుకుని, ఇతరులకు మార్గదర్శకులుగా నిలవాలని ఉప రవాణా కమిషనరు డా.బి.కృష్ణవేణి తెలిపారు. శనివారం జేఎన్‌టీయూ ప్రాంగణంలో రహదారి భద్రతపై నిర్వహించిన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. వాహనాలను నిర్ణీత వేగంతో నడపాలని సూచించారు. విలువలతో కూడిన విద్య తక్కువగా ఉండడం వల్లే విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ప్రమాదాల నివారణకు ప్రతిజ్ఞ చేయించారు. విశవిద్యాలయం ప్రధానాచార్యులు వి.రాములు, ఉప ప్రధానాచార్యులు (అకడమిక్) జి.సరస్వతి, విభాగాదిపతులు పాల్గొన్నారు.

నర్సింగరావు ఆశయాలు కొనసాగించాలి: ఎస్పీ

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: క్రమశిక్షణకు, మంచితనానికి మారుపేరుగా నిలిచిన ఎంఆర్ న్యాయ కళాశాల వ్యవస్థాపక ప్రిన్సిపల్, జిల్లా న్యాయ సహాయ సభ్యులు బీఎల్ నర్సింగరావు ఆశయాలు కొనసాగించాలని ఎస్పీ జి.పాలరాజు తెలిపారు. శనివారం విజయనగరంలో బీఎల్ నర్సింగరావు సంస్మరణ సభ నిర్వహించారు. దీనికి హాజరైన ఎస్పీ పాలరాజు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధుల కోసం ఒక మంచి కార్యక్రమం, కుటుంబ కలహాలను పరిష్కరించేందుకు కుటుంబ సంక్షేమ కమిటీ ఏర్పాటు చేయాలనుకున్నప్పుడు నర్సింగరావు పేరుకు కొంతమంది సూచించారని తెలిపారు. జిల్లా న్యాయ ప్రాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీహరి మాట్లాడుతూ లీగల్ సర్వీస్ ఆథారిటీకి ఆయన చేసిన సేవలు చాలా విశిష్టమైనవన్నారు. కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ రాజా శిఖామణి, అదనపు ఎస్పీ ఏవీ రమణ, వెంకటేశ్వరరావు, గేదెల రామ్మోహన్‌రావు కుటుంబ సభ్యుల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ పాలరాజు

హిందూ సంప్రదాయ పరిరక్షణకు కృషి చేయాలి

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: హిందూ సంప్రదాయ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ముళ్లపూడి సుభద్రాదేవి కోరారు. శనివారం పార్టీ పట్టణ మహిళా విభాగం ఆధ్వర్యంలో పట్టణంలోని అరకాలగట్టు వీధిలో బాలికలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. భాజపా పట్టణ అధ్యక్షులు ఎస్.అచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు పాకా ప్రమీల, ముద్దాడ మధు, 36వ వార్డు కౌన్సిలర్ గాడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న సుభద్రాదేవి తదితరులు

మౌలిక సదుపాయలు కల్పించాలంటూ ధర్నా



ధర్నా చేస్తున్న కార్యకర్తలు

విజయనగరం కోట, న్యూస్‌టుడే: పట్టణంలో వెనుకబడిన కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ శనివారం విజయనగరం తహసీల్దారు కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో పేదలు ధర్నా నిర్వహించారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి రెడ్డిశంకరరావు మాట్లాడుతూ ఏళ్ల తరబడి నివాసముంటున్న కాలనీల్లో నేటికీ తాగునీరు, విద్యుత్తు సదుపాయం కల్పించకపోవడం శోచనీయమని తెలిపారు. పురపాలక, రెవెన్యూ అధికారులు స్పందించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాయకులు పాలూరి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం

దంతవైద్య శిబిరానికి స్పందన

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే: పూల్‌బాగ్‌లోని ఎంఆర్ పీజీ కళాశాలలో గాదం డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత దంత వైద్యశిబిరానికి స్పందన లభించింది. శిబిరాన్ని పీజీ కళాశాల డైరెక్టర్ భాస్కరరెడ్డి ప్రారంభించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ దివ్యక్రాంతి వైద్యసేవలు అందించారు.



అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- ఎమ్మెల్యే మీసాల గీత



19వ వార్డులో సామూహిక సీమంతాల కార్యక్రమంలో ఎమ్మెల్యే, పుర అధ్యక్షులు, కౌన్సిలరు తదితరులు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ద్వారా అర్హులందరికీ ప్రభుత్వం పథకాలను అందిస్తామని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. శనివారం 19వ వార్డులో జరిగిన కార్యక్రమంలో పుర అధ్యక్షులు ప్రసాదుల రామకృష్ణతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెదేపా పాలనలో అభివృద్ధికి బాటలు పడుతున్నాయన్నారు. ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఇంకా అర్హులుంటే ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేయాలని తెలిపారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. లబ్ధిదారులకు పథకాలను అందజేశారు. వార్డు కౌన్సిలరు కంఠ మీనాకుమారి, జన్మభూమి కమిటీ సభ్యురాలు కరణం విజయకుమారి, జెడ్పీటీసీ సభ్యులు టుంపల్లి రమణ, తెదేపా వార్డు నాయకుడు కంఠ ఎర్రయ్య, బృంద నాయకుడు శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో అభివృద్ధికి బాటలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం సాంకేతికతను అందిపుచ్చుకొని అభివృద్ధి పథంలోకి ప్రజలను తీసుకెళ్తుందని పురపాలక సంఘ అధ్యక్షుడు ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శనివారం 9వ వార్డు పరిధిలోని రాజీవ్ క్రీడా ప్రాంగణంలో పుర ఉపాధ్యక్షులు కనకల మురళీమోహన్‌తో కలిసి జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ వార్డు అభివృద్ధికి ఇప్పటివరకు రూ.1.65 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు. పట్టణంలో 15 రహదారుల విస్తరణ చేపట్టామని, రూ.200లకే కుళాయిలు 15 వేలు వరకు మంజూరు చేసినట్లు వివరించారు. రాజీవ్ క్రీడా ప్రాంగణాన్ని, పాత బస్టాండ్ కూడలి నుంచి బీసెంట్ పాఠశాల వరకు రహదారిని అభివృద్ధి చేయాలని వైకాపా పట్టణ అధ్యక్షులు ఆశపు వేణు వినతిపత్రం అందించారు. జన్మభూమి కమిటీ సభ్యులు పేరి రామయ్య పంతులు, కరణం విజయకుమారి, బృంద నాయకుడు మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు. 29వ వార్డులో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలరు కోండ్రు శ్రీనివాసరావు, ఏఎంసీ అధ్యక్షులు సైలాడ త్రినాథ్, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ తెదేపా అధ్యక్షుడు వీఎస్ ప్రసాద్, పడగల రాము, తెదేపా యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కర్రోతు నరసింగరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సైలాడ త్రినాధ్, బృందనాయకులు కె.కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. 39వ వార్డులో జరిగిన కార్యక్రమంలో కెల్ల వరలక్ష్మి, కమిషనరు వి.రవీంద్ర, బృంద నాయకుడు హరిదాసు, డీటీ రామకృష్ణ, జన్మభూమి కమిటీ సభ్యులు వీఎస్ ప్రసాద్, తెదేపా వార్డు నాయకుడు కెల్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమికి అంకితమై...

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జన్మభూమి అయిదో విడతలో భాగంగా శనివారం పలు పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలో వి.టి.అగ్రహారం జడ్పీహెచ్ఎస్‌లో 'పల్లె సిరులు' అంశంపై విద్యార్థులు నాటికను ప్రదర్శించారు. మహారాజా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1,2 ఆధ్వర్యంలో వలంటీర్లు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని సేవలందించారు. పీఓ శాంతిప్రియ ఆధ్వర్యంలో విద్యార్థులు వినతులు స్వీకరించారు. జన్మభూమిలో వినతి మేరకు పూర్వవిద్యార్థులు, దాతల అందించిన సహకారంతో ఎమ్పీపీ జమ్ము పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ వెల్లడించారు.



39వ వార్డులో ప్రతిజ్ఞ చేయిస్తున్న జన్మభూమి కమిటీ సభ్యుడు వీఎస్ ప్రసాద్, కౌన్సిలరు కెల్ల వరలక్ష్మి తదితరులు

గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన అనంతరం గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించిందని, దేశంలో మన రాష్ట్రం నుంచి 33 అత్యుత్తమ గ్రామాలను తయారుచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే మీసాలగీత స్పష్టం చేశారు. శనివారం విజయనగరం మండలం దుప్పాడ, మలిచర్ల, బియ్యాలపేట గ్రామాల్లో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. దుప్పాడ కార్యక్రమంలో ఆమె బోరును ప్రారంభించారు. ఎంపీపీ కెంగువ ధనలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు తుంపిల్లిరమణ, ఎంపీడీఓ ఎమ్.శ్రీరామ్మూర్తి, తహసీల్దార్ తాడ్డి గోవిందా, సర్పంచ్ సైలాడ అరుణ, ఎమ్పీటీసీ సభ్యురాలు భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మూగ యువతి తండ్రిని ఆదుకోండి

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: బొండపల్లి మండలం గొట్లాంలో మూగ యువతిపై అత్యాచారయత్నం జరుగుతుంటే అడ్డుకోబోయిన తండ్రి సన్యాసిపై కత్తితో దాడి చేసిన వ్యక్తులను శిక్షించాలని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భాబ్జీ డిమాండ్ చేశారు. వెంటనే గాయపడిన బాధితుడుకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం కేంద్ర ఆసుపత్రిలో బాధితుడును పరామర్శించి ఓదార్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు వచ్చిన ఎనిమిది సార్లు చెప్పిందే చెప్పి తప్పించుకుంటున్నారని భీశెట్టి బాబ్జీ విమర్శించారు. శనివారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాకు ఎంతో అవసరమైన ప్రభుత్వ వైద్యశాల కోసం ఎందుకు మాట్లడటం లేదని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ నాయకులు టి.కోటేశ్వరావు, టి.రాజారావు, ఎస్.శ్రీను, ఎర్నిబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా త్యాగరాజస్వామి దివ్యస్మరణోత్సవాలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక శంకరమఠంలో సద్గురు శ్రీత్యాగరాజస్వామి దివ్యస్మరణోత్సవాలు శనివారం ఘనంగా ఆరంభమయ్యాయి. ఉదయం కోట మీదుగా తిరువీధి నిర్వహించారు. అనంతరం ఘనరాగ పంచరత్న కీర్తనల గోష్ఠి గానం జరిపారు. కార్యక్రమంలో నాదవర్ధిని సంగీతాలయం, సద్గురు సంగీతాలయ, శ్రీరామ సంగీత కళానిలయం విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలోను త్యాగరాజస్వామి ఆరాధనోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనురాధాపరశరామ్, బి.ఎ.నారాయణ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బోరును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గీత



జన్మభూమి కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వినతులు స్వీకరణ



అనధికార నిర్మాణం తొలగింపుపై వివాదం

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక రాజీవ్ నగర్ కాలనీ కమ్యూనిటీ సెంటర్ వద్ద అనధికారికంగా పార్కు స్థలంలో ఇంటిని నిర్మిస్తున్నారని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు తొలగించడానికి వెళ్లినప్పుడు బాధితుడు ఆందోళన వ్యక్తం చేశాడు. పోలీసు బందోబస్తు నడుమ పట్టణ ప్రణాళికా విభాగం సహాయక సిటీ ప్లానర్ హరిదాసు ఆధ్వర్యంలో నిర్మాణాన్ని తొలగించడానికి వెళ్లగా, ఇంటి నిర్మాణం చేస్తున్న వారు తొలగింపును నిరాకరించారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాదన చోటు చేసుకుంది. బాధితుడు నారాయణ మాట్లాడుతూ తహసీల్దారు తమకు పట్టా ఇచ్చారని తెలిపారు. 30 ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నామని, ఇప్పుడు ఇల్లు కట్టుకుంటే తొలగించడం సరికాదన్నారు. దీనిపై ఏసీపీ హరిదాసు మాట్లాడుతూ రికార్డులో ఇది పురపాలక సంఘ పార్కు స్థలంగా ఉందన్నారు.

కోలుకుంటున్న వీడియో జర్నలిస్టు

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు వెళ్లి గుండెపోటుకు గురైన ఓ ఛానల్ వీడియో జర్నలిస్టు ప్రకాష్‌ను శనివారం పలువురు పరామర్శించారు. ఈ నెల 5న విధుల్లో భాగంగా విజయనగరం నుంచి బొబ్బిలి వెళ్తుండగా గుండెపోటు వచ్చింది. ప్రస్తుతం విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటున్నారు. ఆయన్ను డీపీఆర్వో రమేష్, వైకాపా నాయకులు మజ్జి శ్రీనివాసరావు, అవనాపు విజయ్, అంబళ్ల శ్రీరాములనాయుడు, లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, డీపీఆర్వో డి.రమేష్ పరామర్శించారు.

కాలమానిని విడుదల

విజయనగరం కోట, న్యూస్‌టుడే: జిల్లా మాదిగ ఉద్యోగుల సమాఖ్య 2018 కాలమానిని శనివారం తన కార్యాలయంలో జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు శోభాస్వాతిరాణి విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ఆమె చెప్పారు. జిల్లా కేంద్రంలో బాబుజగజ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటు చేయాలని ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెంకిఇజ్రాయిల్, ప్రధానకార్యదర్శి అలజంగి రమేష్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పి.ప్రసాద్, సురేష్, మధు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని విడుదల చేస్తున్న స్వాతిరాణి



వెలగని వీధి దీపాలు



అలుముకున్న చీకట్లు

విజయనగరం గంటస్తంభం, న్యూస్‌టుడే: తోటపాలెంలోని గాయత్రి కళాశాల రహదారి, మౌర్య అపార్ట్‌మెంట్స్ సమీప ప్రాంతాలన్నీ చీకటి పడితే అంధకారంగా మారుతున్నాయి. దాదాపు నెలరోజులుగా ఇక్కడ వీధిదీపాలు పని చేయడం లేదు. పురపాలక, విద్యుత్తు శాఖాధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ మార్గంలోనే పలు ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలు ఉన్నాయి. నివాసగృహాలు కూడా అధికంగానే ఉన్నాయి. ప్రస్తుతం శీతాకాలం కావడంతో సాయంత్రం 6 గంటలకే చీకటి పడిపోతోంది. దీంతో విద్యార్థులు ఆ సమయంలో ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థినులు ఆందోళన చెందుతున్నారు. విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లలేకపోతున్నామని పలువురు ఉద్యోగులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వీధి దీపాలను బాగు చేయించాలని కోరుతున్నారు.